28-02Pg1exHMNWJQE.qxd:28-02Pg1exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 27 పేజీలు: 16 వెల: 6.50

అక్రమ వలసదారులంతా క్రిమినల్సే: కేంద్రమంత్రి ఖట్టర్

ఆప్ ఎమ్మెల్యేలను అడ్డుకొన్న పోలీసులు 5లో

## నేడే బడ్జెట్



### సంక్షేమం, అభివృద్ధికి సమతౌల్యం

### స్వర్ణాంధ్ర లక్ష్యంగా కేటాయింపులు

### రూ. 3.20 లక్షల కోట్లు ఉండొచ్చని అంచనా

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభలో 2025-26 ఆర్ధిక సంవత్సరానికి బడ్జెట్‌ను ఈనెల 28న ప్రవేశపెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత పూర్తి స్ధాయిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకోసం ఈసారి బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్ధిక వ్యవస్థను గట్టెక్కించే మార్గాలతో పాటు మూల ధనవ్యయం పెంచే విధంగా బడ్జెట్‌నూ రూపొందించినట్టు తెలుస్తోంది. ప్రత్యేకించి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించారని సమాచారం. శుక్రవారం ఉదయం 10 గంటలకు మంత్రి పయ్యావుల అసెంబ్లీలో 2025-26 ఆర్ధిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూ.3.20 లక్షల కోట్ల మేర ఉండొచ్చని తెలుస్తోంది.

వ్యవసాయ బడ్జెట్ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టనున్నారు. ఇక ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 202526 వార్షిక బడ్జెట్ ఆమోదం కోసం ఉదయం 9 గంటలకే అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ >>2

# పేదల సాధికారతే లక్ష్యం

### ఉగాదినుంచి నాలుగు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా పి-4 అమలు

### అట్టడుగు ప్రజలకు సంపన్నుల తోడ్పాటు

### రూ. 16 లక్షల కోట్లకు విస్తరించిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ: సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం పి4 అధికారులతో సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి ప్రారంబిస్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిరం తరం పేదరికం నిర్మూలనే కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. 1995లోనే స్వయం సహాయక బృందాలను రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాల్లో కీలక భాగంగా చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి యావత్ దేశానికి >>2

## వైద్య రంగంలో వినూత్న సంస్కరణలు

### - మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో వినూత్న సంస్కరణలు చేపడుతున్నామని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజలకు వైద్యసేవలను అత్యంత చేరువలోకి తీసుకుని వస్తున్నామన్నారు. క్షేత్రస్ధాయి ఆస్పత్రిలో సైతం ఆధునీక వైద్యసేవలు అందుబాటులో ఉంటామన్నారు. చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి దేశానికి రోల్ మోడల్ కావాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఆసుపత్రి భవన నమూనాపై తన నివాసంలో అధికారులతో లోకేశ్ సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భవన నమునాను అధికారులు వివరించారు. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలవాలన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.

## ముగిసిన వల్లభనేని కస్టడీ విచారణ

**విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసు కస్టడీ ముగిసింది. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించడంతో కృష్ణ లంక పిఎస్‌లో పటపట పోలీసులు ఆయన్ను విచారించిన సంగతి తెలిసిందే. చివరిరోజు విచారణ ముగిసిన అనంతరం వంశీని విజయ వాడ జిజిహెచ్‌కు తరలించి వైద్యపరీక్షలు చేయించారు. కస్టడీలో వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులు లక్ష్మీపతి, శివరామకృష్ణను పోలీసులు విచారించారు.

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రమేయం ఉన్నవారిపై ఆరా తీశారు. వంశీ బెదిరితేనే సత్యవర్ధన్‌ను తీసుకెళ్లినట్లు మిగతా నిందితులు చెప్పినట్లు సమాచారం. తనకేమీ తెలియదని పోలీసుల విచారణలో వంశీ పదేపదే చెప్పినట్లు తెలిసింది. దీంతో మరోసారి ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించాలని భావిస్తున్నారు.

## మోజన్లు, ఇమామ్‌లకు అందిన గౌరవ వేతనం

**అమరావతి ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇమాములు, మోజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది ఇమాములు, 5000 మోజాన్లకు గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈనెల 18వ తేదీన ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ పూర్తయినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనాన్ని ఇమాములు, మోజన్లకు చెల్లించడంతో రంజాన్ మాసంకు ముందుగా చంద్రన్నకానుక అందిందన్న ఆనందంలో వారున్నారని అన్నారు. సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.



# 'మహాకుంభ్'తో భారత్‌కు కొత్త శక్తి

### ప్రజల ఐక్యతకు అది నిదర్శనం

### మేళాలో లోపాలు జరిగితే క్షమించాలని ప్రజలను కోరిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా జరిగిన ప్రయాగరాజ్ మహాకుంభ్‌మేళాతో దేశ విదేశాల్లోని హిందువులందరినీ ఒకేవేదికపైకి తెచ్చిందని ప్రధానిమోడీ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంతటి భారీ ఎత్తున మహాకుంభమేళా నిర్వహించడం అంత సులువు కాదని ఏర్పాట్లపరంగా భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే కనుక అందుకు క్షమించాలనికోరారు. ఐక్యతకోసం జరిగిన మహాజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని తన బ్లాగ్‌లో రాసారు. అంచనాలకు మించి వివిధ ప్రాంతాలనుంచి కోట్లాదిమంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని భారత్ కొత్తశక్తితో ముందుకు సాగుతోందని నవభార్‌తను నిర్మించే కొత్తశకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనమనిమోడీ అన్నారు. ఇంతటి భారీ వేడుకను మరిదేనితోనూ పోల్చలేమని, త్రివేణి సంగమం నదీతీరానికి అన్నికోట్లమంది ఎలా వచ్చారన్నది ప్రపంచమే ఆశ్చర్యపోతున్నదని మోడీ అన్నారు. ఈభక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాలకోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం సంతృప్తి తానెప్పటికీ మరిచిపోలేనని చిన్నపిల్లలనుంచి వృద్ధులవరకూ చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోడీ అన్నారు. మహాకుంభమేళాను విజయవంతంచేసిన యుపి ప్రభుత్వం సహకరించిన ప్రయాగరాజ్ ప్రజలు, భక్తులకు మోడీ ధన్యవాదాలు తెలిపారు. భారీ స్థాయి వేడుకను నిర్విఘ్నంగా కొనసాగించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా యమునా సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నాని మోడీ తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. భగవంతుని స్వరూపాలుగా భావించేభక్తులకు సేవలు చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తన బ్లాగ్‌లో ప్రత్యేకించిమహాకుంభ్‌మేళాను ప్రస్తావించారు. >>2

## రైతు సంక్షేమానికి రూ. 100 కోట్ల నిధి!

### ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వారి ప్రయోజనాల కోసమే ప్రకృతి సేద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రైతుల్లో ఉత్సాహం నింపే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు,.'ఎక్స్' వేదికగా ఆయన రైతులకు వారు సాగుచేసిన ప్రతిపంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, మార్కెటింగ్ సదుపాయాలు పెంచుతామన్నారు. రైతుకు అన్ని విధాలుగా తమ ప్రభుత్వం భరోసా నిలుస్తోందన్నారు. జాతీయ అంతర్జాతీయ పరిణామాలు ఎగుమతులు అనుగుణంగానే ధర లభిస్తుంది. లేదంటే రాత్రింబవళ్లు కష్టపడినా ప్రయోజనం ఉండదు. రెండు మూడేళ్లు నష్టపోతే రైతుల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు. తమ ప్రభుత్వం రైతు ఆ పరిస్దితి రానివ్వదన్నారు. ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు నిరాధారంగా మిగిలిపోతున్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవడం కాదు. వారు అలాంటి ఒత్తిడిలోకి వెళ్లకుండా చేయడమే ముఖ్యం. వారి ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడంతో పాటు మానసిక స్థైర్యం నింపేలా ఉపశమన చర్యలు చేపడితే రైతు ఆత్మహత్యలను నివారించవచ్చు. బ్యాంకర్ల సహకారంతో ఫండ్ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. ఇందుకు రూ.100 కోట్లే కాదు. అవసరమైతే ఎంతైనా ఖర్చు చేసి రైతుకు ఆత్మహత్య అనే ఆలోచన రాకుండా చేయాలి.

గతంతో పోలిస్తే వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగాయి. తెగుళ్లు ఇతర ప్రతికూల పరిస్థితులు ధరల తగ్గుదలతో కొన్నిసార్లు పూర్తిగా నష్టపోయే పరిస్థితి. వరి రైతులకు నగదు జమ విషయంలో ప్రభుత్వ స్పందన భాగున్నా మిరప రైతుల విషయంలో ఊరటనిచ్చే నిర్ణయాలు లేవు. ప్రతికూల పరిస్థితుల్లో పంట పోతే అప్పులవాళ్లు వెంట పడతారు. కొత్తగా పంటవేయాలన్నా ఎక్కడా అప్పుపుట్టదు. కుటుంబం గడవదు. చివరకు రైతు నిస్సహాయ స్థితికి చేరుతున్నాడు అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

### పశ్చిమ గోదావరి: 63.28%

### కృష్ణా, గుంటూరు: 65.58%

### విజయనగరం, విశాఖ: 91.82%

### 3న ఓట్ల లెక్కింపు



ఓటు వేసినట్లు వేలు చూపిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయంగా కాక పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. తూర్పు-పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గ నియోజకవర్గంలో 63.28శాతం, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్స్ 65.58శాతం, శ్రీకాకుళం-విజయనగరం- విశాఖ పట్టణం ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 91.82శాతం పోలింగ్ జరిగింది. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఒక స్థానానికి.. కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి, శ్రీకాకుళంవిజయనగరంవిశాఖపట్నంలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ నిర్వహించారు అధికారులు.

కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో హోరాహోరీ ఫైట్ నడిచింది. తెలుగుదేశం నుంచి ఆలపాటి రాజా బరిలో నిలవగా.. పిడిఎఫ్ నుంచి కేఎస్ లక్ష్మణరావు పోటీ చేశారు. ఇక.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 10మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే.. ఇక్కడ కేవలం టీచర్స్ యూనియన్స్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

తెనాలిలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నాదెండ్ల వేర్వేరుగా వచ్చి ఓటేశారు. గుంటూరులోని పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ నాగలక్ష్మి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పల్నాడుజిల్లా నరసరావుపేటలోని మున్సిపల్ హైస్కూల్‌లో స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, చిలకలూరి పేట ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఓటేశారు. విజయవాడలోని కోనేరు బసవపున్నయ్య చౌదరి హైస్కూల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమా ఓటేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం హిందూ కళాశాలలోఓటేశారు. గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు, గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓటేశారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బంటుమిల్లి జూనియర్ కాలేజీలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు ఓటేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, అయన కుటుంబ సభ్యులు పామర్రు జడ్పీ హైస్కూల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కైకలూరులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఓటు వేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం: సిఎం 2లో

# లడ్డూ నెయ్యిలో కల్తీ నిజమే!




### విచారణలో ఇద్దరు ప్రధాన పాత్రధారుల వాంగ్మూలం

### ఇద్దరు నిందితులను మళ్లీ కస్టడీకి అడిగిన సిబిఐ

**తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి లడ్డూల తయారీకి టెండర్లు దక్కించుకుని సరఫరా చేసిన నెయ్యిలో కల్తీజరిగింది వాస్తవమేనని నిందితుల్లో ఇద్దరు ప్రధాన పాత్రధారులు వాంగ్మూలం ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ కేసులో సిబిఐ సిట్ అధికారులు అరెస్టుచేసి తిరుపతి జైల్లో ఉన్న నిందితుల్లో ఏ5 అపూర్వచావ్డా, ఏ3 విపిన్‌జైన్‌ను మరోసారి కస్టడీ కోరుతూ సిబిఐ న్యాయవాదులు తిరుపతి రెండో అదనపు మున్సిప్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏపిపి గురువారం వాదనలు వినిపించడంతో వారిద్దరినీ కస్టడీకి అప్పగించే విషయంపై ఆదేశాలు వెలువడనుంది. కాగా ఈ కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురళీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించారు. దీనిపై తిరుమలేశుని లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్, ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలు రిమాండ్‌లో ఉన్న విషయం విదితమే. వీరిపై నమోదైన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని వారి తరపున న్యాయవాదులు రెండుసార్లు న్యాయస్థానంలో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ తిరస్కరించారు. పుణ్యక్షేత్రం టిటిడికి తిరుమలలో లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేస్తామని టెండర్లు విధానంలో మూడేళ్ళ క్రిందట ఒప్పందం కుదుర్చుకున్నారు. టెండర్లు దక్కించుకున్న డైరీలు, కాంట్రాక్టర్‌లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపారు. కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు, రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ అధికారులు వేగంగా కేసు దర్యాప్తు చేపట్టారు.

**నెయ్యిలో రసాయనాలు కలిసింది వాస్తవం:**
టిటిడికి సరఫరా చేసిన నెయ్యిలో పలు రసాయనాలు కలిపింది వాస్తవమేనని కీలక పాత్రధారి అయిన అపూర్వ వినయ్‌కాంత్ ఛావ్డా సిట్ విచారణలో తెలిపినట్లు సమాచారం. కెమెకిల్ ఇంజనీరింగ్ చదవిన అతను నెయ్యిలో రసాయనాలు కలిపానని సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. ఆ రసాయనాలు ఎలాంటివి, ఎక్కడనుండి తెప్పించారు, ఎలా ఎంత >>2

## 9 గంటలపాటు పోసాని విచారణ



### ఓబులవారిపల్లె పిఎస్‌లో ప్రశ్నించిన పోలీసులు

### రైల్వే కోడూరులో మరో కేసు నమోదు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై గతంలో వివాదాస్పద వ్యాఖ్యలతో పాటు రెచ్చగొట్టే విధంగా, కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా, కుటుంబ సభ్యులను అసభ్యంగా మాట్లాడిన కేసులో నిందితుడైన సినీ నటుడు పోసాని మురళీకృష్ణను 9 గంటల పాటు పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి పీజే తేజ సాయి ఎదుట రాత్రి సుమారు 9 గంటల సమయంలో హాజరు పరిచారు. హైదరాబాదులోని పోసాని మురళీకృష్ణ నివాసంలో బుధవారం రాత్రి సంబేపల్లి ఎస్సై భక్త వత్సలం అదుపులోకి తీసుకొని నేరుగా గురువారం ఉదయం ఓబులవారి పల్లె పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. వెంటనే వైద్యులు గురు మహేష్ పరీక్షలు నిర్వహించారు. >>2

28-02pg2exHMNWJQEBPGOL.qxd:28-02pg2exHMNWJQEBPGOL.qxd 1/1/02 7:25 AM Page 1





గురువారం గుజరాత్‌లోని కేవడియాలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్రపతి ముర్ము



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలిసిన హార్యానా సిఎం నాయబ్ సైని

# ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం: సిఎం

**విజయవాడ, ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య - సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ బూత్‌లో మంత్రి నారా లోకేష్‌తో కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయన మీడియాతో ఓటు వేయడం అందరి బాధ్యతఅని, దాన్ని హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్టకు ఓటు బలంగా పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్ళ పాటు అరాచక పాలన సాగిందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం,నాటి ముఖ్యమంత్రి అహంకార పూరిత విధానాల వలన ప్రజలకు అనుహ్యంగా ఇబ్బందులు ఎదురు కావడంతో పాటు,ఆర్ధిక వ్యవస్థ సంక్షోభంలో పడిందన్నారు.పేద ప్రజల తీరని వ్యధలకు గురయ్యారన్నారు. వాళ్లంతా ఓపిక పట్టి సార్వత్రిక ఎన్నికల్లో గత ప్రభుత్వాన్ని గద్దె దించారన్నారు. ఓటు అరాచక శక్తులకు తగిన రీతిలో గుణపాఠం చెబుతుందన్నారు.ప్రజలు ఓటు వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. ప్రజలు ఎంతోనమ్మకంతో తమకు అధికారం ఇచ్చారన్నారు. ఈ 9నెలల కాలంలో తమప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు.ఒకపక్క పెట్టు బడులను ఆకర్షిస్తూ,సంపద సృష్టి మార్గం వేస్తూ., రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను గాడిలో పెడుతున్నామన్నారు.సమిష్టి దార్శనికత, ఆలోచనలు, అంకితభావంతో కూడిన కార్యక్రమాలు స్థూల స్థాయిలో ప్రణాళికలు రచించి, సూక్ష్మస్థాయిలో అమలు చేయడంద్వారా ప్రతి పౌరుడికి సుసంపన్నమైన, స్వావలంబన, గౌరవప్రదమైన భవిష్యత్తును నిర్ధారిస్తూ పేదరికంలేని సమాజం దిశగా ఆంధ్రప్రదేశ్ ను నడిపిస్తున్నాయని అన్నారు.

# అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పురపాలక శాఖ కీలక మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పురపాలక శాఖ గురువారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలతో మార్గదర్శకాలు జారీ చేసినట్లు ప్రకటించారు. ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలని సూచనలు చేశారు. భవన నిర్మాణ ప్రణాళిక మంజూరు సమయంలోనే అండర్ టేకింగ్ తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ప్లాన్ మేరకు నిర్మాణం లేకపోతే నివాసయోగ్య ధ్రువపత్రం జారీ చేయకూడదని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ స్పష్టపరిచారు. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వొద్దని చెప్పారు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు ఉంటాయని అన్నారు. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్సులు జారీ చేయొద్దని ఆదేశాలు జారీ చేశారు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సూచించారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఉత్తరకొరియా అదనపు బలగాలు

**సియోల్, ఫిబ్రవరి 27:** ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం కూడా పాల్గొంటున్నది. ఈక్రమంలో వందలమంది కిమ్‌సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అయినా కూడా తాజాగా మరిన్ని బలగాలను కిమ్ రష్యాకు పంపించినట్లు దక్షిణకొరియా నిఘా విభాగం నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ వెల్లడించింది. ఈసారి ఎంతమందిని పంపించిందనే అంశం తెలుసుకునేప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రకటించింది. రష్యాకు భారీ స్థాయిలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి పంపిస్తున్న ఉత్తరకొరియా కొంతకాలం క్రితం 10 నుంచి 12 వేలమంది సైనికులను పంపించిందని అమెరికా దక్షిణకొరియాతోపాటు ఉక్రెయిన్ నిఘా విభాగాలు వెల్లడించాయి. గడచిన రెండునెలల్లో కుర్స్క్ ప్రాంతంలో వెయ్యినుంచి మూడువేలమంది కిమ్‌సైన్యాన్ని మొహరించినట్లు తెలుస్తోంది. ఉత్తరకొరియా సైనికులు చాలా క్రమశిక్షణతోపాటు మంచి శిక్షణకూడా పొందినట్లు కనిపిస్తున్నారని తెలుస్తోంది. అయితే యుద్ధక్షేత్రంలో అనుభవలేమి, అక్కడిబూభాగంపై అవగాహన లేకపోవడంతో డ్రోన్ దాడులకు లక్ష్యంగా మారుతున్నట్లు సమాచారం. జనవరిలోనే 300 మంది కిమ్‌సైనికులు చనిపోగా 2700 మంది గాయపడినట్లు అంచనా. అయితే మొత్తంగా 4వేల మంది ఉత్తరకొరియా సైనికులు చనిపోవడమో లేదా గాయపడటమో జరిగిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.



అయితే అమెరికా మాత్రం ఈసంఖ్యను 1200గా చెపుతోంది. సైనిక ఆయుధ సాయం అందిస్తున్న ఉత్తరకొరియాకు బహుమతిగా రష్యా అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక వ్యవస్థలను అందిస్తోందని దక్షిణకొరియా భావిస్తోంది. దీనివల్ల ఉత్తరకొరియా తన అణ్వాయుధ వ్యవస్థను మరింత బలోపేతంచేయవచ్చని అంచనా. ఉక్రెయిన్ రష్యా యుద్ధం ముగింపుకోసం సౌదీ అరేబియా వేదికగాచర్చలుజరుగుతున్నవేళ ఉత్తరకొరియా అదనపు బలగాలను పంపించడం వివాదాన్ని రేకెత్తిస్తోంది.

# బిజెపి చీఫ్ సమక్షంలోనే నాయకుల బాహాబాహీ

**జైపూర్, ఫిబ్రవరి 27:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే ఇరువురు బిజెపి నాయకులు చొక్కాలు పట్టుకున్న వైనం బయటికి రావడంతో బిజెపి తీవ్రంగా పరిగణించింది. రాజస్థాన్ బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలోనే ఈసంఘటన చోటుచేసుంది. ఇద్దరునేతలు ఒకరి కాలర్ ఒకరు పట్టుకుని తోసుకోవడం, ఆపై ఒకరినొకరు కొట్టుకోవడం వంటివి వైరల్ అయ్యాయి. ఒకరితలపై ఒకరు పిడిగుద్దులతో దాడిచేసుకుంటున్న విడియోలు వైరల్ కావడంతో బిజెపి హైకమాండ్ రాష్ట్రయూనిట్‌కు చురకలువేసింది. ఈసంఘటనతో వెంటనే ఇతర బిజెపి నాయకులు జోక్యంచేసుకుని ఇరవురినీ పక్కకు తీసుకుపోయారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోర్‌కు సన్మాన కార్యక్రమంలోనే ఈ సంఘటన జరిగిందని తేలింది. బిజెపి కార్యవర్గంలోని మైనార్టీమోర్చా నాయకుడు ప్రస్తుత ఆఫీస్ బేరర్‌పై దాడికి దిగినట్లు తేలింది. ఇందుకు ప్రతిగా ఆఫీస్‌బేరర్ కూడా దాడిచేసాడు. మాజీ మైనార్టీ నాయకుడు జాకీ రాష్ట్ర అధ్యక్షుడిని వేదికవరకూ ఎస్కార్టుగా తీసుకొచ్చారు. వేదికపైకి ఎక్కుతున్న సమయంలోనే మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జావేద్ ఖురేషి ఆతడిని అడ్డగించాడు. దీనితోనే ఘర్షణకు దారితీసి జావేద్‌ను జాకీ చెంపదెబ్బలు కొట్టడం కనిపించింది.

# రాజధానిలో వేలాదిగా సిసి కెమెరాలు!



## ఆంక్షల పర్యవేక్షణకే తాలిబన్ల కార్యాచరణ

**కాబూల్, ఫిబ్రవరి 27:** ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల పాలనలో అనేక ఆంక్షలు అమలు అవుతున్నాయి. ఈక్రమంలోనే రాజధాని కాబూల్‌లో వేలాదిగా సిసి కెమెరాలు ఏర్పాటుచేసారు. నేరాల నిరోధానికే ఈచర్యలు తీసుకుంటున్నట్లు తాలిబన్లు చెపుతున్నా పౌరులపై కఠిన ఆంక్షల అమలు పర్యవేక్షణకోసమే వీటిని ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కాబూల్‌జనాభా సుమారు 50 లక్షలు. తాలిబన్ల పాలన ఆరంభం అయిన తర్వాత మహిళలు ఉద్యోగాలుచేయడం, వస్త్రధారణ, వినోదం సహా చిన్నారుల విద్యపైనా ఆంక్షలు విధించారు. ఇదే సమయంలో కీలకనగరాల్లో సిసికెమేరాలు భారీ సంఖ్యలో ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.రాజధాని కాబూల్‌లోనే ఇప్పటివరకూ సుమారు 90 వేల కెమేరాలు పెట్టినట్లు అంచనా. వీటన్నింటినీ సెంట్రల్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానించారు. సున్నిత ప్రాంతాలు రద్దీకూడళ్లు, చౌరస్తాలు, కీలక కూడళ్లలో నిఘా నేత్రాలను ఏర్పాటుచేసినట్లు తాలిబన్ పాలకులు చెప్పారు. అయితే ఇంత భారీ సంఖ్యలో కెమేరాలు ఎక్కడినుంచి వచ్చాయి. వీటి ఏర్పాటు నిర్వహణకు ఎవరు సాయం చేస్తున్నారనే విషయమై తాలిబన్లు అధికారికంగాప్రకటించడంలేదు.

చైనాకు చెందిన ఒకసంస్థ వీటిని ఏర్పాటుచేసిందన ఇసమాచారం. ఆర్థికసంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఆఫ్ఘన్‌లో నేరాలుకూడా పెరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఇస్లామిక్‌స్టేట్ వంటిసంస్థలు తాలిబన్‌తోపాటు మైనార్టీవర్గాలపై దాడులకు దిగుతున్నాయి. అందుకే నిఘా కెమేరాలు ఏర్పాటుచేస్తున్నట్లు తాలిబన్‌పాలకులు చెపుతున్నారు. వీటి ఏర్పాటు తర్వాత చోరీలు, దోపిడీలు హత్యలు కిడ్నాప్‌కేసులు గణనీయంగా తగ్గాయని రానున్న రోజుల్లో దేశం మొత్తం విస్తరిస్తామని తాలిబన్ అంతర్గత వ్యవహారాలశాఖ వెల్లడించింది. అయితే తాలిబన్ చర్యలపై అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి మానవహక్కుల సంఘాలనుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

# ఆస్కార్ విజేత హాలీవుడ్ నటుడు, భార్య అనుమానాస్పద మృతి

**మెక్సికో, ఫిబ్రవరి 27:** రెండుసార్లు ఆస్కార్ విజేతగా నిలిచిన హాలీవుడ్‌న టుడు జెనెహ్యాక్‌మాన్ ఆతనిభార్య అరకావాలు తమ ఇంట్లోనే విగతజీవులుగా పడి ఉన్న వైనాన్ని పోలీసులు గుర్తించారు. న్యూమెక్సికోలోని వారి సొంత ఇల్లు శాంతాఫేలోనే 95 ఏళ్ల హ్యాక్‌మాన్, 63 ఏళ్ల భార్య బెట్సీలు చనిపోయి ఉన్నట్లు తేలింది. శాంతాఫే కౌంటీ షరీఫ్ అదన్ మెన్‌డోజా వీరిద్దరి మరణాలను ధృవీకరించారు. ప్రస్తుతం విచారణజరుగుతున్నదని అన్నారు. సూర్యాస్తమయం సమయంలోనే వీరు చనిపోయినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం దర్యాప్తును ముమ్మరం చేసామని ఈ అనుమానాస్పద మృతికి గలకారణాలు ముందు వెలికి తీయాల్సి ఉందన్నారు. సెర్చ్‌వారంట్‌కు అనుమతి లభించిన తర్వాత వీరి మృతిలో కొంత క్లూ లభించవచ్చని తెలుస్తోంది. 1930లో జన్మించిన హ్యాక్‌మాన్ సుమారు 100కుపైగా కీలకపాత్రలు పోషించారు. ఆయనకు ఉత్తమనటునిగా జిమ్మి పోపెయేడోయిల్‌గా, ఫ్రెంచ్ కనెక్షన్ చిత్రానికి, ఉత్తమ సహచర నటుడిగా లిటిల్‌బిల్ డాగ్గెట్‌గా అన్ ఫర్గివెన్‌లో నటించినందుకుగాను లభించాయి.

# పోసాని విచారణ

>> పోలీసు విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యుడు సర్టిఫికెట్ జారీ చేశారు. అనంతరం పోలీసులు విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం మూడు గంటలకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ వచ్చారు. పోలీసులు 9గంటల పాటు పోసానిని సుదీర్ఘంగా విచారించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ను దూషించేందుకు గల కారణాలను ప్రశ్నించినట్లు తెలిసింది. ఎక్కువసేపు పోసాని మౌనంగా ఉన్నట్టు తెలిసింది. పోలీసులకు ఏమాత్రం సహకరించలేదని సమాచారం. ఉదయం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వెంటనే రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, హైకోర్టు న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి, కడప న్యాయవాది నాగిరెడ్డి, పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలి వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే, న్యాయవాదులు పోసానిని కలిసేందుకు ప్రయత్నించారు. పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఈ సందర్భంగా స్వల్ప వాగ్వాదం జరిగింది. విచారణకు సహకరించాలని, విధి నిర్వహణకు అడ్డు తగిలితే సహించేది లేదని స్పష్టం చేశారు. దీంతో వారు వెనుతిరిగారు. పోసానికి పోలీసులు జారీ చేసిన నోటీసులో సెక్షన్ 196, 353,111 ఆర్ /డబ్ల్యూ 3(5) కింద కేసు నమోదు చేశారు. తాజాగా రైల్వే కోడూరులో పోసానిపై మరొక కేసు నమోదు అయినట్లు సమాచారం. రాత్రి సుమారు 9 గంటల సమయంలో రైల్వే కోడూరు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ప్రభుత్వ న్యాయవాది మోబీన, పోసాని మురళి కృష్ణ తరుపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి, న్యాయవాదులు సుదర్శన్ రెడ్డి నాగిరెడ్డి లు తమ వాదనలు వినిపించారు. రాత్రి 11 గంటల వరకు న్యాయమూర్తి ఎదుట ఇరవర్గాల వాదనలు జరిగాయి.

# లడ్డూ నెయ్యిలో కల్తీ నిజమే!

>> మోతాదులో కలిపారు,ఇంకా ఎవరెవరిపాత్ర ఉందనే విషయాలు తేలాల్సి ఉంది. ఇందుకోసం అపూర్వచావ్డాను, విపిన్‌జైన్‌ను మరోసారి కస్టడీకి ఇవ్వాలని సిబిఐ న్యాయవాదులు కోరారు. సిట్ తరపున తిరుపతి ఏపిపి, విజయవాడ సిబిఐ కోర్టు ఏపిపి వాదనలు వినిపించారు. ఇదిలా ఉండగా బోలేబాబా ఆర్గానిక్ డైరీ డైరెక్టర్లుగా చలామణి అవుతున్న విపిన్‌జైన్, షామిల్‌జైన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను వారి తరపు న్యాయవాదులు ఉపసంహరించుకోవడం పెద్దట్విస్ట్. కస్టడీ పిటిషన్ ఫెండింగ్‌లో ఉండటంతో బెయిల్ విజ్ఞప్తిని వెనక్కుతీసుకున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కేసులో ఆ ఇద్దరినీ మరోసారి కస్టడీకి తీసుకుని విచారణ చేస్తే అసలు నెయ్యి టెండర్లు వీరికి ఎలా కట్టబెట్టారు? కల్తీనెయ్యి సరఫరా చేసినా టిటిడిలో సంబంధిత మార్కెటింగ్, ప్రొక్యూర్‌మెంట్ విభాగం అధికారులు, విజిలెన్స్, పోటు విభాగం అధికారులు నోరుమెదపకపోవడం కారణాలు కూడా వెలుగుచూడనున్నాయి. దీనివెనుక ఉన్న అసలు సూత్రధారుల పేర్లు వెల్లడైతేగానీ కల్తీనెయ్యి బాగోతం దొంగలు ఎవరనేది తేలనుంది. ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉన్న డైరీ నుండి నెయ్యిసరఫరా చేయడానికి మూడేళ్ళక్రిందట ఎలా అనుమతులిచ్చారు?దీనివెనుక ఎవరున్నారనేది తేల్చాల్సి ఉంది.

# భారత్‌కు కొత్త శక్తి

>> **66 కోట్లమంది పుణ్యస్నానాలు**

ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం అధికారిక గణాంకాలను విడుదలచేసింది. మొత్తం మహాకుంభ్‌మేళా 45రోజుల్లోను దేశవిదేశాలనుంచి యాత్రికులు భక్తులు వచ్చారని 66 కోట్లమంది త్రివేణిసంగమంలో పవిత్రస్నానం ఆచరించారని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సర్కారు ప్రకటించింది. మహాశివరాత్రి చివరిరోజు ఒక్కరోజే 2 కోట్లమందికిపైగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలుచేసినట్లు తెలిపారు. కుంభమేళా మొత్తం సజావుగా సాగిందని, తొలినాళ్లలో మౌని అమావాస్యరోజు మినహా మిగిలిన రోజులన్నీ భక్తులకు పూర్తిస్థాయిలో సేవలందించగలిగామన్నారు. మహాకుంభమేళాలో విస్తృతస్థాయి వసతులు ఏర్పాటు చేసినందున రెండులక్షలకోట్ల వ్యాపారం జరుగుతుందని యుపి సర్కారు అంచనావేసింది.

## గోరంట్ల మాధవ్‌కు పోలీసుల నోటీసులు

**అనంతపురం, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త బ్యూరో:** వైఎస్సార్సీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు విజయవాడ పోలీసులు బుధవారం నోటీసులు ఇచ్చారు. విజయవాడ పోలీసులు స్వయంగా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓ పోక్సో కేసులో బాధితురాలి పేరును ఆయన బయటకు చెప్పారని వాసిరెడ్డి పద్మ 2024 నవంబర్లో ఫిర్యాదు చేశారు. దీంతో మాధవ్‌పై 72, 79 బిఎన్‌ఎస్ కింద కేసు నమోదుచేశారు. వచ్చే నెల 5న సైబర్ క్రైమ్‌పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# నేడే బడ్జెట్

>> కానుంది. అనంతరం 10గంటలకు శాసనసభలో మంత్రి పయ్యావుల బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శాసన మండలిలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక బడ్జెట్ అనంతరం ప్రత్యేకంగా వ్యవసాయబడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభ ముందుంచనున్నారు.

శాసన మండలిలో మంత్రి నారాయణ వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. 2025 ఏప్రిల్ 1 తేదీ నుంచి మొదలయ్యే ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.3.20 లక్షల కోట్ల మేర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 202526 ఆర్థిక సంవత్సరంలో తల్లికి వందనం పథకంతో పాటు రైతులకు ఆర్థిక సాయంగా అన్నదాత సుఖీభవ, అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలను అమలు చేయాల్సి ఉంది. అలాగే అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలోని ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం పెద్ద మొత్తంలో మూలధన వ్యయాన్ని పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. తద్వారా 2024 స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యతలను ఇచ్చినట్టు సమాచారం. పేదలతో పాటు మధ్యతరగతి వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో కేటాయింపులు ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మధ్యతరగతిపై పన్నులు, కరెంటు ఛార్జీల భారం లేకుండా చూసేలా ప్రభుత్వం కసరత్తు చేసినట్టు సమాచారం. వీటితో పాటు ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చే అంశంతో పాటు స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసేలా సీఎఫ్ఎంఎస్ ఖాతాల నుంచి స్థానిక సంస్థల పిడి ఖాతాలను డీలింక్ చేసే అంశంపై కూడా బడ్జెట్‌లో ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.ఉపాధి అవకాశాలను పెంచేలా వివిధ పిపిపి ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను కూడా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వారివారి నియోజకవర్గాల అభివృద్ధి కోసం కోటి రూపాయల చొప్పున కేటాయించేందుకూ ఆస్కారం ఉన్నట్టు సమాచారం. అటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రతి జిల్లా కలెక్టర్ ఆధీనంలోనూ కోటి రూపాయల చొప్పున ఎమర్జెన్సీ ఫండ్‌ను కూడా ఏర్పాటు చేసే అంశాన్ని ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో పేర్కొనే అవకాశం ఉంది. మహిళలు, రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేలా వారికి వడ్డీలేని రుణాల అంశాన్ని కూడా బడ్జెట్‌లో పేర్కొనే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ కింద హైబ్రీడ్ బీమా యోజనను కూడా ప్రభుత్వం ప్రకటించనుంది.సంపద సృష్టితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు అడుగుల వేస్తున్నామంటున్న ఈ బడ్జెట్ ఏయే రంగానికి ఎటువంటి కేటాయింపులు చేస్తుందో అనే ఆసక్తి సర్వత్రా నెలకుంది.

# పేదల సాధికారతే లక్ష్యం

>> ఆదర్శంగా నిలిచారు. స్వయం సహాయక బృందాలు లక్షలాది మంది మహిళలు, వారి కుటుంబాల జీవితాలను మారుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ వృద్ధి అమోఘం. గ్రామీణ ప్రాంతాల్లో ఏటా సుమారు రూ.35,000 కోట్ల బ్యాంకు లింకేజీ పంపిణీతో 30 జాతీయ వాటాతో మరియు స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ కార్యక్రమం కింద 99.66 రికవరీతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఐటిపై రాష్ట్రం ముందుగానే దృష్టి పెట్టడం వల్ల ప్రవాస తెలుగువారు ఈ పరివర్తనను ప్రత్యక్షంగా చూశారు, ప్రవాస తెలుగువారి తలసరి ఆదాయం అమెరికాలో అత్యధికంగా ఉంది. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. ఐటి నుండి కృత్రిమ మేధవరకు పరిపాలన, పరిశ్రమలు మరియు ఆర్థిక వృద్ధి యొక్క భవిష్యత్తును రూపొందించడానికి కృత్రిమ మేధస్సు యొక్క శక్తిని ఉపయోగిస్తున్నది.మనం ఇప్పటికే స్వర్ణాంధ్ర 2047 సుభిక్ష భవిష్యత్తు కోసం మన దార్శనికతను నిర్వచించే పది మార్గదర్శక సూత్రాలను రూపొందించామన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వృద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం. భారీ పెట్టుబడుల కోసం గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బిపిసిఎల్, టిసిఎస్ వంటి అనేక అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షిస్తున్నాం. ఇప్పటి వరకు ఇన్వెస్టర్లు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు మరియు 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడినది. 2024-25 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ గత సంవత్సరం రూ.14.22 లక్షల కోట్ల నుండి రూ.16 లక్షల కోట్లకు విస్తరించింది. ఇది 12.94 నామమాత్రపు వృద్ధి రేటు. మన తలసరి ఆదాయం కూడా గత సంవత్సరంలోని రూ.2.37 లక్షల నుంచి రూ.2.68 లక్షలకు పెరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలు 15.86 , పరిశ్రమలు 6.71 , సేవల రంగం 11.70 చొప్పున వృద్ధి చెందాయి. ఈ ప్రగతి అన్ని కీలక రంగాలలో గణనీయమైన పనితీరు వల్ల సాధ్యమయిందన్నారు.

**పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం**

సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగునఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమైన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 విధానం ఈ ఉగాదినాటికికార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్‌ప్రాజెక్టుతో5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి.

**కుటుంబాల ధృవీకరణ**

ఉగాది నాటికి అమల్లోకి పీ4 విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోందన్నారు. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారిని, ఫోర్‌వీలర్ వెహికల్ ఉన్న వారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంతఆస్తి ఉన్న వారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు.దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా నిర్ధారించారు.

## వారం - వర్జ్యం

తేది : 28-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.6.15
శతభిష మ.1.40
వర్జ్యం రా.7.27 - 8.54
దు.ఉ.8.57-9.44
2) మ.12.53-1.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఖర్చులు పెరుగుతాయి.

**వృషభం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. రుణబంధాలు తప్పవు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక ఇబ్బందులు తప్పవు.

**కర్కాటకం :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**సింహం:** కుటుంబ సమస్యలు పరిష్కరించుకొంటారు. ఆదాయ మార్గాలు పెరుగుతాయి.క్రయవిక్రయాలు.

**కన్య :** సన్నిహితులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. ఖర్చులు పెరిగి ఆందోళనకు కారణం అవుతుంది.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్త అవసరం. చోర భయం. కాంట్రాక్టులు లభిస్తాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**మీనం:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోసాని కృష్ణమురళి అరెస్ట్‌ను ఖండించిన మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖండించారు. అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన భార్య పోసాని కుసుమలతను గురువారం ఫోన్ లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుఫున న్యాయ పరంగా సహాయం అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్ప గించామని తెలిపారు.

# రాష్ట్రంలో చురుకుగా రైలు మార్గం పనులు

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే సింహాద్రి, ఉదయ్, జన్మభూమి రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైలు మార్గం కారణంగా తెలుగు రాష్ట్రాలలో రాకపోకలు సాగించే సింహాద్రి,ఉదయ్,జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ రైల్వే డివిజన్‌లోని కడియం–ద్వారపుడి–అనపర్తిల మధ్య ఆటో మెటిక్ సెక్షన్‌కు సంబంధించిన నాన్–ఇంటర్ లాకింగ్ సాంకేతిక పనుల కారణంగా గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 1,2వ తేదీల్లో, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 2,3వ తేదీల్లోను,విశాఖపట్నం– గుంటూరు– విశాఖ పట్నం మధ్య తిరిగే నెంబర్ 22701 /02,ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 2న, విశాఖ పట్నం–లింగంపల్లి–విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 3న రద్దు చేశారు.



కెరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:**వైజాగ్‌లోని గీతం వర్సిటీ వేదికగా వచ్చే నెలలో నిర్వహించే అతిపెద్ద కెరీర్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. నాస్కామ్ ఫ్రైమ్ కెరీర్ ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ ఫెయిర్‌లో 49 టాప్ ఐటీ.. ఐటీ ఆధారిత కంపెనీలు.. ఉద్యోగుల కోసం రానున్నట్లు తెలిపారు. ఇందులో 10 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలను ఏపీ యువతకు కల్పించడమే లక్ష్యంగా ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ కెరీర్ ఫెయిర్‌కు సంబంధించిన పోస్టర్‌ను గురువారం సాయంత్రం మంత్రి లోకేష్ విడుదల చేశారు. ఈ కెరీర్ ఫెయిర్‌ను ఏపీ ఉన్నత విద్యామండలి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ నిర్వహిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ కెరీర్ ఫెయిర్‌ను మార్చి 5, 6వ తేదీల్లో విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 2024, 2025 పాస్‌అవుట్ అయిన వివిధ రకాల కోర్సులు చేసిన యువత ఈ కెరీర్ ఫెయిర్ ఉపయోగపడుతుందని వివరించారు. టెక్, ఆర్ట్స్, సైన్స్, ఐటీఐ, పాలిటెక్నిక్ అండ్ డిప్లమా కోర్సులు చేసిన విద్యార్థులు ఈ కెరీర్ ఫెయిర్‌కు అర్హులని చెప్పారు. ముందుగా రిజిస్ట్రేషన్లు చేసుకుని ముందుగా వచ్చిన వారినే తొలి ప్రాధాన్యంగా తీసుకుని.. ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇక ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనాలి అనుకునే నిరుద్యోగ అభ్యర్థులు మార్చి 3వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం ఈ లింక్‌ను ఓపెన్ చేసి వివరాలు నింపాలని పేర్కొన్నారు. ఇక భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దే ఈ సదవకాశాన్ని ఏపీ యువత వదులుకోవద్దని ఈ సందర్భంగా నారా లోకేష్ హితవు పలికారు. ఏపీ యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడం కోసం ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

# పురవీధుల్లో కదలిన గౌరీ శంకరుల రథాలు



**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి.గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా గురువారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ రథోత్సవంకు జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంతుడు పునర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు. ఈ ఉత్సవానికి ఏ ఏడాదికా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోంది, మహాశివరాత్రి జన జాగరణలో కనురెప్పపాటు కునుకు తీసిన శ్మశానాధీశుడు మేల్కొన్న సందర్భంగా దేవదానవులు జరుపుకునే ఉత్సవాన్ని నంది సేవ అంటారు. ప్రజలుజరుపుకునే ఉత్సవాన్ని రథోత్సవం అంటారు. ఈ ఉత్సవాన్ని తిలకించుటకు చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో జనం తండోపతండాలుగా వచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లను 11 గంటలకు ముందే ఆలయం నుంచి బయటికి తెచ్చారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు నాటి రాజులు బహూకరించిన ఏడువారాల నగలు ప్రత్యేకాకర్షణగా మారింది. అలంకార గురుకుల్స్ రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్స్ ముస్తాబు చేసారు. ఉభయదారులు గాజుల ˇత్యనారాయణ,సరస్వతి దేవిలు వెంటరాగా రథోత్సవానికి స్వామి అమ్మవార్లను సాగనంపారు. ఇక పూల ముస్తాబు సరేసరి. ఇక్కడి ఆలయంలో సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు 38 అడుగు పెద్ద రథంలో, జ్ఞానప్రసూనాంబగా వెలసిన దేవేరి 36అడుగుల చిన్నరథంలో ప్రతిష్ఠించారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు.దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిష్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు,వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు.మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధా ర్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాథన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయ దారులు గాజుల సత్యనారాయణ దంపతులు కుటుంబసభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, కోలా ఆనంద్‌కుమార్, సేవా కమిటి కి చెందిన రంగినేని చెంచయ్యనాయుడు సభ్యులుతో సంకల్పం చేసి పూజలుజరిపారు.ఈ కార్యక్ర మాల్లో దేశం నాయకులు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడ

# ఉగాది పురస్కారాలకు ప్రభుత్వఆహ్వానం

**విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి మార్చి 30 న విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా ఉగాది రోజున వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులు కవులకు ఉగాది పురస్కారాలు కళారత్న పురస్కారాలు ప్రధానం చేయటం జరుగుతుంది. సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్మన్ తేజస్విని పోడపాటి ఈ విషయాన్ని గురువారం వెల్లడించారు. కళారత్న పురస్కారాలు, .సాహిత్యం, .సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, . నాటకం, .జానపదం, మిమిక్రీ, .అవధానం లోను మిమిక్రీ, .అవధానం, వైద్యం, .ఇంద్రజాలం మరియు ముకాభినయం, హరికథ మరియు బుర్రకథ,.జర్నలిజం, .సామాజిక సేవల్లోను, కమిటీ సిఫార్సు చేసిన ఇతర సేవా రంగాలకు ఇవ్వబడును ఉగాది పురస్కారాలు గతంలో పద్మ అవార్డులు, సంగీత నాటక మరియు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లేదా కేంద్ర ప్రభుత్వం అవార్డులు, ఉగాది పురస్కారాలు కళారత్న పురస్కారాలు పొందిన వారి దరఖాస్తులు పరిశీలించబడవు. వారి వివరాలతో కూడిన బయోడేటాను 15.03.2025 లోపు ముఖ్య కార్యనిర్వ హణాధికారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి 2వ అంతస్థు ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, దుర్గాపురం, విజయవాడ 520003 వారికి పంపగలరు మరియు ఎపికల్చర్.ఉగాది ఎట్‌దిరేట్‌ఆఫ్‌జిమెయిల్.కమ్ మెయిల్ కూడా పంపవచ్చును.

# పోసాని అరెస్టు దారుణం

## - వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయ ఇన్ చార్జి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** పోసాని అరెస్టు అత్యంత దారుణమని వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయ ఇన్ చార్జి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. పోసాని రాజకీయాలనుంచి తప్పుకున్నామని ప్రకటించినా చంద్రబాబు వెంటాడ్డ అన్యాయమన్నారు. చంద్రబాబు కక్ష రాజకీయాలతో రాష్ట్రం రగిలిపోతోందన్నారు.నాగరిక సమాజం నుంచి మళ్లీ ఆటవిక సమాజంలోకి చంద్రబాబు తీసుకెళ్తున్నారన్నారు.చట్టాలను, న్యాయ వ్యవస్థలను అపహాస్యం చేస్తున్నారని ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎతాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైయస్ఆర్ సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైయస్ఆర్ సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైయస్ఆర్ సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారు.

# విద్యుత్ సామర్థ్యం మెరుగుపరచే కృషి

## జెన్కో ఎండి కెవిఎన్ చక్రధర్‌బాబు

**విజయవాడ, ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి: :** శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్డీఎస్టీపీఎస్) లోని యూనిట్3 (800 మెగావాట్లు) కమర్షియల్ ఆపరేషన్ డేట్ (సిఓడీ ) ప్రారంభించిన నాటి నుంచి నిరంతరాయంగా 100 రోజుల పాటు విద్యుత్ ఉత్పత్తిని చేసి రికార్డు ను నమోదు చేసిందని ఏ పీ జెన్కో ఎం డీ కె వీ ఎన్ చక్రధర్ బాబు తెలిపారు. ఈ ఎస్డీఎస్టీపీఎస్ ప్రాజెక్ట్ ఏ పీ జెన్కో నిర్వహణ సామర్థం, సాంకేతిక నైపుణ్యం, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిందని , ఇందుకు ప్రధాన కారణం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంజినీర్లు, సిబ్బందిదే కీలక భూమిక అని ఆయన పేర్కొన్నారు.2024 నవంబర్ 18 నుంచి ఎస్డీఎస్టీపీఎస్ మూడవ యూనిట్ 100 రోజుల పాటు సుదీర్ఘంగా విద్యుత్ ఉత్పత్తి చేసిన సందర్భంగా ఏ పీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ కెవీఎన్ చక్రధర్ బాబు సిబ్బందిని , ఇంజినీర్లను గురు వారం అభినం దించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు గాను నిరంతర విద్యుత్ సరఫరా అందిం చేందుకు ఏ పీ జెన్కో



కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గార్ల సహాయ సహకారాలు , దిశానిర్దేశాలతో ఏ పీ జెన్కో విద్యుత్ ఉత్పత్తిలో రికార్డులు నెలకొల్పుతుందని ఆయన తెలిపారు. వారి ప్రోత్సాహం , సహాయ సహకారాల వలనే ఇవి సాధ్యమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నూరు రోజుల నిరంతర విద్యుత్ ఉత్పత్తిలో , యూనిట్3 మొత్తం 1596.30 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేయగా, 83 ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ ఎల్ ఎఫ్ ) తో అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శించిందని ఆయన పేర్కొన్నారు. ఎస్డీఎస్టీపీఎస్ రోజుకు 45 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తూ,

ఏపీజెన్కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో 40 వాటా కలిగి ఉందని ఆయన తెలిపారు. ఈ యూనిట్ స్థిరంగా కొనసాగించేందుకు ఏపీజెన్కో అధునాతన నిర్వహణ విధానాలు, సాంకేతిక ఆధునికత విధానాలను అమలు చేస్తోందని, ఈ విధంగా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా రాష్ట్ర విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చడంలో ఎస్డీఎస్టీపీఎస్ కీలక పాత్ర పోషిస్తోందని చక్రధర్ బాబు పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో జన జాగరణ

## - సిద్ధించిన భక్తుల మనోరథం

**(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)** మహాశివరాత్రి పర్వదినాన శివయ్య సన్నిధిలో నిద్ర చేస్తే మంచిదనే నమ్మకం నేటికి ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,లు వారి సిబ్బంది కలసి ఎలాగైనా భక్తులకు సదుపాయాలు కల్పించుటకు వారి మనోభిష్టానికి అనుకూలంగా డార్మెంటరీలను ఏర్పాటు చేశారు.స్థపద మండపం సమీపంలోనూ, అలాగే సన్నిధివీధి, శివయ్య గోపురంపక్కన కొత్తగా షెడ్లలను నిర్మించి నిద్రించుటకు అవకాశం కల్పించారు. కాలకృత్యాల్లి తీర్చుకోవటానికి మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాక ఈ ఏడాది మాస్టర్‌ప్లాన్‌లో ఖాళీ చేయించిన స్థలాల్లో చక్కగా పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు.దాంతో భక్తులు రాత్రి జాగరణకు నిద్రించటానికి ఎంతో అనుకూలంగా మారింది. దక్షిణ కైలాసానికి భక్త జనులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.బుధవారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భక్తుల సందడి అంతంత మాత్రంగా ఉండగా మధ్యాహ్నం నుంచి పల్లె జనం తరలి వచ్చారు.దాంతో ఆలయంలో దర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. రాత్రి పదకొండు గంటల వరకు కూడా భక్తులు దర్శనానికి నిరీక్షిస్తూ కనబడ్డారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం చేసుకున్నారు. ఉత్సవంలో గతంలో ఎన్నడూలేని విధంగా కొత్తదనం చోటు చేసుకుంది. పట్టణంలోని నాలుగుమాడా వీధులు కిక్కిరిసి కనబడ్డారు.నందిసేవలో సాంస్కృతిక బృందాల విన్యాసాలు కనువిందు చేశాయి. ఎటు చూసినా యువకుల కేరింతలు,అనందోత్సాహాలతో నాట్యాలు చేయటం ఎంతో కనువిందుగా మారింది. ముందు ఒంగోలు నుంచి వచ్చిన నందులు నందీశ్వరుని సేవకు వచ్చాయా అన్నట్లు అలంకరించి వెళుతుంటే సాంప్రదాయాన్ని మరిపించే విధంగా కోలాటాల బృందాలు అడుతూ పాడుతూ ఆకట్టుకున్నాయి.వెంటనే బుట్టబొమ్మలు, పక్కనే గెరిగాటం నృత్యాలు, విచిత్ర వేష ధారణ ఎంతో ఆకట్టుకున్నాయి. ఇక కేరళ పంచవాయిద్యాల మోత హైదరాబాదు బ్యాండుమేళాలు, స్థానికంగా డోలు సన్నాయి నాదాలు, స్వామి అమ్మవార్ల వెనుక వేదపండితుల వేదఘోష భక్తుల్ని భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. ఉదయం నుంచి లేనిజనాభా ఇంత వచ్చింది. ఇది శివమహిమా? లేక నేల తల్లి ఈనిందా? అన్నట్లు భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.

# సంస్కరణలు సఫలం

## - లింగోద్భవ దర్శనం సక్సెస్

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** ప్రతి ఏడాది విమర్శలు వివాదాలు,ఆరోపణలకు గురై రసాభాసగా మారే మహాశివరాత్రిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన లింగోద్భవ దర్శనం ఈ ఏడాది శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి,ఇఓ బాపిరెడ్డి పర్యవేక్షణలో ప్రణాళికా బద్ధంగా వ్యవహారించి విజయవంతం చేశారు. ఆది నుంచి మంత్రులతో సమావేశాలు, జిల్లాఎస్‌పి, కలెక్టర్‌తో సమావేశాలు సూచనలతో,అధికారుల సంస్కరణలు, మార్పులు,చేర్పులతో విజయవంతం అయ్యింది. లింగోద్భవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుకండా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు రెండు రోజుల పాటు ఇక్కడే తిష్టవేసారు. ముఖ్యంగా నందిసేవ తరువాత నిర్వహించే ఉత్సవాన్ని సామాన్యభక్తులకు సైతం దర్శన భాగ్యం కల్పించారు. ప్రతి ఏడాది లింగోద్భవ దర్శనం అంటే అమ్మో అనుకునే విఐపిలు, సామాన్య భక్తులు ఈ సారి ఎంతో చక్కగా దర్శనం చేసుకోగల్గినారు.ఈ అభిషేకానికి సంబంధించి పలుమార్లు ఆలయ కార్యనిర్వహణాధికారితో జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌బాబు చర్చించారు. అలాగే డిఐయస్‌పి, సిఐ, ఇంజనీరింగ్ అధికారులు వారి సిబ్బందితో, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించారు.దాంతో చివరిగా లింగోద్భవ అభిషేకానికి సంబంధించి ముందు అమ్మవారికి జరిపేటప్పుడు ఉభయదారులతో పాటు అందరు భక్తుల్ని అనుమతించుటకు నిర్ణయించారు. గతంలో లింగోద్భవ అభిషేకమంటే కేవలం స్వామి గర్భగుడి వద్ద మాత్రమే విఐపిలను అనుమతించే వారు. దాంతో అమ్మవారికి అభిషేకం జరిపినా అక్కడకు ఎవరూ వెళ్ళే వారు కాదు.దాంతో గందరగోళంగా మారేది. అయితే ఈ ఏడాది పలుమార్లు అర్చకులతో చర్చిం చిన మీదట అమ్మవారి ఆలయంలో ప్రారంభించే అభిషేకాన్ని రెండు గంటల ముందు నిర్వహించుటకు అంగీకరించి ఆదివారం వేకువ జాము 2.45 గంటలకే ప్రారంభించారు. సమయపాలన విజయానికి తొలిమెట్టుగా మారింది. విఐపిలు, వివిఐపిలను మొదట అనుమతించటంతో దాంతో స్వామి గర్భగుడివద్ద కొంత రద్దీ తగ్గింది. అయితే ప్రకటించిన సమయం ప్రకారం స్వామి గర్భగుడిలో కూడా మూడున్నర గంటలకుఅభిషేకం ప్రారంభించారు.దాంతో ప్రతి భక్తునికి దర్శనం భాగ్యం కల్గింది.గతంలో ప్రతి ఏడాది వివాదాలుగా మారిన 'లింగోద్భవ అభిషేక దర్శనం' ఈ ఏడాది సమీక్షలు,సంస్కరణలతో విజయవంతంగా నిర్వహించారు. ఈ ఏడాది లింగోద్భవ అభిషేకం అందరికి అవకాశం కల్పించారు. ఈ ఏడాది శివరాత్రి పర్వదినాన చోటు చేసుకున్న సంఘటనలతో లింగోద్భవ అభిషేకానికి పోలీసు అధికారులు ఎంతో సమయ స్ఫూర్తితో వ్యవహరించి సుఖాంతం చేశారు. ఉభయ దారులకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పెద్ద పీట వేశారు. తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్ల కుటుంబానికి చెందిన మాజీబోర్డు సభ్యుడు రామనాథం శెట్టియార్‌కు అవకాశం కల్పించారు. దాంతో ప్రతి ఒక్క భక్తుడు ఎంతో సంతృప్తిగా గత పాతికేళ్ళుగా తాము ఇలా దర్శించుకోలేదంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. నంది సేవ నుంచి స్వామి అమ్మవార్లను రాత్రి 3గంటలకే ఆలయంలోకి చేర్చారు.ఉత్సవం ఆలస్యం అయ్యింది. తరువాత శుద్ధి చేసి భక్తుల్ని అమ్మవారి ఆలయం వద్దకు అనుమతించి అభిషేకం ప్రారంభించారు. . అమ్మవారి అలయంలో దర్శనం చేసుకున్న విఐపిలు స్వామి గర్భగుడి వద్దకు వచ్చి దర్శనానికి నిలబడ్డారు.



లింగోద్భవ దర్శనానికి పర్యవేక్షిస్తున్న ఎస్‌పి

# దువ్వాడ నోరు అదుపులో పెట్టుకోవాలి

## - వైఎస్సార్సీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు సామినేని స్ట్రాంగ్ వార్నింగ్



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, నాయకులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను నోరు అదుపులో పెట్టుకోవాలని, నిరాధారమైన అనుచిత ఆరోపణలుచేస్తే జన సైనికులు, వీర మహిళలు నిన్ను శ్రీకాకుళం సముద్రంలో కలిపేస్తారని ఎన్‌టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ దువ్వాడ శ్రీనివాస్ అనుచితంగా పవన్‌కళ్యాణ్, కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయా నీది అంటూ నిప్పులు చెరిగారు. నెలకు రూ.50 వేల కోట్ల ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై దమ్ముంటే నిరూపించు అంటూ సవాల్‌చేశారు. పవన్‌కళ్యాణ్ మహాభారతంలో అర్జునుడని శ్లాఘించారు. కూటమి ప్రభుత్వమే ప్రజలకు సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో అందిస్తుందన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. పవన్‌కళ్యాణ్‌పై ప్రజలకు నమ్మకం ఉండబట్టే 21 స్థానాలకు 21 స్థానాలను ప్రజలు గెలిపించారన్నారు. ఇంకా ప్రభుత్వానికి నాలుగేండ్ల కాలం ఉన్నదని సూపర్‌సిక్స్ పథకాలు అమలు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పెంచిన పింఛన్లు, ఏడాదికి మూడు సిలెండర్ల వంతున ప్రజలకు అందిస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు పరిపాలన దక్షత, పవన్‌కళ్యాణ్ సహకారం, బిజెపి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వపాలన కొనసాగుతుందన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపిఐఐసి డైరెక్టర్ మండలి రాజేష్ మాట్లాడుతూ దువ్వాడకు రాజకీయాలెందుకు, యూట్యూబ్‌లో రీల్స్ చేసుకునే నీకు రాజకీయాలు చేతకాదన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదని తెలిసి కూడా హడావుడి చేస్తున్న దువ్వాడకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన దరిద్రపు ఘనత జనగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. మరోసారి పవన్‌కళ్యాణ్‌పై అనుచింతంగా మాట్లాడితే రోడ్డుమీద కూడా తిరగనియ్యమని హెచ్చరించారు. కాగా సమావేశంలో జనసేన నేతలు కొలగాని రాము, షేక్ సత్తార్, కోసూరి ప్రహ్లాద్, ఈమని కిషోర్, సామినేని రాము, చారుగుండ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో వీకెండ్స్ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త** వీకెండ్స్ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల్లో వీకెండ్స్ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07031ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28,మార్చి 7,13,21,28వ తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో సాయంత్రం 7-20గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 4-30గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07032ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ మార్చి 2,9,16,23,31వ తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 6-55గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 6-50గంటలకు చర్లపల్లి చేరు కుంటుంది. మార్గమధ్యలో ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ,నత్తెనపల్లి,గుంటూరు,విజయవాడ, ఏలూరు,తాడేపల్లి గూడెం,రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌లలో నిలుస్తాయి. చర్లపల్లి–నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు : చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07233ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న, మార్చి 7,13,21,28వ తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో రాత్రి 8-15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 5-50గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ మార్చి 2,9,16,23,31వ తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 8-00గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 6-00గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి,పిడుగురాళ్ల, సత్తెనపల్లి,గుంటూరు,విజయవాడ,గుడివాడ,కైకలూరు,ఆకివీడు,భీమవరం టౌన్,వీరవాసరం,పాలకొల్లు స్టేషన్లలో నిలుస్తాయి.

28-02pg6exHMNWJQEBPGOL.qxd:28-02pg6exHMNWJQEBPGOL.qxd 1/1/02 7:49 AM Page 1





# మెడల్స్ సాధించడమే సక్సెస్ కాదు జీవితంలోనూ ఉన్నతంగా ఎదగాలి

## - ఒలింపిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్, ఎంపి పిటి ఉష

**మంగళగిరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్న ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్రీడల్లోను ప్రథమస్థానంలో నిలబడడం అభినందనీయమని ఒలింపిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్,రాజ్యసభ సభ్యురాలు పద్మశ్రీ పిటి ఉష పేర్కొన్నారు.క్రీడలకుఎంతో ప్రాధాన్యత నిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను అందిస్తున్న వర్సిటీ యాజ మాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. గురువారం సాయంత్రం ఏపిఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉద్గమ్ -25 .జాతీయ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పి.టి.ఉష క్రీడాజ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్బంగా వైస్‌చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగినక్రీడల ప్రారంభ వేదికపై ఆమె ప్రసంగించారు.కృషి, పట్టుదల ఏకాగ్రతతో సాదిన చేస్తే క్రీడల్లో అత్యుత్తమంగా రాణించవచ్చన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రశంసనీయమన్నారు.క్రీడల వల్ల విద్యార్థుల్లో సంఘటిత శక్తి పెరిగి తద్వారా విజయసోపానాలు అందుబాటులోనికి వస్తాయన్నారు.మనసు పెట్టి ఆడాలి..అప్పుడే మనలోని అసలైన క్రీడాశక్తి బయటకొస్తుందని విద్యార్థులకు సూచించారు.ఎన్నో సవాళ్ళను అధిగమించి క్రీడల్లో ప్రతిభ చూపడం వల్లనే,తాను అంతర్జాతీయస్థాయిలోగుర్తింపు తెచ్చుకున్నానని పేర్కొంటూ చదువుకున్న విశ్వవిద్యాలయానికి దేశానికి పేరు తెచ్చేందుకు విద్యార్థులు శ్రమించాలని కోరారు.వైస్ చానస్లర్ ఆచార్య మనోజ్‌కుమార్ మాట్లాడుతూ కిందటేడాది కంటే ఈ ఏడాది క్రీడోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని అంతర్జాతీయంగా జరిగిన ఒలింపిక్స్‌లో వర్సిటీ విద్యార్థులు పతకాలు సాదించడం అభినందనీయ మన్నారు.క్యాంపస్ లైఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ అనూప్‌సింగ్,అసిట్ డైరెక్టర్ సునీతలు క్రీడల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఈ ఏడాది పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30యూనివర్సిటీలు,ఇంజనీరింగ్ కాలేజీల విద్యా ర్థులు 2వేల మందికి పైగా పాల్గొంటున్నరన్నారు. వాలీబాల్,క్రికెట్,ఫుట్‌బాల్ క్రీడలతోపాటు అథ్లెటిక్స్‌లోనూ పోటీలు కొనసాగుతున్నా యన్నారు.మార్చి 1న జరిగే ముగింపు వేడకుల్లో విజేతలకు రూ.10లక్షల విలువ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.అనంతరం జరిగిన క్రీడాకారుల గౌరవ వందనం ర్యాలీలో ఎస్ ఆర్ఎం,.అమృత,మోహన్‌బాబు యూనివర్సిటీ ఎకన్ విజ్ఞాన్ సిద్ధార్థ తీయడం విష్ణు ఇంజనిరంగ్ కళాశాల విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగ ముఖ్యఅతిధి పిటి ఉషనుఏ వైస్ చాన్స లర్ మనోజ్ అరోరా ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

అనంతరం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి క్రీడల్లో రాణిస్తున్న జెస్సీరాజ్ (స్కేటింగ్) బాల ప్రసాదరెడ్డి (రన్నింగ్) ఆకుల హైమలను వేదికపైకి ఆహ్వానించి సత్కరించారు,పిటి ఉష వీరిని అభినందించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్,డీన్ వినాయక్,సిఎఫ్ ఏవో సుమ రీసెర్చ్ డీన్ రంజిత్ ,డైరెక్టర్ సిద్దార్థ ప్రసారీ,డైరెక్టర్ రేవతీ బాలక్రిష్ణ,శ్రీపతి, వంశీ,విద్యార్థి సంఘ ప్రెసిడెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ద్వారా రూ.లక్షల ఆర్థిక సాయం పొందిన ఆర్.నాగమణి

## అంధ యువతికి సిఎం చంద్రబాబు రూ.5 లక్షల ఆర్థికసాయం

**విజయవాడ. ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** తన వివాహానికి సాయం కోరిన ఓ అంధ యువతికి సీఎం చంద్రబాబు రూ.5 లక్షల సాయం అందించారు. కుప్పం మండలం రాళ్లబుదుగూరుకు చెందిన ఆర్.నాగమణి దేవుడి చిన్నచూపుతో అంధురాలిగా జన్మించింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యం, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంఏ వరకూ చదువుకుంది. ఆమె అంధురాలు కావడం, కుటుంబం ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉండటంతో వివాహమవ్వడం భారంగా మారింది. ఆ కుటుంబ ధీన పరిస్థితిని అర్థం చేసుకుని శాంతిపురం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన భూపతి అనే యువకుడు నాగమణిని మనువాడేందుకు ముందుకొచ్చాడు.

# మహాత్మా బాపూజీ గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ :మంత్రి సవిత

**విజయవాడ.ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ బిడ్డల చదువుపై సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత తెలిపారు..మహాత్మా బాపూజీ గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోందని వివరించారు.గురువారం ఆ మేరకు తన కార్యాలయం నుంచి విడుదల చేసిన కీలక సమాచార పత్రాన్ని అనుసరించి నాణ్యమైన విద్య అందిచడమే కాకుండా ఆహార, వసతి భద్రత కల్పించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. వెనుకబడిన తరగతులను అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందుకు తీసుకురావాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు శ్రీకారం చుట్టారు. పేదరికంతో బీసీ బిడ్డలు విద్యకు దూరం కాకుడదన్న సదుద్దేశంతో ఎన్టీఆర్ హాస్టళ్లను, గురుకులాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీ విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ఎంజేపీ స్కూళ్లు ఉండగా, వాటిలో 106 టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి టీడీపీ ప్రభుత్వాలు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కేవలం గురుకులాల స్థాపనతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, భోజన, వసతితో పాటు నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు భద్రతకు భరోసా కల్పించేలా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం గురుకులాల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయిస్తోంది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడానికి ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీంట్లో భాగంగా ఇప్పటికే పలు గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో స్టడీ అవర్లు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. త్వరలో మిగిలిన పాఠశాలల్లోనూ ల్యాబ్ లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ విద్యార్థులకు వెచ్చించే ప్రతి రూపాయీ సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ చేయిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో గురుకుల కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. గురుకులా నిర్వహణపై ప్రతి ఎంజేపీ స్కూల్ నుంచి ఏ రోజుకారోజు వాట్సాప్ ద్వారా ఫొటోలు తెప్పించుకుంటున్నారు. ఫొటోలు పరిశీలిస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే సరిదిద్దేలా సూచనలు చేస్తున్నారు. నిరంతరం పకడ్బందీ పర్యవేక్షణతో ఎంజేపీ స్కూళ్ల నిర్వహణపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. రోజూ ఫొటోలు పంపాల్సిందే...బీసీ విద్యార్థుల భద్రతకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా గురుకులా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు జిల్లా అధికారులు తరుచూ విజిట్ చేస్తున్నా... స్వయంగా గురుకుల సిబ్బందే బాధ్యత వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరుగుదొడ్లు, బాత్రూమ్ లు, పరిసరాల శుభ్రత, మెనూ అమలు, ఆహార్యం నాణ్యత, స్టడీ అవర్ల నిర్వహణ ఇలా



అన్నింటిపైనా వాట్సాప్ ద్వారా ఫొటోలను నేరుగా గురుకుల కార్యదర్శికి పంపేలా ఆదేశాలు జారీచేసింది. ప్రతి రోజూ శుభ్రపరిచిన మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల ఫొటోలను గురుకులాల వార్డెన్లు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, సిబ్బంది వాటిని రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందిస్తారు. ఈ ఫొటో కూడా పంపాల్సి ఉంటుంది. స్టడీ అవర్ల నిర్వహణతో విశ్రాంతి గదుల శుభ్రతపైనా కూడా ఫొటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను మంత్రి సవిత, గురుకుల కార్యదర్శి మాధవీలత ఎప్పకప్పుడు పరిశీలిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తుంటారు.గురుకుల సీట్లకు విపరీతమైన డిమాండ్‌కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ బిడ్డలకు ఎంజేపీ స్కూళ్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రతి ఏటా టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఎంజేపీ స్కూళ్ల అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నాయి. ముఖ్యంగా టెన్త్ లో ఏటా వంద శాతం మేర ఫలితాలు వస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## యాత్రికులకు మొదటిఘాట్‌లోనూ చలువపందిళ్లు

### - ఒఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వఉంచాలి - టిటిడి అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న వేసవిలో తిరుమలకు యాత్రికుల సంఖ్య విపరీతంగా ఉండే అవకాశం ఉండవచ్చని, అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో భక్తులు కాలినడకన తిరుమలకు వచ్చే మొదటిఘాట్‌లోని అక్కగార్లగుడి, శ్రీవారిసేవాసదన్, భక్తుల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలువపందిళ్ళు ఏర్పాటుచేయాలన్నారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండాలాన్నరు. తగినంత లడ్డూలు బఫర్‌స్టాక్ ఉంచాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వఉంచాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అవసరమైన మేరకు నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



## కన్నులపండువగా కపిలేశ్వర కామాక్షి అమ్మవారి కల్యాణం

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం సాయంత్రం అంగరంగవైభవంగా కపిలేశ్వర స్వామి కామాక్షిఅమ్మవారి కల్యాణోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు కల్యాణమండపంలో ప్రత్యేక వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. సాయంసంధ్యవేళ చల్లటిగాలులు వీస్తుండగా కపిలతీర్థం ప్రాంగణం పచ్చని తోరణాల నడుమ పెళ్ళిపందిరిగా ముస్తాబైంది. ఆలయ అర్చకులు ,వేద పండితులు వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ, మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా కపిలేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినం మరుసటిరోజు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించడం పరిపాటి. ఈ సందర్భంగా గృహస్థభక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులందుకున్నారు. హరహరమహాదేవ శంభోశంకర, ఓం నమ:శ్శివాయ అంటూ భక్తులు నామస్మరణ చేశారు. టిటిడి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసింది. కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం స్వామివారు పురుషామృగవాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. అర్ధరాత్రి 12గంటల నుండి కపిలతీర్థంలో లింగోద్భవ అభిషేకం వేదోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అభిషేకం చేసి స్వామివారిని విశేషంగా ఆభరణాలతో అలంకరించారు. ఉదయం వాహనసేవలో సోమస్కంధమూర్తి ఆలయ పురవీధుల్లో భక్తుల భజనలు, కోలాటలు ముందు వాహనసేవ జరిగింది. పురవీధుల్లో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి అధికారులు, ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## వేసవిలో మాడవీధులు, ఆలయ పరిసరాల్లో కూల్‌పెయింట్

### - కుమారధారతీర్థముక్కోటిని సమన్వయంతో విజయవంతం చేద్దాం

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం మొదలవడానికి ముందుగానే భక్తుల తాకిడి ఎక్కువగా ఉందని, అందుకు అనుగుణంగా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశాలిచ్చారు. వేసవిలో భక్తులు ఆలయ మాఢవీధులు, పరిసరాల్లో నడిచేందుకు వీలుగా కూల్‌పెయింటింగ్స్ చేయాలని, తరచూ ఆలయం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో నీటిని వదలి చల్లదనాన్ని చేకూర్చాలన్నారు. మార్చి 14వతేదీ శుక్రవారం కుమారధారతీర్థముక్కోటి వేడుకలు జరుపుకోనున్నామని, అందుకు భక్తులకు పటిష్ట భద్రత ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలన్నారు. కురామధారతీర్థముక్కోటి ఏర్పాట్లుపై గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పనవిభాగం ఆర్1డిప్యూటీ ఇఒ భాస్కర్, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర ,తిరుమల సిఐ విజయకుమార్‌తో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుమారధారతీర్థముక్కోటి మార్చి 14న ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు తీర్థానికి భక్తులను అనుమతిస్తామన్నారు .అధిక బరువు, ఆస్తమా, గుండె జబ్బుతో బాధపడేవారిని అనుమతించరని, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీమార్గంలో తీర్థానికి నడచివెళ్ళడానికి అనుమతించబోమన్నారు. పాపవినాశనం నుండి కుమారధారతీర్థం వరకు అక్కడక్కడ భద్రత సిబ్బంది భక్తులకు సేవలందించేలా చూడాలన్నారు. భక్తులకు పొంగళి, పెరుగన్నం, సాంబారన్నం అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



## 9నుండి శ్రీవారి తెప్పోత్సవాలు - ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 9నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో తిరిగి భక్తులకు అభయమిస్తారు.

# ఇంద్రకీలాద్రిలో స్వామి అమ్మవార్ల రథోత్సవం



స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవ దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే కళ్యాణోత్సవం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల నగర విహారోత్సవం, రథోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన బుధవారం రాత్రి లింగోద్భవ కాలంలో నిర్వహించిన అభిషేకం అనంతరం కళ్యాణోత్సవాన్ని వేదోక్తంగా నిర్వహించారు. ముచ్చటగా ముస్తాబు చేసిన కళ్యాణవేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణ క్రతువును పూర్తి చేశారు. గురువారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు, సదస్యం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లను రథం సెంటర్‌కు ప్రత్యేక పల్లకీలో తీసుకొచ్చి సిద్ధం చేసిన రథంలో వేంచేపుచేశారు. అక్కడినుండి రథంపై విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. మేళతాళాలు, మంత్రపఠనాలు, వాయిద్యాల ఘోష, భూత, ప్రేత, ఠక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ విచిత్ర వేషధారణలతో శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందు భక్తులు ప్రదర్శనలు చేశారు. అడుగడుగునా శ్రీ స్వామి అమ్మవార్లకు టెంకాయలు, హారతులతో నగర వాసులు స్వాగతం పలికి భక్తితత్పరతతో ప్రణమిల్లారు. హరహర మహాదేవ్ నామస్మరణతో, జయదుర్గా, జయజయదుర్గా నామస్మరణలతో నగరమంతా మార్మోగింది. రథోత్సవం ముగిసిన పిదప శ్రీ స్వామి అమ్మవార్లను శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంకు పల్లకీపై తీసుకెళ్ళి అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కె రామచంద్రమోహన్, ఇతర అధికారులు, వేదపండితులు, అర్చకస్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యస్ హెచ్ జి, ఎఫ్ పి ఒ సభ్యుల ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందే చర్యలు తీసుకోవాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ, ఫిబ్రవరి27,ప్రభాత వార్తప్రతినిధి:** స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదులు, రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్ పి ఓల) సభ్యుల ఉత్పత్తులకు విలువ జోడించి అదిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం సచివాలయంలోని ఐదో బ్లాక్ లోని తన కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, ఫాంవేద, మిల్లెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీస్, ఫ్లిప్ కార్ట్ కంపెనీలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులైన మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, వాటికి విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు. ఇందుకు అవసరమైన తగిన కార్యాచరణతో ముందుకు రావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులకు అత్యధిక ధర పొందేందుకు తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఫామ్ వేద, బులెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్, ఫ్లిప్కార్ట్ ప్రతినిధులు రైతు ఉత్పత్తులకు విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందే మార్గాలపై సమావేశంలో వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆలోచనలు కనుగుణంగా వారి ఉత్పత్తులకు అధిక విలువ జోడించి, అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఆయా సంస్థల ప్రతిపాదనలపై చర్చించారు. త్వరలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) తో ఆయా కంపెనీలు యం ఓ యు లు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వారు సూచించారు ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో కరుణ, డైరెక్టర్ పద్మావతి, ఐఎం బెంగళూరు ప్రొఫెసర్ త్రిలోచనాశాస్త్రి, మిల్లెట్ బ్యాంక్స్ సీఈవో విశాల, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ సీఈవో రజిని, డైరెక్టర్ హెచ్ యస్ విశ్వనాథ్, ఫ్లిప్కార్ట్ ప్రాజెక్ట్ హెడ్ దీపూజ్యోషి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ సీఈవో కరుణ,

# మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చారా?

## సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టులకు రూపకల్పన కేంద్రా న్ని అడిగి చేశాడా? రాష్ట్రాలు ఇలా బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి, ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తు న్నాను. ఇవాళ బెదరింపు రాజకీయాలు చేస్తే ఎవరు భయపడేవారు లేరన్నారు. రేవంత్‌రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూలేరు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలిమాటలు మాట్లా డుతారో ప్రజలు అర్థం చేసుకున్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు.. నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాద న్నారు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నాను. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ములేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపు కొనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని కిషన్‌రెడ్డి అన్నారు.

# కమీషన్ ఇవ్వనిదే ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదు

## ఇది ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదా?: ఎంపి ఈటల

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కమిషన్ ఇవ్వనిదే ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదని, ఇది మీకు సిగ్గు అనిపించడం లేదా అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో బిజెఎల్‌పి నేతల ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మరో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. అవినీతి పాలనపై సిఎం ఎందుకు దృష్టి సారించడం లేదన్నారు. రేవంత్ ది తుగ్లక్ పరిపాలన అంటూ మండిపడ్డారు. సోయి అవగాహన లేదన్నారు. పాడిందే పాడరా అన్నట్టు రేవంత్ రెడ్డి వెకిలి మాటలు బంద్ చెయ్యాలన్నారు. చిట్ చాట్‌ల పేరుతో లీకులు ఇవ్వడం మానెయ్యాలని, మోడిని విమర్శించడం అంటే సూర్యుని మీద ఉమ్మి వేయడమే అన్నారు. కెసిఆర్ కూడా ఇట్లనే విమర్శ చేసారు, పోస్టర్లు వేశారు, హోర్డింగులు పెట్టారు. ఏమయ్యింది? ఎవరి మొఖం ఎక్కడ ఉందో తెలుసుకదా. నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు. మోడికి కూతురు, కొడుకు, అల్లుడు లేరు.. దేశప్రజలే ఆయన కుటుంబసభ్యులు అన్నారు. మోడిని విమర్శిస్తే కీర్తి పెరగదని అన్నారు. రాజకీయంగా ఖతం అవుతారు, భస్మం అయిపోతారు జాగ్రత్త అన్నారు. మీ మాటలు చూసి ఇందుకేనా తెలంగాణ తెచ్చుకుందని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు.

**బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలి**

బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలని, దీనికి హైదరాబాద్ నాంది పలకాలని ఎంపి

ఈటల రాజేందర్ అన్నారు. బిఎస్ఎన్ఎల్ పునరుద్ద రణకు మా ఎంపీలు అందరం మద్దతుగా ఉంటామని అన్నారు. గురువారం టెలికాం అడ్వైజరీ కమిటీ


సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ గొప్ప సంస్థగా ఎదగడానికి కావా ల్సిన ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

28-2Pg5exBPGOL.qxd:28-2Pg5exBPGOL.qxd 1/1/02 7:44 AM Page 1




# అక్రమవలసదారులంతా క్రిమినల్సే..

## వారిపై సానుభూతి చూపించనక్కర్లేదు: కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్



**ఛండీగర్, ఫిబ్రవరి 27:** అమెరికాలో అక్రమ వలసదారులుగా ముద్రపడి ఆదేశ విమానంలోనే భారత్‌కు వచ్చిన వలసదారులను నేరస్తులని వారంతా క్రిమినల్స్ అని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. వారిపట్ల మనం ఎంతమాత్రం సానుభూతి చూపించ కూడదని కూడా చేసిన వ్యాఖ్యలు వైరల్ కావడంతో ఆయనపై మండిపడుతున్నారు. ఎవరు ఏదేశంలో అక్రమంగా ప్రవేశించినా వారంతా క్రిమినల్సే నని వారిపట్ల మనం సాను భూతి చూపించాల్సిన అవసరం లేదన్నారు. మనం వారిస్తున్న కొందరు ఆదేశానికి ఇలా అక్రమ రూట్లలో వెళుతున్నారని ఇదొక డ్రగ్స్ అలవాటులా మారిందని అలాంటివారిపట్ల మనం ఎందుకు సానుభూతి చూపించాలని మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రశ్నించారు. అమెరికాలో అక్రమవలసాదరులపట్ల అక్కడి పోలీసులు అనుసరించిన వైఖరిపై ప్రశ్నించిన మీడియాకు మంత్రి ఈతరహాలో వ్యాఖ్యలు చేయడం విస్మయం కలిగించింది. తిరిగి వచ్చిన వారికి ఎలా పునరావాసం కల్పించాలన్నది కూడా ఇపుడు చిక్కుసమస్యగానే ఉంటుందన్నారు. ఏ రూటులో వారిని వెనక్కి పంపించినా ఇపుడు వారికి పునరావాసం కల్పించడం మన బాధ్యత అని ఖట్టర్ అన్నారు. అమెరికాలో పత్రాలులేని భారతీయులపట్ల అనుసరిస్తున్న అమానవీయ చర్యలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జోక్యంచేసుకోమని చెప్పడంపై నిరసనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే మంత్రి ఖట్టర్‌చేసిన వ్యాఖ్యలు ఇపుడు బిజెపిపై వ్యతిరేకతను పెంచుతున్నాయి. మొత్తం ఇప్పటి వరకూ 333 మంది అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపించేసింది. వీరిపట్ల అమెరికా మానవహక్కుల ఉల్లంఘునకు పాల్ప డిందని, అయినా కేంద్రంజోక్యం చేసుకో లేదన్న వాదనలు వస్తున్నాయి. హర్యానాలోని కర్నాల్ ప్రాంతం సమీపంలోని డబ్రీ గ్రామం నుంచే 300 మంది యువత ఇలా డంకీ రూటులోనే వెళ్లారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో తాను ఆగ్రామం సంద ర్శించి ఆశ్చర్యానికి లోనయ్యానన్నారు. ఆగ్రామంలో ఒకే ఒక్క వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నాడన్నారు.

ఇలా డంకీ రూట్లలో వెళ్లడం అనేది చట్ట విరుద్ధమని, తిరిగి వస్తారన్న గ్యారంటీ కూడా ఉండదన్నారు. వచ్చేనెల 2వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఓటింగ్‌ఉన్న క్రమంలో ఖట్టర్ వ్యాఖ్యలు ప్రభావం చూపిస్తాయని బిజెపి భావిస్తోంది. మొత్తం 113 మంది అక్రమంగా వలసలు వెళ్లారని వారంతా వెనక్కి వచ్చారు. హర్యానాలోని అంబాలా, కురు క్షేత్ర, కర్నాల్, కైథాల్, హిసార్ ప్రాంతాలకు చెందినవారే ఉన్నారు. ఒక్కొక్కరూ 40 లక్షలు, 70 లక్షలుకూడా వెచ్చించారు. ఇద్దరు మైనర్ల కోసం కురుక్షేత్రలోని ఒక కుటుంబం 1.20 కోట్లరూపాయలు వెచ్చించిందంటే అమెరికా పిచ్చి ఏస్థాయిలో ముదిరి పోయిందోనని తెలుస్తోంది.



### తుర్కియేలో రష్యా, అమెరికా

## దౌత్యవేత్తల భేటీ!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** అమెరికా, రష్యాలు శాంతి చర్చల దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఇరు దేశాలకు చెందిన కీలక దౌత్యవేత్తలు నేడుతుర్కియేలో భేటీఅయ్యారు. ఇందుకు అమెరికా రాయబార కార్యాలయం వేదికగా మారింది. రష్యా అధికారుల బృందం అక్కడకు చేరుకుంది. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచుకొనేందుకు చేస్తున్న యత్నాల్లో భాగంగా వాషింగ్టన్, మాస్కోలోని దౌత్య కార్యాలయాల్లో ఉన్న వివాదాలను ఈ సందర్భంగా చర్చించుకొన్నారు. దౌత్య సిబ్బంది ఇరు దేశాల్లో పనిచేసే వాతావరణంపై చర్చించనున్నారు. దీనిలో ఉక్రెయిన్, ఇతర రాజకీయ, భద్రతా పరమైన అంశాలను చేర్చలేదు. ఈ చర్చలపై అమెరికా విదేశాంగశాఖ మాట్లాడుతూ ఈ చర్చలు చాలా నిర్మాణాత్మకంగా కనిపిస్తున్నాయి. అసలు సమస్యలు పరిష్కారం అవుతాయా? లేదా అన్నది తేలిపోతుంది. దీంతో పాటు రష్యా మంచి ఉద్దేశంతోనే చర్చలకు వచ్చిందా అనే విషయం కూడా తెలుస్తుంది అని పేర్కొంది. మరోవైపు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీవ్ లవ్రోవ్ మాట్లాడుతూ తమ దేశ దౌత్య వేత్తలకు మెరుగైన పరిస్థితులను కల్పించేందుకు ఈ చర్చలు జరుగుతున్నాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్ష కార్యాలయంలో అడుగుపెట్టిన అయిదు వారాల్లోనే భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. రష్యా అధినేత పుతిన్‌తో ఫిబ్రవరి 12న ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఆ తర్వాత 18వ తేదీన సౌదీ అరేబియాలో అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలు, మంత్రులు భేటీ అయ్యారు. ఈ పరిణామాలతో కీవ్, ఐరోపా సమాఖ్య మిత్రులు అప్రమత్తమయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ట్రంప్ శరవేగంగా తీసుకొంటున్న చర్యలపై పుతిన్ ఈ వారం స్పందించారు. అమెరికా, రష్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించకపోతే ఏమీ సాధించలేరని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇరుదేశాలు దౌత్యస్థాయిలో సమస్యల పరిష్కారానికి తుర్కియేలో భేటీ అయ్యాయి. ఇక రష్యాతోకూడా ట్రంప్ ఖనిజాల డీల్ చేసుకొంటారన్న వార్తలు వెలువడుతుండడంతో ఈ చర్చలకు ప్రాధాన్యం పెరిగింది.

## అయుధాలు స్వచ్ఛందంగా అప్పగిస్తున్న మెయితీ మిలిటెంట్లు!

**ఇంఫాల్, ఫిబ్రవరి 27:** మైయితీ వర్గం ప్రజలను ఎస్టీజాబితాలో చేర్చాలని మొదలయిన ఆందోళన చివరకు ముఖ్యమంత్రి గద్దెదిగి రాష్ట్రపతి పాలన వరకూ వచ్చిన మణిపూర్‌లో ఇపుడు తాజాగా మిలిటెంట్లు స్వచ్ఛందంగా వచ్చి ఆయుధాలను అప్పగిస్తున్నారు. వారం రోజుల్లోగా మిలిటెంట్లు తమవద్ద ఉన్న దోచుకున్న ఆయుధాలను అప్పగించాలని, అలాచేస్తే వారిపై ఎలాంటిచర్యలు తీసుకోబోమని, లేనిపక్షంలో కఠిన చర్యలకు సిద్ధం కావాల్సిందేనని గవర్నర్ అజయ్ కుమార్ భల్లా హెచ్చరించడంతోమిలిటెంట్లు భారీ ఎత్తున వచ్చి స్వచ్ఛందంగా ఆయుధాలను సరెండర్ చేస్తున్నారు. రాష్ట్రంలోని ఆరుజిల్లాల్లో 104 తుపాకులు మందుగుండు సామగ్రిని ప్రభుత్వానికి సరెండర్‌చేసారు. ప్రభుత్వదళాలనుంచి అక్రమంగా లూటీచేసిన ఆయుధాలను వారం రోజుల్లోగా సరెండర్‌చేయాలని ఈనెల 20వ తేదీ ఇచ్చిన గవర్నర్ సూచనకు స్పందన భారీ స్థాయిలోనే వచ్చిందని పోలీసులు భద్రతా దళ అదికారులు తెలిపారు. గురువారం అరంబై తెంగోల్ గ్రూపుసభ్యులు ఆయుధాలను అప్పగించారు. తమ షరతులను అంగీకరిస్తే ఆయుధాలు సరెండర్ చేస్తామని మైయితీ గ్రూప్ వెల్లడించింది. ఆ సంస్థ పిఆర్‌వో రాబిన్ మాన్‌గంగ్ ఖ్వైరక్‌పార్, గ్రూపు తరపున గవర్నర్‌ను కలిసారు. ఆయుధాల అప్పగింతకు గడువు వెల్లడించలేదు. గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ మెమోరాండం అందించింది. మెజార్టీ మైయితీ వర్గానికి ఎస్టీ హోదా ఇవ్వాలని ఆలేఖలో డిమాండ్ చేసారు.

# ఆప్ ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులు

### ఢిల్లీ అసెంబ్లీ చరిత్రలో ఇలాంటి దారుణం ఎన్నడూ చోటుచేసుకోలేదు

### తీవ్రంగా స్పందించిన మాజీ సిఎం అతిశీ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ సమావేశాల వేళ బిజెపి సర్కార్‌పై ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ ప్రాంగణంలోకి రానివ్వకుండా బారికేడ్లు పెట్టి మరీ అడ్డుకుంటున్నారని ఆరోపించింది. ఈ మేరకు మాజీ సిఎం, శాసనసభా ప్రతిపక్ష నేత అతిశీ ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై మండిపడ్డారు. బిజెపి నేతలు అధికారంలోకి రాగానే నియంతృత్వంలో అన్ని హద్దులు దాటేశారు. సభలో జై భీమ్ అనే నినాదాలు చేసినందుకు మా పార్టీ ఎమ్మెల్యేలను మూడు రోజులపాటు సస్పెండ్ చేశారు. ఇప్పుడు విధాన సభ ప్రాంగణంలోకి రాకుండా మమ్మల్ని అడ్డుకుంటున్నారు. ఢిల్లీ అసెంబ్లీ చరిత్రలో ఇలాంటి దారుణం ఎన్నడూ చోటుచేసుకోలేదు అని ఆమె దుయ్యబట్టారు. మద్యం కుంభకోణంపై కాగ్ నివేదికను నిరసిస్తూ ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో అతిశీ సహా 21 మంది ప్రతిపక్ష సభ్యులను మూడు రోజలపాటు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే అతిశీ సహా పలువురు ఆప్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్దకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. స్పీకర్ ఉత్తర్వుల నేపథ్యంలో లోనికి వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. దీంతో మాజీ సిఎం వారితో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఎక్స్ వేదికగా బిజెపి సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. మద్యం కుంభకోణంపై గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను బిజెపి సర్కార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం హయాంలో 2021, 22లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా ఢిల్లీ ప్రభుత్వానికి రూ.2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ తేల్చింది. నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయని తెలిపింది. ఈ నివేదికను ఆప్ ఖండిస్తోంది.

# వైట్‌హౌస్ ప్రవేశంపై మీడియాకు ఆంక్షలు

### ట్రంప్ తొలి కేబినెట్ సమావేశం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** అమెరికా అధ్యక్ష బాధ్యతలుచేపట్టిన తర్వాత డొనాల్డ్‌ట్రంప్ మొదటిసారిగా కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీని కవర్‌చేసేందుకు కొన్ని మీడియా సంస్థలపై వైట్‌హౌస్ ఆంక్షలు పెట్టింది. వారిలో రాయిటర్స్, అసోసియేటెడ్‌ప్రెస్, హఫ్‌పోస్ట్ వంటి పలు సంస్థల రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లను ఓవల్ ఆఫీస్‌లోనికి వెళ్లనీయలేదు. కొత్త విధానాలకు లోబడే వారిని అనుమతించలేదని శ్వేతసౌధం వెల్లడించింది. ఓవల్ ఆఫీస్ వంటి చిన్న చిన్న ప్రదేశాల్లో ఏపి మీడియా సంస్థలు కవర్‌చేయాలన్న దానిపై వైట్‌హౌస్ నిర్ణయం తీసుకుంటుందని ట్రంప్‌యంత్రాంగం ప్రకటించింది. ఎబిసి, న్యూస్‌మ్యాక్స్, బ్లూంబర్గ్, ది బ్లేజ్, యాక్సియోస్, ఎన్‌పిఆర్‌సంస్థ ప్రతినిధులను మాత్రమే అనుమతించారు. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ మాట్లాడుతూ ట్రంప్ రోజువారి మీడియా మీట్ కవర్‌చేసేందుకు సాంప్రదాయ సంస్థలన్నింటినీ అనుమతిస్తున్నామని, కానీ స్థలాభావం కారణంగా కొన్ని ఆఫీసుల్లోకి మాత్రం అందరినీ పంపించడం లేదన్నారు. వీటిపై మీడియా సంస్థలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసాయి.

# మాకు ఉపన్యాసాలిచ్చే స్థాయిలో పాకిస్థాన్ లేదు



### ఐరాసలో దాయాది దేశం ఆరోపణలకు భారత్ ఘాటు స్పందన

**జెనీవా, ఫిబ్రవరి 27:** అంతర్జాతీయ వేదికలపై తరచూ పాకిస్థాన్ భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉంది. తాజాగా జమ్మూకాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో దాయది దేశం ఆరోపించింది. ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. అంతేకాక.. మాకు ఉపన్యాసాలు ఇచ్చేస్థాయిలో ఆ దేశంలేదని స్పష్టంచేసింది. జెనీవాలో జరిగిన ఈ సమావేశంలో జమ్మూకాశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ న్యాయ, మానవ హక్కుల మంత్రి అజం నజీర్ తరార్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారత రాయబారి క్షితిజ్ త్యాగి ధీటుగా స్పందించారు. 'కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకాశ్మీర్, లద్ధాఖ్‌లు ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే. దశాబ్దాల తరబడి పాకిస్థాన్ ఉగ్రవాదం కారణంగా దెబ్బతిన్న ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. మానవ హక్కుల ఉల్లంఘన, మైనారిటీలను హింసించడంతో సహా ప్రజాస్వామ్య విలువలను పాటించని దాయాది దేశం భారత్‌కు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో లేదు.ఆ దేశ వాక్‌చాతుర్యంలోనే కపటత్వం కన్పిస్తోంది. ఐరాస జాబితాలోని పలు ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తోంది. ప్రజాస్వామ్య పురోగతి, ప్రజలకు గౌరవం కల్పించడం వంటి వాటిపై భారత్ దృష్టి సారిస్తుంది. ఆ దేశంచ మాపై ఆరోపణలు చేయడం మానేసి.. తమ దేశంలోని ప్రజలకు సుపరిపాలనను అందించడంపై దృష్టి పెట్టాలి' అని త్యాగి పేర్కొన్నారు.

ఇక, ఇటీవల చైనా అధ్యక్షతన జరిగిన భద్రతామండలి సమావేశంలోనూ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ జమ్మూకాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనికి సైతం భారత్ ఘాటుగా స్పందించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ట్రంప్‌ను కెనడాలోకి రానీయొద్దు



### ఎన్‌డిపి నేత జగ్మీత్‌సింగ్ పిలుపు

**ఒట్టావా, ఫిబ్రవరి 27:** కెనడా ప్రతిపక్ష ఎన్‌డిపి (నేషనల్ డెమోక్రటిక్ పార్టీ) నేత, ఖలిస్థానీ సానుభూతిపరుడు జగ్మీత్‌సింగ్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను నేరస్థుడిగా అభివర్ణించారు. ఆయనను జి-7 సదస్సు కోసం కెనడా భూభాగంపై అడుగుపెట్టనీయకుండా బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ట్రంప్‌పై గతంలో నేర నిర్ధారణ జరిగిన అంశం, ప్రపంచ దేశాలకు ఆయన బెదరింపులను ఇందుకు ఓ కారణంగా పేర్కొన్నారు. బుధవారం జగ్మీత్‌సింగ్ మాంట్రియాల్ కౌన్సిల్ ఆఫ్ ఫారెన్ రిలేషన్స్ సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ట్రంప్‌ను జి-7 సమావేశాల్లో పాల్గొనకుండా నిషేధం విధించాలని నేను నమ్ముతున్నాను. ఆయనను ఇక్కడికి పిలవకూడదు. నేరనిర్ధారణ జరిగిన వ్యక్తిని మన దేశంలోకి ఎందుకు రానివ్వాలి. మన ప్రజాస్వామ్యానికి, సార్వభౌమత్వానికి ముప్పుగా మారి, మన ఆర్థిక వ్యవస్థను, మన మిత్రులను, ప్రపంచాన్ని బెదరించిన వ్యక్తిని ఎందుకు అనుమతించాలి. డొనాల్డ్ ట్రంప్‌ను ఎలా అడ్డుకోవాలి అన్న దానిపైనే నేటి సమావేశం' అని వ్యాఖ్యానించారు. ట్రంప్‌ను ఆపేందుకు జి-7 వేదికను వాడుకోవాలని కెనడా ప్రభుత్వాన్ని, మిత్రదేశాలను ఆయన అభ్యర్థించారు. ఆయనను ఎదుర్కోడానికి మెక్సికో, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి భావ సారూప్యత ఉన్న దేశాలతో జట్టు కట్టాలన్నారు. అత్యాధునిక ఆయుధాలతో కెనడా సైన్యాన్ని బలోపేతం చేయడానికి ఎన్‌డిపి మద్దతు ఇస్తుందన్నారు.

సింగ్ ప్రకటనపై ఇప్పటివరకు కెనడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రధాని కార్యాలయ ప్రతినిధి సైమన్ లాఫార్చ్యూ స్పందిస్తూ దీనిపై తాము ఎటువంటి వ్యాఖ్యలు చేయబోమని వెల్లడించారు. ఇక ఇంధనశాఖ మంత్రి జోనాథన్ విల్కిన్సన్ మాట్లాడుతూ జగ్మీత్ ప్రతిపాదనలో అంతగా విషయం లేదన్నారు. అంతేకాదు.. ఆలోచించి సలహాలు చెప్పేవారిని తాము కొత్త అడ్వైజర్లుగా నియమించుకోమని హితవు పలికారు. అంతేకాదు.. ట్రంప్ చేసిన వ్యాఖ్యల్లో చాలావరకు తనకు కోపం తెప్పించాయన్నారు. అదే సమయంలో కలిసి పనిచేసే మార్గాలను వెతకాలని సూచించారు. 'మనం తెగదెంపులు చేసుకొని సముద్రంలో మరోచోటుకు వెళ్లిపోలేము కదా. వారు మన పొరుగువారు. కలిసే ముందుకెళ్లాలి' అని ఆయన పేర్కొన్నారు. జూన్ 15 నుంచి 17 వరకు అల్బర్టాలో జి-7 సమావేశాలు జరగనున్నాయి.



# చంద్రునిపైకి డ్రోన్!

### ఓ ప్రైవేటు కంపెనీ అరుదైన ప్రయోగం

**కేప్ కెనవెరాల్, ఫిబ్రవరి 27:** అంతరిక్ష రేసులో ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేందుకు అమెరికా కీలక చర్యలు చేపడుతోంది. మరోసారి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టేందుకు సిద్ధమైన నాసా.. అంతకంటే ముందు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు వరుసగా ప్రయోగాలు చేస్తోంది. తాజాగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద దిగేలా ఓ ప్రైవేట్ కంపెనీ అభివృద్ధి చేసిన లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. దీని ద్వారా జాబిల్లిపై సూర్య కిరణాలు ఎన్నడూ పడని ఓ బిలంపైకి డ్రోన్‌ను పంపించేందుకు ప్రణాళిక చేసింది.

ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థ అభివృద్ధి చేసిన అథీనా ల్యాండర్‌ను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌లో పంపించింది. నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లిన ఈ రాకెట్.. మార్చి 6న చంద్రుడి ఉపరితలంపై దిగేలా రూపొందించారు. 15 అడుగుల ఎత్తయిన ఈ అథీనా ల్యాండర్.. దక్షిణధ్రువానికి 100మైళ్ల దూరంలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ప్రాంతం జెట్ బ్లాక్ బిలానికి కేవలం 400 మీటర్ల దూరంలోనే ఉంటుంది.

చంద్రుడిపై సూర్యకిరణాలు ఎన్నడూ పడని ప్రాంతంగా జెట్ బ్లాక్ బిలాన్ని అభివర్ణిస్తారు. ఈ బిలంపైకి 'గ్రేస్' అనే డ్రోన్‌ను పంపించడమే అథీనా ల్యాండర్ మిషన్ లక్ష్యం. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ దిగ్గజం గ్రేస్ హోపర్ గుర్తుగా ఈ డ్రోన్‌కు ఆయన పేరు పెట్టారు. మూడు అడుగులు ఉంటే ఈ డ్రోన్.. జాబిల్లి ఉపరితలంపై మూడు కీలక పరీక్షలు నిర్వహించనుందట. ఇందులో హైడ్రోజన్ ఫ్యుయెల్డ్ థ్రస్టర్లను ఉపయోగించారు. దీంతో డ్రోన్ ఎగురుతుంది. నావిగేషన్ కోసం కెమెరా, లేజర్లను ఏర్పాటు చేశారు. డ్రోన్ ఎగురుతుండగా దీనిలోని పరికరాలు జాబిల్లి ఉపరితలాన్ని అన్వేషిస్తాయి.

ఈ ల్యాండర్‌తోపాటు ఫాల్కన్ 9 రాకెట్‌లో లూనార్ ట్రయల్‌బ్లేజర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా నాసా చంద్రుడిపైకి పంపించింది. ఇది చంద్రుడి కక్ష్యలో తిరుగుతూ జాబిల్లిపై నీడ జాడను అన్వేషిస్తుందని నాసా వెల్లడించింది.

# హిందీవల్లే ఉత్తరాదిలో 25 భాషల కనుమరుగు

### తమిళనాడు సిఎం స్టాలిన్ ధ్వజం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, తమిళనాడులోని అధికార పార్టీ డిఎంకెలమధ్య హిందీభాషపరంగా మాటల యుద్ధమే నడుస్తోంది. తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ మరో వివాదానికి తెరలేపారు. హిందీ కారణంగా 25 ఉత్తరభారతీయ భాషలు కనుమరుగైపోతున్నాయని విమర్శించారు. గురువారం ఆయన తన సోషల్ మీడియాలో పోస్టుపెడుతూ ఇతర రాష్ట్రాల సోదరసోదరీ మణులారా హిందీ కారణంగా ఎన్ని భారతీయ భాషలు కనుమరుగయ్యాయో ఎప్పుడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. 100 ఏళ్లలో ఉత్తం భారతంలో 25 భాషలు కనుమరుగయ్యాయి. భోజ్‌పూరి మైథిలీ, బుందేలి గర్వాలీ, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, ఛత్తీస్‌గఢీ, సంథాలి, అంజికా ఇలా అనేక భాషలు మనుగడకోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు హిందీ రాష్ట్రాలు కావని, వాటి అసలుభాషలు గతంలో కలిసిపోయాయన్నారు. తమిళనాడుకు అలాంటి పరిస్థితి రాకూడదనే ప్రతిఘటిస్తున్నామని జాతి, సంస్కృతిని నాశనం చేయడానికి భాషలపై దాడి చేస్తున్నారని స్టాలిన్ వెల్లడించారు. జాతీయ విద్యావిధానం ఎన్‌ఇపిలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం వెల్లడించింది. తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె ప్రభుత్వం స్పష్టంచేస్తోంది. తమిళభాషకు రాష్ట్రానికి ప్రజలకు నష్టంకలిగించే చర్యలను అనుమతించబోమని స్టాలిన్ అన్నారు. దీనిపై గత కొన్ని రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. మరో వైపు బిజెపి డిఎంకెలమధ్య వివాదం చిన్నపిల్లల కొట్లాటలా ఉందంటూ టివికె అధ్యక్షుడు నటుడు విజయ్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

### రోడ్డు ప్రమాదంలో గాయపడి

# కోమాలో భారతీయ విద్యార్థిని

### అత్యవసర వీసా కోసం తండ్రి దరఖాస్తు

### అనుకూలంగా స్పందించిన అమెరికా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కోమాలో ఉన్న భారతీయ విద్యార్థిని కుటుంబం అభ్యర్థనపై అమెరికా నుంచి స్పందన వచ్చింది. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూకు యూఎస్ అవకాశం కల్పించింది. వీసా కోసం బాధితురాలి తండ్రి చేస్తోన్న ప్రయత్నాలు తమ దృష్టికి రావడంతో భారత విదేశాంగ శాఖ అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్యం సానుకూలంగా స్పందించింది. వీసా లేక అత్యవసర ప్రయాణానికి అనుమతి ఇవ్వాలంటూ భారత విదేశాంగశాఖకు చెందిన అమెరికా విభాగం అక్కడి ప్రభుత్వాన్ని సంప్రదించినట్లు సమాచారం. కాలిఫోర్నియా యూనివర్సిటీలో పిజీ చేస్తోన్న నీలమ్ శిండే ఫిబ్రవరి 14న రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. కారు ఢీకొనడంతో శిండే తల, ఛాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉంటున్న ఆమె కుటుంబానికి ఫిబ్రవరి 16న ఈ విషయం తెలిసింది. నీలమ్ తండ్రి వెంటనే వీసా కోసం దరఖాస్తు చేసుకున్నా అది ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఎన్‌సిపి ఎంపి



సుప్రియాసూలె చేసిన పోస్టు ద్వారా ఆ కుటుంబం ఆవేదన అందరి దృష్టికి చేరింది. నీలమ్ శిండే అనే విద్యార్థి యుఎస్‌లో ప్రమాదానికి గురై అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా కుమార్తె వద్దకు వెళ్లేందుకు ఆమె తండ్రి ప్రయత్నిస్తున్నారు. ఆయన అత్యవసర వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు సహాయం చేయాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, భారత దౌత్య కార్యాలయాన్ని కోరుతున్నా అని ఎంపి సుప్రియా సూలె ఎక్స్ వేదికగా కోరారు.

## పారిశుధ్యకార్మికులతో సిఎం యోగి సహపంక్తి భోజనం



**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 27:** ప్రయాగరాజ్‌లో 45రోజులపాటుసాగిన మహాకుంభ్ మహాశివ రాత్రితో ముగిసింది. ఈ క్రమంలో గురువారం రాష్ట్రముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలోని అరైల్‌ఘాట్‌వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోటులో ప్రయాణంచేసి గంగా హారతిలో పాల్గొన్నారు. యూపి కేబినెట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నది. డిప్యూటి సిఎం బ్రజేశ్‌పాఠక్, కెపి మౌర్యలతోపాటు మంత్రులు కూడా ఉన్నారు. ఆ తర్వాత పారిశుధ్య కార్మికులతో కలిసి సిఎం యోగి సహపంక్తిభోజనం చేసారు. లంచ్‌లో మంత్రులు పోలీసులు అధికారులు కూడా పాల్గొన్నారు. మహాకుంభ్‌లో పాల్గొన్న శానిటేషన్ హెల్త్‌వర్కర్లకు పదివేల బోనస్ ఇస్తున్నట్లు సిఎం యోగిప్రకటించారు. ఏప్రిల్ నెలనుంచి శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం 16వేలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తాత్కాలిక హెల్త్‌వర్కర్లకు నేరుగా నగదును బ్యాంకు ఖాతాలకు బదిలీచేయనున్నట్లు చెప్పారు. ఆ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా వసతి కల్పిస్తామన్నారు.

# అల్లూరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 88.04 శాతం

### తూర్పుపశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 73.03 శాతం:

పాడేరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న 11 మండలాల్లో గురువారం జరిగిన శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్నం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 88.04 శాతం మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా అలాగే తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో రంపచోడవరం,చింతూరు డివిజన్ పరిధిలో పట్టభద్రులు 73.03 శాతం మంది త ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.పాడేరు డివిజన్ 11 మండలాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండలాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. డివిజన్ లో మొత్తం 1488 ఉపాధ్యాయుల ఓటర్లు ఉండగా 1310 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారనీ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత తెలిపారు.తూర్పు,పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో చింతూరు డివిజన్ పరిదిలో 1560 పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఇందులో 1230 మంది పట్టభద్రుల ఓటర్లు త ఓటు హక్కును వినియోగించు కోగా 78.85 శాతం ఓటును వినియోగించుకోగా రంపచోడవరం డివిజన్ లో 3100 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 2407 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 77.42 శాతం మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సరళి ఈ విధంగా ఉంది.అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలంలో 394 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 350 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా అరకు లోయ మండలంలో 134 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 117 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా జి.మాడుగుల మండలంలో 48 మంది ఓటర్లు ఉండగా 47 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోగా హుకుంపేట మండలంలో 125 మంది ఓటర్లు ఉండగా 113మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.అలాగే డు%శీ%బ్రిగూడ మండలంలో 77 మంది ఓటర్లు ఉండగా 68 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోగా అనంతగిరి మండలంలో 62 మంది ఓటర్లు ఉండగా 56 మంది ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించు కున్నారు.అలాగే పెదబయలు మండలంలో 113 మందికి 97 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా ముంచంగిపుట్టు మండలంలో 63 మందికి 53 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా చింతపల్లి మండలంలో 188 మంది ఓటర్లు ఉండగా 160 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా జి. కె.వీధి మండలంలో 123 మంది ఓటర్లు ఉండగా 104 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.అలాగే కొయ్యూరు మండలంలో 161 మంది ఓటర్లు ఉండగా 142 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.

## పోలింగ్ సరళిని పరిశీలించిన వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం జరిగిన పోలింగ్ సరళిని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, టిడిపి సౌత్ ఇంచార్జ్ సుధాకర్, జనసేన పార్టీ సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, వివిధ ప్రాంతాల కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన గంటా

మధురవాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. అందులో భాగంగా చంద్రంపాలెం హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కూటమి బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా చంద్రంపాలెం, భీమిలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల వద్ద పార్టీ నాయకులతో కొంతసేపు మాట్లాడారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న పోలింగ్ బాక్సులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి పోలింగ్ బాక్సులు, సామాగ్రి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు చేరుకున్నాయి. బ్యాలెట్ యూనిట్లను అధికారులు దగ్గరుండి తీసుకురాగా స్థానిక అధికారులు పరిశీలించి స్వీకరించారు. ప్రక్రియను సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పర్యవేక్షించారు.

## విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం

### 13 పాఠశాలల్లో 8125 మందిలో స్ఫూర్తి నింపిన గీతం బృందం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

దేశం గర్వించ తగ్గ శాస్త్రవేత్తలు తయారు కావాలంటే విద్యార్థి దశలోనే అందుకు తగ్గ స్ఫూర్తి, ప్రేరణ అవసరమని భావించి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజి కమ్యూనికేషన్ (ఎన్‌సిఎస్‌టిసి) విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం పాఠశాల విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతోంది. గీతం తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులు చేతులు కలపడంతో "లెట్ అజ్ డు సైన్స్" పేరిట గత మూడు నెలలలో 13 ప్రభుత్వ పాఠశాలలలో 8125 మంది విద్యార్థులను ప్రభావితం చేసింది. ఫిబ్రవరి 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా దీనిపై ప్రత్యేక కథనం. విద్యార్థులలో నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలలలో ఆసక్తి కరంగా చేసి చూపించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం "లెట్ అజ్ డు సైన్స్" పేరిట ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. జిల్లా విద్యాశాఖతో కలిసి ఆనందపురం, నరవ, చంద్రంపాలెం, చింతల అగ్రహారం, పెందుర్తి, తగరపువలస, భీమిలి, మద్దిలపాలెం, కొమ్మాది, ఎన్ఎడి, కె.కోటపాడు, విజయనగరం తదితర ప్రాంతాలలో గల జిల్లా పరిషత్ మరియు ఇతర పాఠశాలలలో సైన్స్ కార్యక్రమాలను చేపట్టారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి 33 మంది, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 24 మంది, గాయత్రి విద్యా సంస్థ నుంచి ఒకరు మొత్తం 58 మంది పిజి మరియు యుజి విద్యార్థులను ఒక బృందంగా ఏర్పాటు చేశారు. భౌతిక రసాయన శాస్త్రాలతో పాటు కంప్యూటర్ సైన్స్, బయోటెక్నాలజి, ఫార్మసీ, సైకాలజి, నర్సింగ్, మైక్రోబయాలజి వంటి అంశాలలో ఆసక్తి కరమైన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల జాబితాను రూపొందించారు. ఈ బృందానికి గీతం భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ బి.స్పందన అమెతో పాటు గీతం ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలలకు చెందిన డాక్టర్ వి.వి.కె.లక్ష్మి, డాక్టర్ కె.నవీన్‌కుమార్, డాక్టర్ కె.ఆదర్శకుమార్, డాక్టర్ పి.కనకరాజు, సైన్స్ ఎడ్యుకేటర్స్ ఉదయ కాళేశ్వరరావు గుప్తా , బి.శ్రావణి నేతృత్వం వహించారు. పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర విశేషాలను వివరించడానికి, వారిలో ఆసక్తి పెంచడానికి పాఠ్యపుస్తకాలలోని అంశాలకు తగినట్లుగా చిన్న, చిన్న సైన్స్ ప్రయోగాల జాబితాను తయారు చేశారు. ఇళ్ళలో ఉపయోగించే మిక్సర్, వాషింగ్ మిషన్, ఫ్యాన్, హీటర్, క్యాలికులేటర్ ఎలా పనిచేస్తాయో వాటి వెనక ఉపయోగించే శాస్త్ర విజ్ఞానం వివరిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అలాగే నిత్య జీవతంలో రక్తం నమూనాలను పరిశీలించడం, వివిధ రకాల పరీక్షలు, వ్యాధి నిర్ధారణ వంటి అంశాలను తెలియజేశారు. వీటితో పాటు సూర్య గ్రహణం, చంద్రగ్రహణం ఏర్పడే విధానం వంటి అంశాలతో పాటు నూతన సంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్‌లు ఎగిరే సాంకేతికత, రోబోలు పనిచేసే తీరు వంటివి పాఠశాలలలో విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించడంలో విజయం సాధించారు. పాఠశాలల నుంచి వస్తున్న అనూహ్య స్పందన దృష్టిలో ఉంచికుని విద్యాశాఖ సహకారంతో మరికొన్ని పాఠశాలలకు వెళ్ళనున్నట్లు డాక్టర్ స్పందన తెలిపారు. అలాగే అధ్యాపకులకు ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించే ఉద్దేశ్యంలో ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం మరికొన్ని పాఠశాలలకు విస్తరించడానికి స్ఫూర్తిని ఇస్తోందని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి పేర్కొన్నారు.

## వైభవంగా గాయత్రి మహాయజ్ఞం

### -ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి
### -మాజీ ఉప రాష్ట్ర పతి ఎం వెంకయ్యనాయుడు

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు సూచించారు. జీవీఎంసీ 71వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో గాయత్రి చేతన కేంద్రం ఏర్పాటు చేసి దివ్య ప్రాణప్రతిష్ట,108 కుండీల గాయత్రి మహా యజ్ఞాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గాయత్రి చేతన కేంద్రీయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొని మాట్లాడుతూ సంపాదనలో ఎంతోకొంత సమాజ సేవకోసం బడుగు బలహీనవర్గాల కోసం ఉపయోగించాలని,పరిసర ప్రాంతాలు అభివృద్ధి కోసం, భక్తి శ్రద్ధలతో కృషి చేయాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు తో పాటు మనశాంతి వస్తుందని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు వెంకయ్య నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,టిఎస్ఎన్, టీబీకెకె అధినేత టి బలరామ కృష్ణ ,నాయకులు రాజన రామారావు, గాయత్రి చేతన కేంద్రీయ కమిటీ సభ్యులు,డాక్టర్ రాజు, వానపల్లి జగ్గారావు, టెడ్లపు సతీష్, లక్ష్మణరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నూకతాత పండుగ

### భారీగా తరలివచ్చిన భక్తులు.. !



నక్కపల్లి, (ప్రభాతవార్త)



మత్స్యకారుల కులదైవం నూక తాత పండగను అత్యంత వైభవంగా లక్షలాది మంది భక్తులు నడుమ గురువారం జరుపుకున్నారు. మహాశివరాత్రి రెండో రోజు మత్స్యకారులు నూకతాత పండుగను పూర్వీకుల నుంచి జరుపుకుంటూ వస్తారు. ఆ విధంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా రాజయ్యపేట శివారు బోయపాడు సముద్రతీరం వద్ద ప్రత్యేక పందిరి వేసి నూకతాత ప్రతిమలను అక్కడ ఉంచి అక్కడ స్నానం ఆచరించిన అనంతరం గ్రామంలోకి ఆ ప్రతిమలను పూజారి చేతులు పట్టుకొని వస్తారు ఆ వచ్చే క్రమంలో వేలాది మంది భక్తులు సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు నేలపై పడుకుంటారు నా పడుకున్న వారిపై నుంచి ప్రతిమలను పట్టుకున్న పూజారితో సైతం ఎవరైతే మట్టుకొని వెళ్తారో ఆ స్వామి వారు అనుకున్న కోరికలు తీరుస్తారని నమ్మకంతో రోడ్లపై సాగిల పడ్డారు. అనంతరం నూకతాత ప్రతిమలతో ఒకరు పైనుంచి ఒకరిని దాటుతూ ఈ పండగ సాగింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆ మేరకు మొక్కుబళ్లను చెల్లించారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐకే. కుమార స్వామి బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. భక్తులకు ఉచితంగా మజ్జిగ మంచినీళ్లు ప్రసాదాలు నిర్వాహకులు అందజేశారు. జిల్లాలోని మండలంలోని ఉన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు నూకతాతను దర్శించుకున్నారు.

# గీతంలో ఫ్రాన్స్ విద్యాలయాల సందడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

గీతం డీమ్డ్‌విశ్వవిద్యాలయంలో ఫ్రాన్స్ దేశానికి చెందిన విశ్వవిదాలయాలతో ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం తేది :27%-02-%2025న నిర్వహించారు. దాదాపు 16 ఫ్రాన్స్ విశ్వవిద్యాలయాల నుంచి అకడమిక్ ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. చూజ్ ఫ్రాన్స్ టూర్ పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల ప్రతినిధులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఉన్నత విద్యా రంగంలో ఫ్రాన్స్ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్, అవి నిర్వహిస్తున్న కోర్సులపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్ ప్రతినిధి బృందం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు వారుతో సమావేశం అయ్యారు. జిసిజిసి డైరక్టర్ వంశీకిరణ్, డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ బి.రవికాంత్ సంధానకర్తగా వ్యవహరించారు.

## గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కేరీర్ ఫెయిర్

### 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
### పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:

విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్ లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. 2024, 2025 ఏడాదుల్లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## దామా దంపతుల ఆధ్వర్యంలో శివయ్యకు ప్రత్యేక పూజలు

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :

మహా శివరాత్రి సందర్భంగా జీవీఎంసీ 86వ వార్డ్ మాతృశ్రీ నగర్ కాలనీ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకాలు,పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం వేద పండితులు,అర్చకులు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ పూజకార్యక్రమంలో దామాసుబ్బారావు దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దామాసుబ్బారావు మాట్లాడుతూ ప్రతీఏడాది మహాశివరాత్రి,కార్తీక మాసంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామనితెలిపారు. శివారాధనతో మనసు ప్రశాంతత,సంకల్ప సిద్ధిజరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాలనీలోని భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నిర్వహించారు

# చెత్త కుప్పలో పసికందు..!

### ఆశ్చర్యపోయిన గ్రామస్తులు.. - దర్యాప్తు చేస్తున్న పోలీసులు...

(నక్కపల్లి ,ప్రభాతవార్త )

మానవత్వం మంటగలిపే విధంగా ఒక ఘటన చోటుచేసుకుంది. రోజుల పసికందు చెత్తకుప్పలో కనిపించింది. సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఈ సంఘటన మండలంలోని చిన్నదొడ్డుగల్లు గ్రామ సమీపంలో ఎస్సీ కాలనీ దరిదాపులో లభ్యమయింది. వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీకి సమీపంలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మేకల కాపరి వస్తున్న సమయంలో చెత్తకుప్ప చుట్టూ కుక్కల చేరి హడావుడి చేస్తున్నాయి పరిస్థితిని గమనించాడు. ఆమేకల కాపరి ఆ కుక్కల్ని కొట్టి వెళ్లి చూసేసరికి ఆ చెత్తకుప్పలో పసికందు మట్టితో కప్పి ఉన్న విషయాన్ని గమనించాడు. ఆశ్చర్యానికి గురైన ఆయన గ్రామస్తులకు సమాచారం అందజేశాడు. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న సిఐ కె. కుమారస్వామి, ఎస్సై సన్నీ బాబు, తోపాటు స్థానిక ఏఎన్ఎం, వైద్యశాఖ అధికారులు చేరుకొని సంఘటన పరిస్థితుల్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ తొట్టిలో ఎందుకు ఈ పసికందుని పడేశారు. ఎవరికి సంబంధించింది ఏం జరిగింది అనే విషయంపై పూర్తిస్థాయిలో ఆరా తీస్తున్నారు. ఇది ఒక భాగమైతే ఈ బిడ్డ ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ లేక ఇతర ప్రాంతాలకు చెందిన బిడ్డను తీసుకువచ్చి ఇక్కడ పడేసారా..? అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయంపై సిఐ కె. కుమారస్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# పుణ్య స్నానాలతో కిటకిటలాడిన సముద్రతీరం

(7వ పేజీ నుంచి తరువాయి)



తరలివచ్చారు. ఒకవైపు కెరటాలు మరో వైపు జన సంద్రంతో సముద్ర తీరం కిటకిటలాడింది. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా స్థానాలు ఆచరించడానికి తరలి రావడంతో కోస్టల్ బ్యాటరీ, రామకృష్ణ బీచ్, పందురంగాపురం డౌన్. సబ్మెరైన్ ప్రాంతం, ఉడా పార్క్, అప్పుగర్, తెన్నేటి పార్క్, కైలాసగిరి సమీప ప్రాంతం జోడుగుల్ల ప్రాంతం, సాగర్ నగర్, రుషికొండ, భీమిలి, యారాడ గంగవరం తదితర సముద్ర తీర ప్రాంతంలు అన్నీ జన సందడితో కనిపించాయి. పోలీస్ సముద్ర రక్షణ దళం ఎక్కడికక్కడ ఎవ్వర్కినీ ప్రమాద భరిత సముద్ర ప్రాంతాలకి లో తు ప్రాంతాలకి వెళ్లకుండా అడ్డుకుని నిలువరించడంతో ఎలాంటి ప్రమాద సంఘటనలూ చోటు చేసుకొ కుండా ఊపిరి పీల్చుకునే లా చేసింది. వాహనాల రాక పూకలకూ ముందుగా నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ కి అనుమతించడంతో పూర్తి సాఫీ పరిస్థితి సంతరించుకుంది. శివరాత్రి జాగరణ ఉపవాస దీక్ష అనంతరం స్నానం తో పాటు మాఘ మాసం ఆఖరి సముద్ర స్నానం గా కూడా కలిసి రావడంతో భక్త జనం కుటుంబ సమేతంగా స్నానాల్లోనూ, ప్రత్యేక పూజల్లోనూ నిమగ్నం అవ్వడం కనిపించింది

# ప్రశాంతంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

(7వ పేజీ నుంచి తరువాయి)

రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఎప్పటికప్పుడు పోలింగ్ శాతం వివరాలను సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదించారు.

**జిల్లాలోని పరిస్థితిని సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం. నాయక్**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను, ఇతర పరిస్థితులను పరిశీలకులు ఎం.ఎం. నాయక్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ఏయూ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకొని జిల్లా, ఉత్తరాంధ్ర పరిధిలోని ఇతర జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ తీరును పర్యవేక్షించారు. రిటర్నింగ్, సహాయక అధికారులకు, ఆయా జిల్లాలో పరిధిలోని ఏఆర్వోలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

**ఉత్తరాంధ్ర పరిధిలో 92.40 శాతం - విశాఖ జిల్లాలో 87.34 శాతం**

ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.40 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా 5,529 ఓటర్లు కలిగిన విశాఖపట్టణం జిల్లాలో 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 87.34 శాతం ఓటింగ్ నమోదైంది. విజయనగరం జిల్లాలో 5,223 మంది ఓటర్లు ఉండగా 4,912 మంది ఓటేశారు. 94.05 శాతం పోలింగ్ నమోదయ్యింది. పార్వతీపురం జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదవ్వగా 2,333 ఓటర్లకు గాను 2,187 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 2,885 ఓట్లు ఉండగా 2,776 పోలయ్యాయి. 96.22 శాతం పోలింగ్ జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,488 మందికి గాను 1,310 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. 88.04 శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో 5,035 మంది ఓటర్లు ఉండగా 4,769 మంది ఓటేయ్యగా 94.72 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉత్తరాంధ్రలోని విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో 123 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. పోటీలో పది మంది ఉన్నారని, 22,493 మంది ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. గురువారం ఉదయం ఆంధ్రా యూనివర్శిటీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించామని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల పరిధిలో పోలింగ్ నెమ్మదిగా ప్రారంభమైనప్పటికీ క్రమేణా జోరందుకుందని వివరించారు. విశాఖపట్టణం జిల్లాలో సున్నితమైన కేంద్రాలు ఎక్కడా లేవని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా కలెక్టర్ చెప్పారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా తీర ప్రాంతాల్లో భద్రత చర్యలు..!



(7వ పేజీ నుంచి తరువాయి)

జరగకుండా పోలీసులు పూర్తిస్థాయి చర్యలు తీసుకున్నారు. భక్తులజి సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను స్వయముగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పరిశీలించారు. నగర పరిధిలో ప్రముఖ తీరప్రాంతాలైన ఆర్కే బీచ్, రుషికొండ , భీమిలి , యారాడ, అప్పికొండతో పాటుగా భక్తులు పుణ్య స్నానాల కొరకూ విచ్చేసే అన్ని సముద్ర తీర ప్రాంతాల వద్ద, ప్రముఖ దేవాలయాల వద్ద అవసరమైన అన్ని భద్రతా చర్యలనూ స్వయంగా ఆయా ప్రాంతాలను సందర్శించి, బందో బస్తు ఏర్పాట్లను సిపి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్టుల ద్వారా పోలీసు సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పలు ప్రాంతాలలో పుణ్య స్నానాలు ఆచరిస్తూ సముద్రంలోనికి ప్రమాదకర రీతిలో వెళ్లిపోయిన సుమారు ఆరుగురు భక్తులను గజ ఈతగాళ్ల సహాయంతో రక్షించడం జరిగింది.జనసంద్రంలో చిన్నారులు తప్పిపోకుండా అధునాతన సాంకేతికత అయిన రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్.ఎఫ్.ఐ.డి) ను వినియోగించి, చిన్నారులు తప్పిపోకుండా భరోసా ఇస్తూ సుమారు 10 మంది చిన్నారులను వారి తల్లి దండ్రులకు అప్పగించడం జరిగింది.అన్ని ముఖ్య తీరప్రాంతాల్లో డ్రోన్లను వినియోగిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ భక్తులు ఏటువంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షణ చేపట్టడం జరిగింది. సముద్ర తీర ప్రాంతాల వద్ద ముఖ్యంగా జన సందోహం అధికంగా ఉండే ఆర్కే బీచ్, అప్పికొండ బీచ్ ప్రాంతాల వద్ద తగు జాగ్రత్తలతో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా సముద్ర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం బీచ్ పెట్రోలింగ్ వాహనాలతో పెట్రోలింగ్ నిరంతరం చేయడం జరిగింది. రిప్ కరెంటు టెక్నాలజీ ద్వారా సముద్ర తరంగాలలో జరిగే అనూహ్య మార్పులు గమనిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రిప్ కరెంటు మానిటర్ చేస్తూ, ప్రజలను బీచ్ లోపలికి వెళ్లకుండా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ , నిరంతరం పరిశీలించడం జరిగింది. ప్రజలు సముద్ర కెరటాల బారిన పడకుండా జాగ్రత్తగా పుణ్య స్నానాలు చేయాలని చెప్తూ ప్రజలను ఎప్పటికప్పుడు సౌండ్ సిస్టం తో అప్రమత్తం చేసారు.

## పవన్ కళ్యాణ్ మీద నోరు పారేసుకోవద్దు!


(7వ పేజీ నుంచి తరువాయి)

రాలేదని, పార్టీని ఎలా నడపాలో కూడా తెలియని దుస్థితిలో ఆయన ఉన్నాడని విజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి పదవి కానీ, ప్రతిపక్ష నేత పదవి కానీ ఉంటేనే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వైఖరిని చూసి జనం అసహ్యించుకుంటున్నారని అన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి తగిన బలం లేక ప్రతిపక్షం హోదా లభించలేదన్న విషయం జగన్ పార్టీ గుర్తించాలని ఆయన హితవుపలికారు.జనసేన పార్టీ పరిణతి చెందిన వ్యక్తులతో కూడుకున్న పార్టీ..సబ్జెక్ట్ మాట్లాడానికి రండి, ఎంతైనా చర్చిస్తామని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

**ఇది జగన్ ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వం.**

చట్టపరంగానే పాలన ఉంటుంది తప్ప, కక్షసాధింపులు వుండవు అని ఆయన చెప్పారు. జనసైనికులను పిల్లసైనికులు అన్నారు. వీరుకొట్టిన దెబ్బ ఎలా వుందో చూశారు కదా....దువ్వాడ.. ఇక తగ్గించుకో.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఊరుకోదు. ఓరల్ డయేరియాకు మందులు వేసుకుని ఇంట్లో కూర్చో.. లేకపోతే రీల్స్ చేసుకో.. అంతే తప్ప ప్రజల మనిషి పవన్ కళ్యాణ్ పై విమర్శలకు సాహసించవద్దని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ బిశెట్టి వసంత లక్ష్మి, పసుపులేటి ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది




జగదాంబ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ముస్లిం సోదరులకు ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో పవిత్రమని దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్,సీతమ్మ రాజు సుధాకర్ అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకొని జగదాంబ జంక్షన్, మహారాణిపేట మక్కా మసీద్ సమీపంలోని హైదరాబాద్ హలీం సెంటర్ ను ఆయన చేతుల మీదుగా గురువారం సాయంత్రం ప్రారంభించారు. రంజాన్ మాసం ఉపవాస దీక్ష అనంతరం ముస్లిములు స్వీకరించే హలీం సెంటర్ ను ప్రతి ఏటా నిర్వహించడం మంచి సాంప్రదాయమని, అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రములో వైసీపీ స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఐ ఎం ఫరూఖీ, విశాఖపట్నం శరత్, కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్ , కైలాసపురం మసీదు అధ్యక్షుడు మున్నీరు ఖాన్,35వ వార్డ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, టీడీపీ నాయకులు బత్తిన నవీన్ జాఫరుల్లా, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, టిడిపి నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## దామా దంపతుల ఆధ్వర్యంలో శివయ్యకు ప్రత్యేక పూజలు

6 లో



## వైభవంగా గాయత్రి మహా యజ్ఞం

ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి

-మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు

6 లో




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025


### ప్రశాంతంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

# ఎన్నికల పోలింగ్

**విశాఖ జిల్లాలో 87.34 శాతం,**
**ఉత్తరాంధ్రలో 92.40 శాతం ఓటింగ్ నమోదు**
**ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. గురువారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.00 గంటల వరకు జరిగింది. ఉదయం నుంచే అన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని కేంద్రాల వద్దా పటిష్ట ఏర్పాట్లు చేసింది. విశాఖపట్టణం జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,529 ఓటర్లు ఉండగా సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో 87.34 శాతం ఓటింగ్ జరిగింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల్లో 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటేశారు. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 92.40 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, విశాఖపట్టణం జిల్లాలో జరిగే ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే డాబాగార్డెన్స్ పరిధిలోని ప్రేమ హైస్కూల్, ఏయూ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా

తరువాయి 6లో..

### పవన్ కళ్యాణ్ మీద

# నోరు పారేసుకోవద్దు!

- విలువలు లేని రాజకీయాలు మీవి
- విలువలకే విలువనిచ్చే వ్యక్తి పవన్ కళ్యాణ్
- ప్రశ్నించాల్సిన మీరు పారిపోయారు
- అధికారంలో ఉన్న మమ్మల్ని ప్రశ్నించమనడం ఏమిటి?
- ఓరల్ డయేరియా బాధపడుతున్న నువ్వు మాట్లాడటం తగ్గించుకో
- దువ్వాడకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కౌంటర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాత్ వార్త: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా మౌనంగా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆరోపించడాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తీవ్రంగా పరిగణించారు. గురువారం ఆయన ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ మీద తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 11 సీట్లతో అసెంబ్లీకి రాలేక జగన్ అండ్ కో ముఖం చాటేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష హోదా కోసం పట్టు పట్టడమే తప్ప, ప్రజా సమస్యల గురించి ప్రశ్నించాలన్న ఆలోచన మీ అధినేతకు కానీ, మీకు కానీ లేదని ఆయన విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న మీరు ప్రశ్నించాల్సింది పోయి.. అధికారంలో ఉన్న మమ్మల్ని ప్రశ్నించమనడం మీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని విజయ్ కుమార్ విమర్శించారు. రాజకీయమంటే డబ్బులు సంపాదించడమే.. ప్రజల కోసం పనిచేయాలని ఆలోచన నీకు ఎప్పుడూ రాలేదని, ఓరల్ డయేరియాతో బాధపడుతున్న నీకు పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి లేదని అన్నారు. అధికారంలో ఉన్న మేము ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తుంటే.. దానిని అడ్డుకునే ప్రయత్నం మీరు చేస్తున్నారని విజయకుమార్ వ్యాఖ్యానించారు. రాజకీయంగా నువ్వు కానీ, రోజా కానీ ఎదగలేరు. మీరు కూటమి ప్రభుత్వం మీద వ్యాఖ్యలు చేయడానికి ఏమాత్రం సరిపోరని ఆయన అన్నారు. తమకు 40 శాతం ఓట్లు వచ్చాయి అని డప్పు కొట్టుకుంటున్న జగన్ ఆ ఓటర్ల కోసం సభలోకి వచ్చి ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవానికి కూడా మీ అధినేత

తరువాయి 6లో..



## గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కేరీర్ ఫెయిర్

10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు

పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

.. వార్త 6లో

## పుణ్య స్నానాలతో కిటకిటలాడిన సముద్రతీరం

భారీగా తరలివచ్చిన భక్తజనం



**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:**

శివరాత్రి పర్వదినాన జాగరణ చేసిన భక్తులంతా పుణ్యస్నానాల కోసం విశాఖ సముద్ర తీరానికి గురువారం

తరువాయి 6లో..



## స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న పోలింగ్ బాక్సులు

- వార్త 6లో..



## విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం

13 పాఠశాలల్లో 8125 మందిలో స్ఫూర్తి నింపిన గీతం బృందం

- వార్త 6లో..



## గీతంలో ఫ్రాన్స్ విద్యాలయాల సందడి

- వార్త 6లో..

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### జిల్లా వ్యాప్తంగా 96 శాతం పోలింగ్

**అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. జిల్లాలో చీడికాడ, రోలుగుంట, మాకవరపాలెం, ఎస్. రాయవరం మండలాల్లో శత శాతం పోలింగ్ జరగడం విశేషం. అత్యల్పంగా మునగపాక మండలంలో 91 శాతం నమోదు అయింది. జిల్లాలో 24 మండలాల్లో నమోదు అయిన పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. చీడికాడ 100 శాతం, దేవరాపల్లి (98.41), వి. మాడుగుల (96.36), గొలుగొండ (95.12), రోలుగుంట (100), రావికమతం (98.08), బుచ్చెయ్యపేట (97.06), చోడవరం (96.73), కె. కోటపాడు (95.35), నర్సీపట్నం (95.20), నాతవరం (97.18), కోటవురట్ల (96.30), మాకవరపాలెం (100), ఎలమంచిలి (93.30), నక్కపల్లి (98.08), పాయకరావుపేట (95.29), ఎస్. రాయవరం (100), కశింకోట (98.81), అనకాపల్లి (95.36), మునగపాక (91.11), అచ్యుతాపురం (97.26), రాంబిల్లి (96.15), సబ్బవరం (98.94), పరవాడ (95.24) శాతం నమోదు అయ్యాయి.



## అల్లూరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 88.04

తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 73.03 శాతం

6 లో

## అంగరంగ వైభవంగా నూకతాత పండుగ ...

భారీగా తరలివచ్చిన భక్తులు.. !



6 లో



## చెత్త కుప్పలో పసికందు..!

ఆశ్చర్యపోయిన గ్రామస్తులు..

దర్యాప్తు చేస్తున్న పోలీసులు...

6 లో..



## పోలింగ్ సరళిని పరిశీలించిన వంశీకృష్ణ శ్రీనివాస్

- మిగతా 6 లో..



## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన గంటా

- మిగతా 6 లో..

### మహాశివరాత్రి సందర్భంగా తీర ప్రాంతాల్లో

# భద్రత చర్యలు..!

- భద్రత చర్యలను పరిశీలించిన సిపి
- ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు
- ఆరుగురిని కాపాడిన గజ ఈతగాళ్ళు
- తప్పిపోయిన పదిమంది చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగింత





**విశాఖ క్రైం: ఫిబ్రవరి27 ప్రభాత వార్త**

మహా శివ రాత్రి సందర్భంగా విశాఖలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు. తీర ప్రాంతాలకు పుణ్య స్నానాలా కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చర్యలు చేపట్టారు. గురువారం కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి బీచ్ వరకు లక్షలాది మంది శివరాత్రి సందర్భంగా సమగ్ర స్నానాల కోసం త్వరలో వచ్చారు.
ఈ సందర్భంగా తీర ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు

తరువాయి 6లో..



## 5 వేల మందికి ప్రసాదం వితరణ

**విశాఖపట్నం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

మహా శివరాత్రి సందర్భంగా వాల్తేర్ డిపో డౌన్ సముద్ర తీర ప్రాంతంలో 20 వ వార్డు అధ్యక్షులు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో శివలింగ రూపం, ప్రసాద వితరణ కార్యక్రమం 5000 మంది భక్తులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైసింగ్ సెక్రెటరీ చోడే వెంకట పట్టాభిరాం చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కాళ్ళ శంకర్, పీతల అమరేంద్ర, మరడ సీతన్న, పి. వాసు, కనక, గోవింద్, సురేష్, కంబాపు శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 21న విడుదల కానున్న పెళ్ళికాని ప్రసాద్

**రచయితగా మాధవధార ప్రాంతానికి చెందిన ఎండా నీల లోహిత్**



మాధవధార :ఫిబ్రవరి 27, ప్రభాత వార్త

సప్తగిరి హీరోగా,ప్రియాంకా శర్మ హీరోయిన్ గా శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పై నటించిన పెళ్ళికాని ప్రసాద్ సినిమా మార్చి 21 న విడుదల అవుతుంది.ఈ చిత్రం పూర్తి హాస్య భరితంగా ఉండనుందని సినిమా కథ రచయిత ఎండా నీల లోహిత్ తెలిపారు.అయితే రచయిత ఎండా నీల లోహిత్ విశాఖ జిల్లా మాధవధార గ్రామానికి చెందిన వ్యక్తిగా,ఎన్నో సినిమాలకు రచనా సహకారం అందించిన అనుభవం ఉంది.ఈ సినిమా ద్వారా ప్రేక్షకులను రెండుగంటల పాటు నవ్వుల జల్లు కురిపించాడానికి హాస్య సన్నివేశాలను రూపొందించడం జరిగిందని,పెళ్లి కాని ప్రసాద్ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ నవ్వుల విందు ఆరగించిన అనుభూతి పొందుతారని నీల లోహిత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపి దర్శకుడిగా, వై. బాబు,భాను ప్రకాష్ గౌడ్,ముక్క వేంకటేశ్వర గౌడ్ వైభవ రెడ్డి ముత్యాల నిర్మించారని తెలిపారు. రచయితగా నీల లోహిత్,అఖిల్ వర్మ తో కలిసి కథ స్క్రీన్ ప్లే అందించారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఆనందపురంలోని 122 బూత్ లో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆనందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 122వ నంబర్ పోలింగ్ బూత్ ని ఏర్పాటు చేశారు. ఇక్కడ 44 మంది ఓటర్లు ఉండగా 43 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా 44 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్ నిర్వహణకు సుమారు 20 మంది సిబ్బంది విధులను నిర్వహించడం విశేషం.



### పోలింగ్ సరళిని పరిశీలించిన గంటా రవితేజ

భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ ఆనందపురం పోలింగ్ బూత్ పోలింగ్ సరళిని పరిశీలించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న పాకలపాటి రఘువర్మ కు కూటమి ప్రభుత్వం మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఓటింగ్ కోసం వచ్చిన ఉపాధ్యాయులను రఘువర్మకు ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బి ఆర్ బి నాయుడు, తాట్రాజు అప్పారావు, మీసాల సత్యనారాయణ, పాండ్రంకి అప్పలరాజు, మహంతి శివాజీ, కొట్యాడ రెడ్డి బాబు, లొడగల వెంకటరమణ, బమ్మిడి తారక్, యర్ర రాజు, శినగం వైకుంఠం, కిలాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు..విరివిగా అన్న దానాలు





ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు గురువారం భక్తులు తాకిడితో కిటకిటలాడాయి. శివనామ స్మరణతో మారుమోగాయి. బుధవారం రాత్రి జాగారం చేసిన భక్తులు గురువారం తెల్లవారు జామున శివాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో పురాతనమైన గుడిలోవలోని నారాయణేశ్వర ఆలయానికి వందలాది మంది భక్తులు చేరుకొని అక్కడ గల ఆకాశ గంగలో స్నానాలు చేశారు. అలాగే బోని, పొడుగుపాలెం, పాలవలస, నంది చింతల, గిడిజాల తదితర గ్రామాలలో గల పురాతన శివాలయాలను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

### విస్తృతంగా అన్నదాన కార్యక్రమాలు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. పొడుగు పాలెం, బోని, పాలవలస, ముకుందపురం తదితర గ్రామాల్లో గల శివాలయాల వద్ద విశేషంగా పూజల నిర్వహించిన భక్తులు అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. వందలాది మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామివారికి పూజలు చేశారు.



## ద్విచక్ర వాహనదారులకు,వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ ధారణ తప్పనిసరి



మాధవధార :ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

సుప్రీం కోర్టు కమీటి ఆఫ్ రోడ్డు సేఫ్టీ మరియు ప్రభుత్వ అదేశాలు మేరకు హెల్మెట్ నిభందన కఠిన%శీ%గా అమలు చేయబడునని ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు.ద్విచక్ర వాహనదారుడు మరియు వెనక కూర్చున్న వ్యక్తి హెల్మెట్ ధారణ పూర్తీ స్థాయి లో అమలుచేయబడతాయన్నారు.హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడపడం ప్రాణాంతకం అని,ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తిగానీ మరియు వెనుక కూర్చున్న వ్యక్తిగానీ,ఇద్దరిలో ఏ ఒక్కరు హెల్మెట్ ధరించకపోయినా జరిమానా విధించబడునన్నారు.లైసెన్సులేని వ్యక్తికీ ద్విచక్ర వాహనము నడపడం చట్టరీత్య నేరమన్నారు.హెల్మెట్ ధరించకుండా నడిపినట్లయితే డ్రైవింగ్ లైసెన్సు 3 నెలలు సస్పెండ్ చేసి జరిమానా విధించడం జరుగుతుందని,సస్పెండ్ అయిన సమయంలో వాహనము నడిపితే మోటార్ వాహనముల చట్ట ప్రకారం చర్య తీసుకోబడునన్నారావ్. ప్రజలు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా మరియు సస్పెండ్ అయిన సమయంలో వాహనము నడుపరాదన్నారు.ఈ నిబంధన పూర్తిగా అమలు జరిగే వరుకు ప్రత్యేక తనిఖీలు కోనసాగుతాయన్నారు.

## పద్మనాభంలో శతశాతం ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్.




పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పద్మనాభం గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్ కేంద్రంలో శత శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలం మొత్తం 85 ఓట్లుకు గాను 84 ఓట్లు పొలయ్యాయని చెప్పారు. ఉదయం నుండి సాయంత్రం మూడు గంటల వరకు పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖాబ్రత బాగ్జి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓట్లు శాతాన్ని పరిశీలించారు. అలాగే టీడీపీ మద్దతు దారుడు ఎం.ఎల్.సి.అభ్యర్థి పాకలపాటి రఘువర్మ శిబిరాన్ని టీడీపీ నాయకుడు గంటా రవితేజ సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రమణ, నాయకులు లక్ష్మీనాయుడు, దామోదరరావు, సత్యన్నారాయణ,లీలావతి, గంగరాజు, పి.రమణ,అప్పలనాయుడు,శ్రీను, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు.





పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మహాశివరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం మండలంలో పలు గ్రామాలలో శివాలయ ప్రాంగణంలలో ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పద్మనాభం నారాయణేశ్వ రాలయంలో ఎంపీపీ కె.రాంబాబు ఈ అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. అలాగే విలాసఖానపాలెం, గందవరం, పొట్నూరు, తునివలస, అనంతవరం, రెడ్డిపల్లి గ్రామాలలో ఉన్న శివాలయాల ప్రాంగణాలలో బారీ అన్నాదానాలు జరగగా మద్దిగ్రామంలో రామాలయం, సాదువుల మఠంలో అన్నాదానా కార్యక్రమాలు జరిగాయి. అయితే రెండవ రోజు కూడా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## "పోసాని" అక్రమ అరెస్ట్ కక్ష సాధింపు చర్య

**-రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు డా. జాన్ వెస్లీ**

జగదాంబ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సినీ నటుడు ఏపీఎఫ్డిసి మాజీ అధ్యక్షుడు పోసాని కృష్ణ మురళిని హైదరాబాదులో అనైతికంగా ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తప్పుడు తారీకుతో అక్రమంగా అరెస్టు చేయడం చూస్తుంటే ఈ ప్రభుత్వ కక్షసాదింపుల అరెస్టుల పర్వం పతాక స్థాయికి చేరుకున్నదని రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు డా. బొల్లవరపు జాన్ వెస్లీ పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయరని ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. భారతదేశానికి వెన్నెముక అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి లోకేష్ మానస పుత్రిక అయిన రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తునారని విమర్శించారు.

## 28 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం :ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

సీతమ్మధార గురువాయురప్పన్ శ్రీకృష్ణ మందిరంలో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారధ్యంలో ఫిబ్రవరి 28వ తేదీ మరియు మార్చి 1వ తేదీల్లో విశ్వశ్రేయస్సును ఆకాంక్షిస్తూ 4వ సారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ తెలిపారు . ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు శృతిలయ బృందం మరియు వివిధ సంస్థలతో భక్తి గీతాలు , అన్నమాచార్యసంకీర్తనలు , కూచిపూడి నృత్యములు , మహిళలచే సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామం పారాయణం , కుంకుమార్చనలు దివ్య మంగళహారతి మంత్రపుష్పం సమర్పించడం జరుగుతుందన్నారు . తదుపరి మార్చి 1వ తేదీన ఉదయం 10 గంటలకు స్వామి వారి తిరువీధి మహోత్సవం ( పల్లకి సేవ ) సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు శ్రీ వైఖాన ఆగమ సాంప్రదాయంలో పాణంగిపల్లి శ్రీరంగనాథ ఆచార్య స్వామి వారి బృందం చే మంగళధ్వని , అన్నమాచార్య సంకీర్తన , సుమధుర ఘట్టాలతో కూడిన వ్యాఖ్యానంతో శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . కళ్యాణోత్సవానికి నగరానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు . భక్తులు యావన్మంది రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కళ్యాణోత్సవాలలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించి తరించమని కోరుచున్నాము .

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**నగర మేయర్ హరి వెంకట కుమారి**



జగదాంబ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారము ద్వారాకా నగర్ పౌర గ్రంధాలయము హాలు లో వైజాగ్ ఎన్ జి.ఓ.ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ ఎన్ జి.ఓ.నరవ ప్రకాశ రావు అధ్యక్షత వహించారు నగర మేయర్ హరి వెంకట కుమారి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విశాఖ లో గల స్వంచ్ఛంద సంస్థలు కోవిడ్ కాలంలోను తరువాత అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.ప్లాస్టిక్ వాడకం నిర్మూలనలోను మొక్కలు నాటడం లోను పేదరిక నిర్మూలన కార్యక్రమంలోను స్వచ్ఛంద సంస్థలు జి.వి.ఎం.సి.తో కలసి పని చేయడం అభినంద నీయమని అన్నారు. త్వరలో వారితో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు రూపకల్పన చేస్తామని నగర అభివృద్ధి కార్యక్రమమలలో వారిని భాగస్వాములను చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించ్చారు. విశాలాక్షి ప్రగ్నాన్ కుమార్. డేవిడ్ రాజు నరవ ప్రకాశ రావు ఆచార్య వి.బాల మోహన్ దాస్ నగర మేయర్ ను సత్కరించారు..ఈ కార్యక్రమంలో దాత్రి సంస్థ అధినేత విశాలాక్షి డేవిడ్ రాజు, ప్రజ్ఞాన కుమార్, వాసు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



ఎలమంచిలి ,ఫిబ్రవరి 27 ,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ నాయకులతో ఓటింగ్ సరళని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు కూటమి నాయకులు జనసేన, టిడిపి, నాయకులు పాల్గొన్నారు.

## పుణ్య స్నానాల భక్తులకు ప్రసాదాల పంపిణీ

**29వ వార్డు జన సేన నేత మాన్యాల శ్రీనివాస్ గారు దంపతుల ఆధ్వర్యంలో..**



విశాఖపట్నం :ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

శివరాత్రి జాగారం అనంతరం సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులకు జీవీఎంసీ 29వ వార్డు జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం సుమారు 5వేల మందికి ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజక వర్గ జనసేన పీవోసీ శివప్రసాద్ రెడ్డి గారు , మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ గారు , టీడీపీ వార్డు ప్రెసిడెంట్ ఉరికిటి గణేష్ గారు , బీజేపీ వార్డు ప్రెసిడెంట్ డి. శేఖర్ గారు, రంధి గోపి గారు తదితరుల చేతులు మీదుగా ఈ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ పార్వతీ పరమేశ్వరుల ప్రసాదం పంపిణీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, ఆ పరమ శివుని ఆశీస్సులు భక్తులు, 29వ వార్డు ప్రజలుపైనా ఉండాలని కోరుకున్నానన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కార్యకర్తలు పెందుర్తి గిరిబాబు, పల్లా అశోక్, ఇల్లపు శ్రీనివాసరావు, సారిపిల్లి శ్రీనివాస్, కొర్రాయి రమణమ్మ, నడుపూరి అప్పలరాజు, పెసల శివ, అంగటి సురేష్, చెన్నా ప్రవీణ్, కాకర రాజేష్, బీజేపీ శంకర్, అద్దేపల్లి రాము, వంగా కొండబాబు, టైలర్ సతీష్, కాసారపు శివ, పీతల కనక భవాని, శేఖర్, సాయి , పీతల శేఖర్, డొక్కరి శ్రీను, పీతల చిన్నా, డొక్కరి పోలి, మొలబాని శ్రీను, పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పరిశీలించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కసింకోట, బజార్ వీధి, ఎం.పీ.పీ స్కూల్ నెం.2లో ఉన్న 104వ పోలింగ్ కేంద్రాన్ని, అనకాపల్లి, జీ.వీ.ఎం.సీ (మెయిన్ స్కూల్) రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి.విజయ్ కుమార్, కసింకోట ఎస్సై మనోజ్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన ప్రగడ నాగేశ్వరరావు..



ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులతో రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు వారితో ఎన్నికల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, కొలుకులూరు విజయబాబు, కొటారు సాంబ, కరణం రవికుమార్, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్..



ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యా య ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఫలితమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను గురించి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, పట్టణ ఎస్సై సావిత్రి, ఏఎస్ఐ నాయుడుబాబు, రూరల్ ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటరాయుల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

### వారి వద్ద నుండి రూ.27, 770 నగదు స్వాధీనం..

ఎలమంచిలి, ఫిబ్రవరి 27 ,ప్రభాతవార్త

రూరల్ స్టేషన్ పరిధిలో మండలంలోని అగ్రహారం సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.27,770 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 31 మందిలో 23 మందికి జరిమానా.. 8 మందికి రిమాండ్

ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పట్టణములోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, ట్రాఫిక్ పోలీసుల అదుపులో మొత్తం డ్రంకన్ డ్రైవ్‌లో 31 మందిని అదుపులోకి తీసుకోగా వారిని గురువారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిలో 23 మందికి 10000 చొప్పున రెండు లక్షల 30000 జరిమానా విధించారని. మిగిలిన 8 మందికి నాలుగు రోజులు పాటు రిమాండ్ విధించారని రూరల్ ఎస్సై ఉపేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మద్యం సేవించి నడపరాదని సూచించారు.

## వైద్య శిబిరం ఏర్పాటు



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని జి.జగన్నాధపురం గ్రామంలో గుడి చర్ల పిహెచ్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఆయన తడి పొడి చెత్త వేరు చేసే విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు ఇన్చార్జి ఈవో పీఆర్డి మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో సముద్ర స్నానాలు ఆచరించిన భక్తులు



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి జాగారం చేసిన భక్తులు మండలంలోని బోయపాడు సముద్రతీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు సముద్ర తీరం చుట్టుపక్కల ప్రాంతాలతో వచ్చిన భక్తులతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచే సముద్రతీరానికి చేరుకొని పుణ్యస్నాన ఆచరించి పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సముద్ర స్నానాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీఐకే. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు సిబ్బంది పెద్ద ఎత్తున పర్యవేక్షించారు.

## గంజాయి కేసులో ముద్దాయికి 10 ఏళ్ళు జైలు

### లక్ష రూపాయలు జరిమానా -డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు



గొలుగొండ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

2014లో నమోదైన గంజాయి కేసులో ముద్దాయికి 10 ఏళ్ల జైలు లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ సెషన్స్ కోర్టు తీర్పు వెలువడించిందని నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాస రావు తెలిపారు. గొలుగొండ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2014లో ట్రాక్టర్ పై తరలిస్తున్న గంజాయిని పట్టుకొని అప్పటి ఎస్సై జోగారావు గంచి సత్తిబాబుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు పై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి అనంతరం సాక్షాలను కోర్టులో హాజరు పరచగా తీర్పు వెలవడి వెలువడించిందన్నారు. చీడిగుమ్మల పంచాయతీ పోలవరం గ్రామానికి చెందిన గంజి సత్తిబాబుకు 10 ఏళ్ల జైలు కఠిన కారాగార శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలను రవాణా చేసిన ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని కోర్టు రుజువు చేసిందన్నారు. మైదాన ప్రాంతాల్లో గంజాయి కేసులో పట్టుబడి గొలుగొండ స్టేషన్ పరిధిలో మొట్టమొదటిసారిగా ముద్దాయికి శిక్ష పడటం ఇదే ప్రథమం అన్నారు. యువత భవిష్యత్తును అక్రమార్గాలకు తాకట్టు పెట్టి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడవద్దు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్న సిఐ రేవతమ్మను, ఎస్ఐ పి నారాయణరావును ప్రత్యేకంగా అభినందించారని అన్నారు.

## నూకతాతకు మొక్కుబడులను చెల్లించిన రాష్ట్ర హొంమంత్రి అనిత



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మత్స్యకారుల కులదైవం నూకతాత పండగ సందర్భంగా రాష్ట్ర హొం మంత్రి వంగలపూడి అనిత గురువారం దర్శించుకున్నారు. గ్రామానికి వచ్చిన ఆమెకు టిడిపి నాయకులు పిక్కి శ్రీనివాసరావు, సత్తయ్య గంగరాజు, కోదండరావ్, శివాజీ, రాము, సిరిపల్లి అప్పలరాజు, రాంబాబు, మడత రాంబాబు, తదితరులు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూకతాతకు ప్రత్యేక పూజలు చేసి ఆయన ప్రతిమలకు నమస్కారం చేశారు. దేవత మూర్తులు ఆశీస్సులు పొందరు ఆమెతోపాటు నూకతాతను దర్శించుకున్న వారిలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి లతోపాటు పలువురు దర్శించుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి ఎలమంచిలి టౌన్ 4వ ఫీడర్ సంబంధించి టౌన్ కి కొత్త ఫీడర్ కొరకు లైన్ లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలో మిలిటరీ కాలనీ, కొత్తపేట, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మెయిన్ రోడ్, ద్వారకా నగర్, నెహ్రూ నగర్, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం,ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కసింకోటలో 100 శాతం పోలింగ్



కసంకోట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గురువారం కసింకోటలో నెంబర్ 2 పాఠశాలలో జరిగిన ఎన్నికల పోలింగ్ శాతశాతం జరిగింది. కసం కోట ఎన్నికల కేంద్రంలో 83 ఓట్లు ఉండగా 83 మంది ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బీమరశెట్టి రాంకీ, తెలు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఉగ్గిన రమణ మూర్తి, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కాంగ్రేగుల సతీష్, ఎస్కే బాబా, బలిజ ముసలి నాయుడు, జనపరెడ్డి నూకినాయుడు, మజ్జి నిరంజన్ కుమార్, సీరం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయ సంఘ నేతలు తదితరులు ఎన్నికల తీరును పరిశీలించారు. కసింకోట ఎస్సై కె.మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## హర హర మహాదేవ శంభో శంకర... భారీ బందోబస్తు నడుమ ఏర్పాట్లు



గొలుగొండ,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ధారమఠంకు రెండవ రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలు, కార్లులో కూడా భారీగా తరలి వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామి దర్శనాల కోసం క్యూలు కట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రెండవ రోజు భక్తులకు అన్నప్రసాదాన్ని పైల ప్రసాద్ భారీగా ఏర్పాటు చేశారు. ఐదువేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. నర్సీ పట్నం రూరల్ సీఐ రేవతమ్మ పర్యవేక్షణలో ఎస్సై పి.రామారావుతోపాటు నాతవరం, మాకవరపాలెం ఎస్సైలు 62 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తీర్థాలలో పిల్లలు ఆట వస్తువులు పెద్దలు పప్పు మిఠాయిలు కొనుగోలు చేశారు. సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం అల్పాహారం తోపాటు మజ్జిగను కూడా సరఫరా చేశారు.

## నేడు మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

కసింకోట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కశింకోట మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11కెవి నరసింగపల్లి సబ్‌స్టేషన్ మరమ్మత్తుల పనుల కారణంగా 28న శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, గొల్లగుంట, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ గురువారం తెలిపారు. ఆయా గ్రామాలలో గల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చికెన్, ఎగ్ మేళా భారీగా ఎగబడిన జనం



మాకవరపాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మాకవరపాలెంలో నిర్వహించిన చికెన్, ఎగ్ మేళా కార్యక్రమానికి ప్రజలు నుంచి విశేషమైన స్పందన వచ్చింది. ఈ మేరకు గురువారం మాకవరపాలెంలో చికెన్ వ్యాపారి గోపీ ఆధ్వర్యంలో చికెన్, ఎగ్ మేళా జరిగింది. ఇటీవల చికెన్, ఎగ్ తినడం వలన వైరస్ వ్యాప్తి చెందుతుందని వచ్చిన ఉదంతు వలన చికెన్ వ్యాపారస్తు తీవ్రంగా నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. దేనిపై ప్రజల్లో అపోహలు తొలగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు గోపీ తెలిపారు.మాకవరపాలెంలో చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపించింది. మేళాలో చికెన్ కర్రీ, చికెన్ ఫ్రైయ్, భాయిల్ ఎగ్ అధిక మొత్తంలో తయారు చేయిచ్చారు. ఉచిత మెగా చికెన్ మేళాకు జనం అధిక సంఖ్యలో బారులు తీరారు. సాయంత్రం 4గంటలకు ప్రారంబమైన చికెన్ మేళా 8గంటల వరకు సాగింది. మేళాలో సుమారు 5నుంచి 6వందల మంది ప్రజలు పాల్గొని,చికెన్ రుచులు ఆనందంగా ఆరగించినట్లు నిర్వాహకులు గోపీ అతని సోదరులు తెలిపారు. మాకవరపాలెంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం వలన ప్రజల్లో అపోహలు పోవడానికి అవకాశం ఉంటుందని గోపీ తెలిపారు. కార్యక్రమంలో గోపీ సోదరుడు గణేష్ చికెన్ సెంటర్ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతురాజు బాబు పండగ మహొత్సవం



కసింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని తీడ గ్రామంలో గురువారం శ్రీ పోతురాజు బాబు పండగ మహొత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతు రాజు బాబు ఆలయంలో గురువారం ఉదయం నుండి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహిం చారు. స్వామివారి ఆలయం వద్ద సాయంత్రం గుర్రపు పటాలు ఊరేగింపు జరిపారు. అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పండుగ మహొత్సవాన్ని జయ ప్రదం చేశారు. రాత్రికి గ్రామంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరికి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన రాష్ట్ర హొంమంత్రి అనిత



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సరళిని రాష్ట్ర హొం మంత్రి వంగలపూడి అనిత గురువారం పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలించారు. ఏపీటీఎఫ్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్సీ జనసేన, టిడిపి మద్దతు బరిలో ఉన్న పాకలపాటి రఘువర్మకు మద్దతుగా హొం మంత్రి వంగలపూడి అనిత ఉపాధ్యాయులను కలుసుకునేందుకు ఇక్కడికి వచ్చారు. పోలీస్ కేంద్రాల వద్ద నిబంధనలకు లోబడి ఏర్పాటు చేసిన శిబిరాల వద్దకు చేరుకొని ఓటింగ్ సరలని ఆయా పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను లతోపాటు కూటమి నాయకులను అడిగి తెలుసుకున్నారు. నూటికి నూరు శాతం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం, కోట ఊరట్ల మండలాల్లో పోలింగ్ జరగాలని నాయకులకు సూచించారు. ఆమెతోపాటు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఈతలపాక సుజాత, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గెడ్డం బుజ్జి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

### 93.30% పోలింగ్ శాతం నమోదు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల కేంద్రం ఏర్పాటు చేశారు. 100వ పోలింగ్ బూత్ ఆవరణలో మొత్తం 179 ఓటర్లకు గాను 167 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని ఎన్నికల అధికారి తెలిపారు. వీరిలో 103 మంది పురుషులు, 64 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 93.33% నమోదయిందని తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా ముగిసిందని తెలియజేశారు.






## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్.!



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన పోలింగ్ కట్టుదిట్టమైన భద్రత మధ్య పాయకరావుపేట నియోజకవర్గం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటలకే ఉపాధ్యాయులు ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని వారి ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిస్థితులను ఆయా మండలాల తాసిల్దార్లు పరివేక్షించారు. పోలీసు సిబ్బంది ఓటరు జాబితా ఆధారంగా వారి యొక్క గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించారు. నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తో సహా అన్ని మండలాల్లో తాసిల్దార్లు ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తూనే వచ్చారు సాయంత్రం నాలుగు గంటల సమయానికి పోలింగ్ ముగిసింది.నక్కపల్లి మండలంలో 52 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఉండగా 51 మంది వినియోగించుకున్నారు. పాయకరావుపేట మండలంలో 170 మంది ఉండగా 162 మంది వినియోగించుకున్నారు. కోటవురట్ల మండలంలో 81 మంది ఉండగా 78 మంది వినియోగించుకున్నారు. మండలంలో 81 మంది ఉండగా ఈ 81 మంది కూడా ఓటు హక్కు ఉన్నారు పోలింగ్ కేంద్రాలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దారులు ఆధ్వర్యంలో వీఆర్వోలు మెడికల్ క్యాంపులు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా సీఐ కె. కుమారస్వామి, అప్పన్న, ఎల్. రామకృష్ణ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఇది ఇలా ఉండగా ఆయా ఉపాధ్యాయ సంఘాలు పోలింగ్ కేంద్రానికి నిర్దేశించిన స్థలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రచారాలు కొనసాగించారు. నక్కపల్లి కేంద్ర వద్ద ఆర్ఐ కన్నబాబు తో సహా వీఆర్వో కామరాజు తదితరులు ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా చర్యలు చేపట్టారు.

## గంజాయి కేసులో ముద్దాయికి 10సం.ల కఠిన కారాగార శిక్ష : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో నిందితుడు గజ్జి సత్తిబాబుపై విశాఖపట్నం 1వ అదనపు సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. 2014 నవంబర్ 22న గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో, చీడిగుమ్మాలా పంచాయతీ, పోలవరం గ్రామం బ్రిడ్జి వద్ద ముద్దాయి తన ట్రాక్టర్‌లో పాకలపాడు వైపు నుండి అక్రమంగా 183 కేజీల గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. ఎస్సై ఎన్.జోగారావు,సిబ్బంది మధ్యవర్తుల సమక్షంలో ట్రాక్టర్‌ను తనిఖీ చేసి 183 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గొలుగొండ ఎస్సై ఎన్.జోగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశాఖపట్నం 1వ అదనపు సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారని, జరిమానా చెల్లించని పక్షంలో మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు.

## ఏటి పాలవుతున్న చెరకు రసం..

### బేగాస్‌కి పరిమితమైన క్రషింగ్ -కూటమి ప్రభుత్వానికి కుంగ తీస్తున్న యాజమాన్యం



చోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

చోడవరం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి రోజు రోజుకి దీనస్థితికి చేరుకుంటుంది. మరి యజమాన్యం నిర్లక్ష్యమో పరిస్థితుల ప్రభావమో తెలీదు గానీ ఫ్యాక్టరీ మాత్రం నిర్లక్ష్యపు నీడలో నడుస్తుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫ్యాక్టరీ తాజాగా ఈ ఏడాది క్రషింగ్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఫలితంగా ఇప్పుడు వరకు సుమారు పాతిక సార్లు క్రషింగ్ నిలిచిపోయింది అన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా గత రెండు రోజుల నుంచి కూడా ఫ్యాక్టరీలో ఇదే పరిస్థితి నెలకొనడంతో గురువారం చెరకు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం పోలీసులు రంగంలోకి దిగడం ఎండి దిగివచ్చి రైతులకు నచ్చ చెప్పడం వంటి కార్యక్రమాలు జరిగాయి. అయితే ఇది ఇలా ఉండగా ఫ్యాక్టరీ కేవలం బెగాస్ కే పరిమిత మైందన్న



విమర్శలు కార్మికుల సైతం చేస్తున్నారు. అలాగే చెరకు రసం కూడా ఏటి పాలవుతుందని విమర్శిస్తున్నా రు. ట్యాంకులు ఓవర్ ఫ్లో అవ్వడం, ఆడిన చెరుకు రసం డైరెక్టుగా వాటర్ ట్యాంకుల ద్వారా ఏటిపాలు అవడం ఇది కావాలని చేస్తున్నారు అని తెలియచేస్తున్నారేమో తెలియడం లేదు. దీంతో ప్రభుత్వానికి మచ్చ తెచ్చే కార్యక్రమాలకు ఫ్యాక్టరీ శ్రీకారం చుట్టిందని బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికే క్రషింగ్ సామర్థ్యం తగ్గి నామ మాత్రంగా పనిచేస్తున్న సందర్భంలో ఇలాంటి సంఘటనలు రైతాంగాన్ని కృంగదీస్తుందని చెబుతున్నారు. ఫ్యాక్టరీ మరింత నష్టాల ఊపులోకి చిక్కుకోవడం ఖాయమంటున్నారు. ముఖ్యంగా గత పది రోజుల నుండి ఏటి పాలవుతున్న రెండు రోజుల క్రితం నుండి వెలుగులోకి వచ్చింది చెరుకు రసం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని అసలు ఎందుకు ఇలా చేస్తున్నారు నిలదీయాలని అంటున్నారు ఎందుకు చెరుకు రసాన్ని ఏటులకి వదిలిపెట్టాల్సిన అవసరం వచ్చిందని ప్రశ్నిస్తున్నారు.

## పీజీ అర్హత సాధించిన డా.శ్రీవిద్యకు ఘనసత్కారం



మాకవరపాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య వృత్తిలో కొనసాగుతూ పీజీ ఉన్నత చదువుకు అర్హత సాధించిన శ్రీవిద్యను డా.శ్రీవిద్యను సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ మేరకు గురువారం స్థానిక పీహెచ్సీలో డాక్టర్ సీతాలక్ష్మి అధ్యక్షతన శ్రీవిద్యకు ఘన సత్కారం చేసి వీడ్కోలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సీతాలక్ష్మీ మాట్లాడుతూ మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు సంవత్సరాల సుదీర్ఘ వైద్య సేవలు అందించిన శ్రీవిద్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తుంచుకుంటారన్నారు. ఎంబీబీఎస్ డాక్టర్‌గా ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత చదువుకు(పి, జి, మెడిసిన్) అర్హత సాధించడం అభినందనీయమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యు,డి,సి చినబాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే వైద్య వృత్తిలో కొనసాగుతూ పలువురు మన్ననలు పొందిన డాక్టర్ శ్రీవిద్య మరిన్ని ఉన్నతమైన స్థానం అలంకరించి, తన సేవలు విస్తృత పరచాలని కొనియాడారు. కార్యక్రమంలో పిహెచ్ ఎన్ సరస్వతి మాట్లాడుతూ మాకవరపాలెం ఆరోగ్య కేంద్రంలో సుదీర్ఘకాలం పనిచేసి చిన్నపాటి మచ్చ కూడా లేకుండా ఉన్నత చదువుకు అర్హత సాధించిన డాక్టర్ శ్రీవిద్య తోటి వైద్యలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్ రావు శివ గ్రామీణ హెల్త్ క్లినిక్ ఎం ఎల్ హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు డాక్టర్ శ్రీవిద్య సేవలను కొనియాడుతూ సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ 2019 జనవరి నెలలో మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య వృత్తి ప్రారంభించి, సుమారు ఆరు సంవత్సరాలు విధి నిర్వహణ కొనసాగించడంలో సిబ్బంది సహకారం ఎంతో ఉందన్నారు. పిహెచ్‌సి నిర్వహణలో ఆసుపత్రి సిబ్బందితోపాటు క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి తనకు ఎంతో సహకరించారన్నారు. నన్ను ఇంతగా ఆదరించిన, మాకవరపాలెం మండల ప్రజలు పాత్రికేయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న..కీలారి

ఎటపాక, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

మండల పరిధిలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర రావు.

## మందు బాబులు చిల్లర చేష్టలకు 5.ఎకరాల గడ్డి వామి దగ్ధం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని మొద్దుగూడెం గ్రామంలో గురువారం గుర్తు తెలియని మందు బాబులు చేసిన చిల్లర చేష్టాలకు, ముల్లి కన్నయ్య అనే గిరిజన పేద రైతుకు చెందిన 5. ఎకరాల గడ్డి వామి పూర్తిగా దగ్ధమైంది. మందు బాబులు మద్యం దుకాణాల్లో మద్యం, ఆ ప్రక్కనే సిగరెట్లు, తిను బండారాలు కొనుక్కొని, ఊరి బయట చెట్ల క్రింద సిగరెట్లు తాగుతు మద్యం సేవించటం ఇప్పుడు మామూలైపోయింది. ఇలా మందు బాబులు మద్యం తాగి, సిగరెట్లు పీల్చి ఆర్పకుండా పడేసిపోయినా సిగరెట్ పీకల కారణంగా మంటలు అంటుకొని, వరిగడ్డి వామి దగ్ధమై ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. గ్రామాల వెంట ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతు, ఇలాంటి ఘటనలను కారణమవుతున్న మందు బాబులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలు వి.ఆర్.పురం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రం వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పాఠశాల పోలింగ్ బూత్‌లో జరిగిన ఎన్నికలో, మొత్తం 328 ఓటర్లకు గాను, 289 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు, ఎన్నికల అధికారి ఉర్మా వెంకటనారాయణ తెలిపారు. దీంతో 88% శాతం ఓట్లు నమోదైనట్లైంది.

## పాడేరు పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

### ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్



పాడేరు,ఫిబ్రవరి27 ,ప్రభాతవార్త

శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్నం జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గానికి సంబంధించి అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎటువంటి అవాంచనీయ సంఘటన లు జరగకుండా ఉండేలా పాడేరు స్టేషన్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పీ.దీనబంధు ఆద్వర్యంలో కట్టుదిట్ట మైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ పోలింగ్ కేంద్రం ప్రధాన గేటు వద్ద అలాగే ఉపాధ్యాయులు ఓటు వేసే పోలింగ్ కేంద్రం గదికి ప్రవేశం వద్ద పోలీస్ బలగాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకూ జూనియర్ కాలేజీ పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందో బస్తూ ఏర్పాటు చేయడంతో పాడేరు జిల్లా కేంద్రంలో ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.అలాగే పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాథనాయుడు వారి సిబ్బందితో కలిసి పోలింగ్ లో ఎటువంటి లోపాలు జరగకుండా పర్యవేక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త

ఈ నెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడు తుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఏం అప్పారావు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ముంచింగిపుట్టు సబ్‌స్టేషన్‌లో 11కేవీ పెదగూడా ఫీడర్ పరిధి గ్రామాలు అయినా కిల గాడ, పెదగూడ కరిముకిపుట్టు, జారజుల దారెలా గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. జి.మాడుగుల సబ్‌స్టేషన్‌లో 11కేవీ నుర్మతి ఫీడర్ పరిధి గ్రామాలు అయినా నుర్మతి భీరం, కోరాపల్లి కిటుముల, సింగర్బ గ్రామాలూకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కోరారు.

## టెండర్లు పూర్తిచేసి, తాజంగి మ్యూజియం నిర్మాణ పనులను వేగవంతం చేయండి..

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం.ఎం.నాయక్



చింతపల్లి,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని తాజంగిలో నిర్మాణం జరుగుతున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చింతపల్లి మండలం లంబసింగి, దాజంగి లో పర్యటించారు. తాజంగులు స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం నిర్మాణాల్లో జాప్యం కారణంగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌ను ప్రభుత్వం తొలగించిందన్నారు. మళ్లీ టెండర్లను పిలిచి పనులు చేయాలని ఆదేశించిందన్నారు. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున టెండర్ల ప్రక్రియకు అవరోధం కలిగిందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలన్నారు. ఈ పనులన్నీ ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెల ఆఖరి నాటికి పూర్తి కావాలని జెసి, ఇన్చార్జ్ ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణాలు చేపట్టాల్సిన పనులను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి ఈఎ.ఎన్.సి.శ్రీనివాస్ వివరించారు. ఈఈ డేవిడ్ రాజ్, డిఈలు రఘు, వంశీకృష్ణ, ఏఈఈ యాద కిషోర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

చింతపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండ లంలో మొత్తం 186 ఓటర్లకు గాను, పోలింగ్ ముగిసే సమయానికి 160 ఓట్లు పోలయ్యాయి. వీరిలో 50 మంది మహిళా ఓటర్లు, 110 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఏఎస్ పి.నవజ్యోతి మిత్ర పరిశీ లించారు. ఈయన వెంట అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ రెడ్డి, చింతపల్లి సీఐ వినోద్ బాబు, అదనపు ఎస్ఐ వెంకటరమణులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతం

### ఓటుహక్కు వినియోగించుకున్న 142 మంది ఉపాధ్యాయ ఓటర్లు

కొయ్యూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మండల కేంద్రంలోని రాజేంద్ర పాలెం పోలింగ్ స్టేషన్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ పోలింగ్ స్టేషన్లో మొత్తం 161 మంది ఉపాధ్యాయఓటర్ల కు గాను ఒకరు ఇప్పటికే మృతి చెందగా, 160 మంది ఓటర్లకు గాను 142 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 90 మంది మగ, 52 మంది ఆడ ఓటర్లు ఉన్నారు. పోలింగ్ సరళని ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ఇటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు పిఆర్‌టియు, ఏపీటీఎఫ్ యూనియన్లు వారీగా ఎవరికివారుగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసుకొని, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు.

### అంతుచిక్కని ఓటింగ్ సరళి...

ఇదిలా ఉండగా గురువారం మండల కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సరళి ఎవరికి అనుకూలంగా ఉందో అంతుచిక్కలేదు. అయితే మెజారిటీ ఉపాధ్యాయులు పిఆర్‌టియు మద్దతు నిచ్చిన గాదె శ్రీనివాసులునాయుడికి అనుకూలంగా ఓటు వేసినట్టు ఒకవైపు గట్టి ప్రచారం సాగింది. ఓటింగ్ సరళి తమకు అనుకూలంగా ఉందని పిఆర్టియు నేతలు కుంచే మురళి, వేంపాటి తలుపులు, లకే సురేష్ హర్షం వ్యక్తం చేస్తుండగా, అయితే పోలైన 142 ఓట్లలో తమ అభ్యర్థి పాకలపాటి రఘు వర్మకు 90 నుండి 100 వరకు వస్తాయంటూ ఏపీటిఎఫ్ నేతలు అచ్చిబాబు, ఆర్.నాగేశ్వరరావు, కూటమినేత టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ధీమా వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

## 1600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రంపచోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రంపచోడవరం ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు రంపచోడవరం సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం దేవీపట్నం మండలం దేవారం మరియు చిన్న భీంపల్లి గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉన్న 1600 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటు సారాయి తయారీకి ఎవరూ పాల్పడవద్దని ఎవరైనా సారాయి ని తయారు చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే నాటుసారా కు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న రంపచోడవరం స్టేషన్ కు సమాచారం అందించగలరని అలాగే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ తెలిపారు. నాటు సారాయి తయారుచేసిన అమ్మిన రవాణా చేసిన చట్టరించే చర్యలు తప్పవని తెలియజేశారు. నాటు సారాయి తయారు చేసే పాత ముద్దాయిలను వేరే వృత్తులు ఏంచుకొనుటకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

## డబ్ల్యూపిసి షెడ్లు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్ ఆదేశం



కొయ్యూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

డబ్ల్యూ పిసి (చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు) షెడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని కొయ్యూరు ఎంపీడీవో ఎస్కె వి. ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని రత్నంపేట, రావణాపల్లి డబ్ల్యూపిసి షెడ్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం లోగా షెడ్ల నిర్మాణాల అంచనాల విలువలను తయారుచేసి తమకు అందజేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఎంపీడీవో ఆదేశించారు. కాగా ఈ షెడ్లు వారంరోజుల వ్యవధిలో పనిచేసే స్థాయికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో ఆదేశించారు.

## ఓటుహక్కును వినియోగించుకొన్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా గురువారం రాజవొమ్మంగి ఎంపిపి పాఠశాల పోలింగ్ కేంద్రంలో రంపచోడవరం ఎమ్మెల్సీ మిరియాల శిరీషాదేవి ఓటును వేశారు. ఓటర్లతో వరుసలో ఉండి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. 670 మంది ఓటర్లకు 505 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ ఆఫీసర్ చక్రధర్ తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ముగిసింది. కార్యక్రమంలో తహసీల్దారు ఏ.సత్యనారాయణ, సి.ఐ సన్యాసినాయుడు, సెక్టార్ ఆఫీసర్ టి.సూరయ్య రెడ్డి, ఏ.పి.ఓ.కోటేశ్వరరావు, రూట్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఎస్.ఐ నరసింహామూర్తి పాల్గొన్నారు. వైద్యాధికారిణి డా.యామిని ప్రియ ఆధ్వరంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

## కన్నుల వైకుంఠంగా సాగిన శివరాత్రి రథయాత్ర



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామంలో బుధవారం రాత్రి 11గం. నుండి తెల్లవారుజాము ఐదు గంటల వరకూ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రదయాత్ర కన్నుల వైకుంఠంగా సాగింది. వేంకటేశ్వర స్వామి అలంకరణతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు తన్మయత్వం చెందారు. జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వరంలో పోలీస్ బందోబస్తు విధులను నిర్వహించారు.

### అన్నదానం కార్యక్రమం...

జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అన్నదాన కార్యక్రమం జరిగింది. జడ్డంగి గ్రామానికి చెందిన బదిరెడ్డి మునియ్యదొర ఆధ్వరంలో జరిగిన కార్యక్రమంలో రెండు వేలమంది భక్తులు పాల్గొని భోజనాలను చేశారు. జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున ఆధ్వరంలో వైద్య శిభిరం రెండొ రోజు కొనసాగింది. అటవీ సిబ్బంది సుబ్బయ్యమ్మ, నరేష్ బాబు విధులను నిర్వహించారు.

## 37 ఏళ్ళ తరువాత కలుసుకొన్న పూర్వ విద్యార్థులు..

### చిన్ననాటి ముచ్చట్లతో ఆనందక్షణాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987..88 సం.లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 37 ఏళ్ళ తరువాత గురు వారం అదే పాఠశాలలో కలుసుకొన్నారు. వారి కలయికలో ఆనందానికి అవధులు లేవు. ఎలా ఉన్నావు ఏమి చేస్తున్నావంటూ ఒకరి నొకరు పలుకరించుకొన్నారు. కేరళ, హైద్రా బాద్, పలుప్రాంతాల నుండి వచ్చారు. పాఠ శాలలో చదివేరోజుల్లో అప్పటి ఉపాధ్యాయులు బోధన సమయంలో ముచ్చట్లుతో ఆహ్లాదంగా గడిపారు. భోజనాలను చేసి శివరాత్రి ఉత్సవాలకు వెళ్లి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామిని దర్శించుకొన్నారు. జలపాతాలను చూసి తిరిగి జడ్డంగి ప్రధాన రహదారికి చేరుకొని స్వస్థ లాలకు తరలివెళ్లారు. పి.సత్యనారాయణ, ఎస్. బుజ్జి, టి.వి.ఎస్. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, లలిత, హేమలత, ఎన్. వెంకట పద్మజ, శేషారత్నం, జాన్సీ, శ్రీలక్ష్మి, వెంకటరమణ, యం.రాజు, కొండలరావు, జనార్థన్, సురేష్ బాబు, రమేష్, దుర్గాప్రసాద్, వసంతరాయుడు, పైడిరాజు, విగ్నేశ్వర్రావు, జగపతి పాల్గొన్నారు.




## నేడు సచివాలయ ఉద్యోగులతో సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎనిమిది సచివాలయాల ఉద్యోగులుతో సమావేశం ను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. రాజవొమ్మంగి... 1, రాజవొమ్మంగి.2, బడదనాంపల్లి, శరభవరం, కింద్ర, లబ్బర్తి, లాగరాయి, దూసరపాము సచివాలయం ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. జడ్డంగి శివాలయం వద్ద జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో అన్నదాన, త్రాగునీటి ఏర్పాట్లను ఎంపిడిఓ పరిశీలించారు.

## అల్లూరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 88.04శాతం

### తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 73.03శాతం



పాడేరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న 11 మండలాల్లో గురువారం జరిగిన శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం జిల్లాల ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 88.04 శాతం మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోగా అలాగే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో రంపచోడవరం,చింతూరు డివిజన్ పరిధిలో పట్టభద్రులు 73.03 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పాడేరు డివిజన్ 11 మండలాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండలాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. డివిజన్‌లో మొత్తం 1488 ఉపాద్యాయుల ఓటర్లు ఉండగా 1310 మంది ఉపాద్యా యులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారనీ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత తెలిపారు. తూర్పు,పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో చింతూరు డివిజన్ పరిదిలో 1560 పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఇందులో 1230 మంది పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 78.85 శాతం ఓటును వినియోగించుకోగా రంపచోడవరం డివిజన్‌లో 3100 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 2407 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 77.42 శాతం మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఉపా ద్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సరళి ఈ విధంగా ఉంది.అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలంలో 394 ఉపాద్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 350 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా అరకు లోయ మండలంలో 134 మంది ఉపాద్యాయ ఓటర్లు ఉండగా 117 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా జి.మాడుగుల మండలంలో 48 మంది ఓటర్లు ఉండగా 47 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోగా హుకుంపేట మండలంలో 125 మంది ఓటర్లు ఉండగా 113మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే డుంబ్రిగూడ మండలంలో 77 మంది ఓటర్లు ఉండగా 68 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోగా అనంతగిరి మండలంలో 62 మంది ఓటర్లు ఉండగా 56 మంది ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించు కున్నారు.అలాగే పెదబయలు మండలంలో 113 మందికి 97 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా ముంచంగిపుట్టు మండలంలో 63 మందికి 53 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా చింతపల్లి మండలంలో 188 మంది ఓటర్లు ఉండగా 160 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా జి. కె.వీధి మండలంలో 123 మంది ఓటర్లు ఉండగా 104 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.అలాగే కొయ్యూరు మండలంలో 161 మంది ఓటర్లు ఉండగా 142 మంది ఉపాద్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



రంపచోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తూర్పు, పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల పట్ట భద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రతిష్టాత్మక మైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరి గిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. రంప చోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్లో 12 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా శాసనమండలి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా 77.90 శాతం పోలిం గ్ జరిగిందని ఆమె తెలిపారు. యాటపాక 70.73 శాతం, కూనవరం 77.95 శాతం, చింతూరు 80.15 శాతం, విఆర్ పురం 88.11 శాతం, మారేడుమిల్లి 84.38 శాతం, వై. రామవరం 80.00 శాతం,వై.రామవరం అప్పర్ 100.00 శాతం,అడ్డతీగల 79.37, రాజవొమ్మంగి 75.37 శాతం, గంగవరం 78.53 శాతం, రంపచోడవరం 74.93 శాతం, దేవీపట్నం 75.35 శాతం ఓటర్లు వినియోగించుకున్నారని సబ్ కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం డివిజన్లోని, చింతూరు డివిజన్లోని మొత్తం 12 పోలింగ్ కేంద్రాలలో 4669 ఓట్లకు గాను పురుషులు 2292 మంది, మహిళలు 1345 మంది పట్టభద్రులు తమ తమ ఓటు హక్కును మొత్తం 3637 మంది వినియోగించుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఉదయం రంపచోడవరం జూనియర్ కాలేజీ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రంపచోడవరం తాసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, సిడిపిఓ సంధ్యారాణి,డిప్యూటీ తాసిల్దార్లు సత్యనారాయణ, జిలాని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్‌లో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లాలో జరుగుతున్న శ్రీకా కుళం, విజయ నగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా అల్లూరి జిల్లా ప్రధాన కేంద్రం నుండి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే.పద్మలత తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఘనంగా పుణ్యగిరి జాతర మహోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పుణ్యగిరి. మహాశివరాత్రి జాతర మహోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. జాతరకు జిల్లాతో పాటు విశాఖ, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, అలాగే ఒడిశా రాష్ట్రంలోని తదితర ప్రాంతాల్లో నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ముందు రోజు బుధవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆ రోజు అర్ధరాత్రి నుంచే భక్తులు పుణ్యగిరి కొండ ప్రాంతానికి చేరుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో జాగరణ నిమిత్తం బసలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో ఆలయ పరిసరాల్లో ఉన్న దారగంగమ్మలోయ పుట్టుధార కోటిలింగాల రావే వద్ద భక్తులు స్నానమాచరించి అనంతరం శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని దర్మవరం శ్రీసన్యాసేశ్వర స్వామి ఆలయం వద్ద కూడా శివరాత్రి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందు రోజు నుంచి రాత్రి వరకు జిల్లా నుంచి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి ఆలయ పరిసర ప్రాంతాల్లో జాగరణ నిమిత్తం బసలు ఏర్పాటు చేసుకుని తెల్లవారుజామున స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక భక్తుల పుణ్యగిరి సన్యాసేశ్వరస్వామి ఆలయాలను చేరుకోవడానికి ఎస్.కోట ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. డిపో మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో పుణ్యగిరికి 15 బస్సులు సన్యాసేశ్వర స్వామి ఆలయానికి మూడు బస్సులు ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు ఆయా ఆలయాలకు ప్రశాంతంగా చేరుకున్నారు. అలాగే ఆయా ఆలయాల వద్ద డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐ వి.ఎస్. మూర్తి పర్యవేక్షణలో 300 మందితో బారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. దీంతో ఆలయాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. ఇక ఆలయాలు వద్ద అక్రమ మద్యం అమ్మకాలను నియంత్రణం ఏందుకు ఎస్.కోట ఎక్సైజ్ సిఐ సి.హెచ్.రాజేష్ పర్యవేక్షణలో ప్రత్యేక సిబ్బందిని నియమించారు. అలాగే విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు లేకుండా మండల విద్యుత్‌శాఖ ఏఈ రవికుమార్ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఇక ఆలయాలకు వచ్చిన భక్తులు ఒకవేళ అనుకోకుండా అనారోగ్యానికి గురైతే అత్యవసర వైద్య సౌకర్యం కోసం కొట్టం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆలయాలు వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే అగ్ని ప్రమాదాలు నిరోధించేందుకు ఆలయాలు వద్ద ముందుస్తుగా అగ్ని మాపక వాహనాలను కూడా ఏర్పాటు చేశారు. ఇలా సంబంధిత శాఖాధికారులకు ఆలయాలు వద్ద వారికి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడంతో జాతర మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొత్తం మీద పుణ్యగిరి సన్యాసేశ్వరస్వామి జాతర మహోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

## ఉచిత దర్శన పాసులు ఉండవు

చీపురుపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



వచ్చే నెల 2,3,4 తేదీల్లో చీపురుపల్లిలో జరగనున్న శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరలో ఈ ఏడాది ఉచిత దర్శన పాసులు లేవని దేవదాయ ధర్మదాయ శాఖ ఈవో బి.శ్రీనివాసరావు గురువారం నాడు విలేకర్లకు తెలిపారు. భక్తులు సౌకర్యార్థం పది రూపాయలు 20 రూపాయలు, యాభై రూపాయలు, వంద రూపాయలు కేటగిరీలలో ఈసారి అమ్మవారి దర్శనం టిక్కెట్లను అమ్ముతున్నామన్నారు. ఆలయ ఆదాయాన్ని పెంపొందించే దృష్టిలో పెట్టుకుని భక్తులకు అందుబాటులో ధరలను నిర్ణయించామన్నారు. వివిపిలు దర్శనార్థం ప్రత్యేక క్యూలైన్ మాత్రమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన క్యూలైన్ లన్నీ టిక్కెట్ల ధరలను బట్టి బారికేడ్లు ఏర్పాటు చేసి నిర్ణయించామన్నారు. అదేవిధంగా అధికారుల ఆదేశాల మేరకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవలు అందజేయడం కోసం ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు తాగునీరు ఇబ్బందులు లేకుండా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో తాగునీరును అందుబాటులో ఉంచామన్నారు. బారికేట్లు వద్ద క్యూలైన్‌లో ఎటువంటి తొక్కిసలాట జరగకుండా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. మార్చి నెల రెండు మూడు నాలుగు తేదీలలో భక్తులంతా అమ్మవారిని దర్శించుకని వారి కోర్కెలు చెలి ంచుకోవాలని ఈవో శ్రీనివాసరావు కోరారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

రామభద్రపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండలంలోని హైస్కూల్ ప్రారంభంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగిందని తహశీల్దార్ సులోచనరాణి తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రంలో 82 మంది ఉపాధ్యాయులు ఓటు వేయాల్సి ఉండగా 77 మంది ఓటు వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంతరాలు లేకుండా సి.ఐ నారాయణరావు, ఎస.ఐ వెలమల ప్రసాదరావు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## 12 గంటలు దేదీప్యమానంగా వెలిగిన అఖండ జ్యోతి

గరివిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండలంలోని వెదుళ్లవలసలో గల చిన్న మల్లికార్జున ఆలయంలో అఖండ జ్యోతి 12 గంటలు దేదీప్యమానంగా వెలిగినా ఇసుమంత తైలం కూడా తరగని స్థితి ప్రతీ శివరాత్రికి సాక్షాత్కరిస్తుండంతో భక్తులు పెద్ద సంఖ్యలో మల్లికార్జున స్వామిని దర్శించుకుంటూ మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రతీ యేటా మాదిరిగా శివరాత్రి పర్వదినాన ఆలయంపై భాగంలో శిఖర దీపం( అఖండజ్యోతి') ఐదు అడ్డల నువ్వులు నూనె పోసి లావుగల ఒత్తుతో జ్యోతిని బుధవారం రాత్రి 8 గంటల సమయంలో వెలిగించి మరుసలి రోజు గురువారం ఉదయం 8 గంటల సమయం వరకు ఒక్క చుక్క నూనె కూడా తరగలేదు. దీపం ఆరలేదు. అయితే ఇదంతా మల్లికార్జున స్వామి మహాత్యమని భక్తులు విశ్వాసం. శివరాత్రి సందర్భంగా బుధ,గురువారాల్లో వెదుళ్ళవలస చెన్నె మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పారవశ్యంతో శివుడుని ఆరాదించి ప్రత్యేక పూజలు చేశారు. పాలు, తేనే, జలంతో శివలింగాలకు అబిషేకం చేశారు. అఖండ జ్యోతి వెలిగినా నూనె తరగని స్థితి అంతా శివుని మహాత్యమని భక్తులు అపార విశ్వాసంతో అఖండ జ్యోతిని దర్శించుకున్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్

సాలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుని ఎన్నిక కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 50 పోలింగ్ బూత్‌లో టీచర్ ్స తమ ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ బూత్‌కి సంబందించి పట్టభద్రుల ఉపాధ్యాయ ఓట్లు 250 గాను 228 ఓట్లు పోలైనట్లు అధికారులు సమాచారం ఇచ్చారు. అలాగే తహశీల్దార్ ఎస్.వి రమణ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగడంతో 94శాతం ఓటింగ్ నమోదైనట్లుగా తెలుస్తుంది. అంతేకాకుండా టౌన్ సిఐ అప్పలనాయుడు రూరల్ సిఐ రామకృష్ణ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ సిబ్బంది అలాగే పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం

బలిజిపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురవారం ఉపాధ్యాయ ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయి. ఎమొత్తం ఓట్లు సంక్య 88 కాగా 81 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఆవరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బలిజిపేట స్థానిక ఎస్.ఐ సింహచలం, తమ సిబ్బంది పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో పిఓ, తహశీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్

వేపాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన వేపాడలో గురు వారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిం ది. వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 48 మంది ఓటర్లు ఉండగా నిర్ణీత సమయంలోగా 47 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి, తహశీల్దార్ జి.రాములమ్మ తెలిపారు. పర్యవేక్షణ అధికారిగా ఎంపిడివో సి.హెచ్.సూర్యనారాయణ వ్యవరించారు. కాగా ఎన్నికల శిబిరాన్ని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సందర్శించారు.

## కురుపాం నియోజకవర్గంలో 92.6 శాతం పోలింగ్

కురుపాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కురుపాం నియోజకవర్గాలలో 92శాతం ఉపాధ్యాయుల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో ఐదు మండాల్లో 391మంది పురుషులకు 179 మంది మహిళలు మొత్తం 570 మంది ఉండగా వారిలో ఓటు హక్కును 380 మంది పురుషులు 161 మంది మహిళలు కలిసి 541 మంది ఓటు వినియోగించుకున్నారు. మొత్తం 92.6శాతం ఓట్లు వినియోగించుకోవడం జరిగింఇ. కురుపాంలో 84 మంది, జియ్యమ్మవలో 78 మంది, అలాగే గరుగుబిల్లి 95 మంది ఓటు హక్కును వినియోగించుకునానరు. గుమ్మలక్ష్మీపురం 183 మంది ఓటు హక్కును వినియోగించుకోగా అలాగే కొమరాడ మండలంలో 63 మంద ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు పోలీసు బందోబస్తు అన్ని మండలాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఆయా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బొబ్బిలిడిజన్‌లో 95.02 శాతం ఓట్లు పోల్

బొబ్బిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



బొబ్బిలి రెవిన్యూడివిజన్‌లో 95.02శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జేవిఎస్ఎస్ రామ మోహనరావు తెలియజేసారు. ఎన్నికలు ముగిసే సమయం 4గంలకు అన్నికేంద్రాల లో బొబ్బిలి 579 ఓటర్లుకాగా పోల్ అయిన ఓట్లు 543,93.78శాతం ,ఆర్‌బిపురం 81కాగా 77ఓట్లు పోలైనివి.బాడంగి61 ఓట్లుకాగా60ఓట్లు పోలైనవి,తెర్లాం82కాగా పోలైపోట్లు77. దత్తిరేజేరు60ఓట్లుకాగా 58ఓట్లు మెంటాడ 56కాగా 55ఓట్లు పోలైనవి.గజపతినగరం145కాగా 141ఓట్లు పోలైనవని,12పిఎస్‌లో 1064 కాగా 1011 ఓటర్లు నమోదు అయ్యాయి.95.02శాతం నమోదు అయ్యియని రిటర్నింగ్ అధికారి తెలియజేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సేత్ మాదవ్ , ఆర్‌డిఓ ఎఆర్ఓ, ఎన్నికల డిటి తదితరులు హజరయ్యారు. ఈకార్యక్రమం డిఎస్పీ, సిఐ కటకంసతీస్‌కుమార్, ఎస్సైజ్ఞాప్రసాదు తదిరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో శతశాతం ఓటింగ్

మక్కువ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ఎమ్మెళ్సు ఎన్నికలు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రం సంఖ్య 47లో 55 ఓటర్లు నమోదు కాగా గురువారం జరిగిన పోలింగ్‌లో 55 మంది హాజరై శతశాతం పోలింగ్ జరిగింది. పురుషులకు 38 మంది మహిళలు 17 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శతశాతం నమోదు కావడంలో జిల్లాలో మక్కువ మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని తహశీల్దార్ షేక్ ఇబ్రహీం వెల్లడించారు.

## ఇంటి పన్ను బకాయి వసూళ్ళు వేగవంతం చేయాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయి వసూళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగభూషణరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ డిఎల్‌పిఓ నాగభూషణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళకు సంబందించి లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు నిర్దేశించిన లక్ష్యాలను సంబందిత గ్రామ పంచాయతీ క్యాదర్శులు అధిగమించాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళు శతశాతం చేపట్టాల్సి ఉందన్నారు. గ్రామ సచివాలయాలు దావరా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినాయుడు, నూరు శ్రీనివాసరావు, తిరుపతి బాస్కరరావు, బంటు అప్పారావు, రంభ శశిభూషణరావు, బలగ వెంకటసాయకృష్ణ బొంతల వైకుంఠరావు, అద్దూరి లలితకుమారి, అల్లు రమేష్, దత్తి సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

దత్తిరాజేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశృాలలో ఉపాధ్యాయ ఎమ్మెళ్సు ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 60 మంది ఓటర్లు ఉండగా నిర్ణీత సమయంలోగా 58 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి పి.రమేష్ అనానరు. ఎన్నికల శిబిరాన్ని పర్యవేక్ష అధికారిగా తహశీల్దార్ విజయబాస్కరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ జయంతి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

లక్కవరపుకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగింది. ఎల్.కోట మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఎన్నికల కమిషన్ కల్పించగా మండంలోని కేవలం 63 మందికి ఓటు హక్కు లభించింది. వీరిలో పురుష ఓటరు 47 మహిళా ఓటర్లు 16 మందికి గాను గురువారం ఎన్నికలో పురుషులు 46 మంది మహిళా ఓటర్లు 15 మంది మొత్తం ఓటర్లు ఎల్‌కోట మండల కేంద్రంఓలని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటును వినియోగించుకున్నారని ఆర్ఓగా వ్యవహరించిన ఎల్.కోట మండల తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీకి నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పారావు డిటి రమేష్, ఆర్.ఐ సన్యాసిరావు, గణాంక అధికారి విఆర్ఓలు గణేష్ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

చీపురుపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మార్చి నెల 2,3,4 తేదీలలో చీపురుపల్లిలో జరగనున్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు సంబందించి ఏర్పాట్లును నిర్వాహకులు ముమ మ్మరం చేశారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర్ జంక్షన్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదాన రహదారికి ఇరువైపులా ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణలను పూర్తి చేశారు. చీపురుపల్లి చీపురుపల్లి పోస్టాఫీసులో ప్రాంగణం ఎదురుగా బారీ కటౌట్‌న ఏర్పాటు చేయగా, టీడీపీ దేవస్థానం వద్ద కూడా బారీ విద్యుత్ దీప అలంకరణలతో కటౌట్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రావివలస కూడలి వద్ద అమ్మవారి ఆలయ ప్రాంగణం ముఖ ద్వారం వద్ద పుర్రెయివలస జంక్షన్ వద్ద బారీగా అర్చుర నిర్మానాన్ని చేటప్టారు. చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి నుంచి అమ్మవారి జాతర నిర్వహించే లావేరు రోడ్లో ప్రదానం రహదారి ఇరువైపులా బారీ సెట్టింగ్‌లతో విద్యుత్ అలంకరణలతో కూడుకున్న దీపాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా లావేరు రోడ్డు జంక్షన్ నుంచి కోట దుర్గ గుడి ప్రాంతం వరకు విద్యుత్ దీప అలంకరణతో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇదిలా ఉండగా జాతరలో ఎటువంటి పేకాటలు బోకాటలు ఏవంటూ పోలీసులు ఇప్పటికే హెచ్చరికలను జారీ చేసినప్పటికీ కొంతమంది నిర్వాహకులు రాజకీయ ప్రలోభాలతో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా బెట్టింగ్ క్రీడలను నిర్వహించుటకు ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం క్రీడా ప్రాంగణలో ఎటువంటి బెట్టింగ్ క్రీడల జరగకుండా పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

శృంగవరపుకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమె మ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ఎస్‌కోటలో గురువారం ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో 71 నెంబర్‌తో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పోలింగ్ సిబ్బందిని నియమించారు. ఇక మండలంల మొత్తం మీద 189 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా అందులో 184 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎస్.కోట ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సునీత తెలిపారు. పురుషులు 129 మంది మహిళలు 56 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారి ఆమె తెలిపారు. అదేవిధంగా 144 సెక్షన్ కూడా అమలు చేశారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో 91.66 శాతం పోలింగ్ నమోదు

గరివిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గరివిడి మండలం కొండపాలెం ఉన్నత పాఠశాల ఎన్నికల పోలింగ్ కేంద్రంలో గురువారం జరిగిన పోలింగ్‌లో 91.66 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 84 ఓట్లకు గాను 77 ఓట్లు పోలయ్యాయి. మహిళా ఓట్లు 30 పురుషులు ఓట్లు 47 పోలయ్యాయని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మండల తహశీల్దార్ చింత బంగార్రాజు తెలిపారు. చీపురుపల్లి ఆర్డీవో జి.సత్యవాణి ఎన్నికల పోలింగ్‌ని పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతదవరణలో పోలింగ్ జరిగింది. కాగా గరివిడి ఎస్.ఐ బి.లోకేశ్వరరావు పోలింగ్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన అదితి, నాగార్జున

విజయనగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ సరళిని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న తీరును ఈ సందర్భంగా అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దల నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

మెరకముడిదాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండలంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మెరకముడిదాం పోలింగ్‌స్టేషన్ 55 పరిధలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 55 ఓట్లు గాను 55 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండల తెలుగుదేశం నాయకులు కోట్ల మోతీలాల్ నాయుడు, తాడ్డి సన్యాసినాయుడు ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో ఒక వ్యక్తి అరెస్టు

గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బొండపల్లి మండలం ఎం.కొత్తవలస గ్రామంలో సి.ఐఔ జె.జనార్ధనరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చిన దాడుల్లో పది మద్యం సీసాలతో బి.చిట్టిదాసు పట్టుబడ్డాడు. అతని అదుపులోకి సీసుకుని అరెస్టు చేశామని సిఐ జనర్ధానరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ నరేంద్రకుమార్, హెడ్ కానిస్టేబుల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా వైద్య శిబిరం



మక్కువ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పనసభద్ర పంచాయతీ దుగ్గేరు గ్రామంలోని జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారి అంకిత సురాన హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మారుమూల గిరిజన గ్రామాలకు సహాయపడుతూ గిరిజనులకు అండగా నిలిచేందుకుగాను కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిరన్వహించామన్నారు. జేమ్స్ ఆసుపత్రి రాగోలు, శంబవర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం తమవంతు సహాయాన్ని, సేవలను అందించేదుకు ముంఉకు వచ్చారని కొనియాడుతూ కృతజ్ఞతలు వారికి తెలిపారు. అందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడైందని ్రతి ఒక్కఊ తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అలా చూపడంతోనే భవిష్యత్‌లో ఆరోగ్యంగా జీవించగలమన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో జనరల్ సర్జన్, ఫిజిషియన్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, వారందరినీ సేవలను వినియోగించుకోవాలని వీటిత పాటు ఈసీజీ టుడికో, పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు సిఫార్సు చేసిన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నామని, వాటిని సక్రమంగా వాడి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే, జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వైద్యశిబిరం నిర్వహించిన ఉద్దేశ్యం, లక్ష్యం నెరవేరుతుందని ఆమె అన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులను, సేవ లందించిన వారిని ప్రత్యేకంగా అభినందించి, జిల్లా పోలీస్‌శాఖ తరపున జ్ఞాపికలను అందజేశారు.

**CHANGE OF NAME**

I, **ANDHAVARAPU DURGA PARASAD RAO** (OLD NAME) S/o KRISHNA MURTY, D.NO.7-6-2/4, PUPPALA VARI VEEDHI, Srikakulam Town, Srikakulam District, Andhra Pradesh. I HAVE CHANGED MY NAME AS **DURGA PRASADA RAO ANDHAVARAPU** (New Name). HEREAFTER MY NAME IS KNOWN AS **DURGA PRASADA RAO ANDHAVARAPU** (NEW NAME) FOR ALL PRACTICAL PURPOSES.

శ్రీకాకుళం వార్త



# నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేకచర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జిల్లాలో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణ అధికారికి చరవాణిలో మాట్లాడి జిల్లా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి అక్కడ ఉన్న రక్షిత మంచినీటి పథకాలను మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా ఉద్దాన ప్రాంతానికి తాగునీరు అందిస్తున్న ప్రధాన రక్షిత మంచినీటి పథకం పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఇతర మండలాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బోరు బావులు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తాగునీటి అవసరాలకు నిధులు కొరత లేదని ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# శివరాత్రిని పురస్కరించుకుని పలు చోట్ల అన్నదానాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శివరాత్రి ఉత్సవాలను పురస్కరిచుకుని మండల కేంద్రంలో గల శివాలయం వద్ద సుమారు 5వేలు మందికి భక్తులకు గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలం తులసిపేట గ్రామంలో శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం వద్ద గ్రామస్తులు సుమారు 2వేలు మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, నంబాళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో గల యలమంచిలి, దంత, కురుడు, తర్లిపేట, సౌడం, జర్జంగి శివాలయ ఆవరణలో గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. 112 ఓట్లుకు గాను 107 ఓట్లు పోలయ్యాయని ప్రిసైడింగ్ అధికారి (పీఓ) ఎ.ప్రభాకర్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటలతో ముగిసిందని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ తన సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిలో సర్వీసు రోడ్డులో ఏపీటీఎఫ్, యుటిఎఫ్, పీఆర్టియు మరియు తెలుగుదేశం శ్రేణులు వేరు వేరు శిబిరాలను ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

సీతంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సీతంపేట మండలంలో 121 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవల్సి ఉన్నప్పటికీ 116 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి ప్రభుత్వం మద్దతు పాకలపాటి రఘువర్మ, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరి, గాదె శ్రీనివాసులునాయుడు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ తమ అభ్యర్థులు గెలుపుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పోలింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకొండ డిఎస్పీ రాంబాబు, సీఐ చంద్రమౌళి, ఎస్సై అమ్మన్నరావు, తహశీల్దార్ అప్పలరాజు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం తరపున పోటీ చేసిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపుకు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి, ప్రభుత్వ పెన్షనర్ల మన్యం అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, సవర తోట ముఖలింగం, మాజీ జెడ్పీటీసీ రాజబాబు ప్రత్యేక దృష్టి సారించారు.

# కేజీబీవీ పాఠశాలలను రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉంచాలి

## విజయనగరం సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎ.రామారావు


రేగిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పంచతంత్ర విధానంతో విజయనగరం జిల్లాలోని కేజీబీవీల్లో చదువుతున్న ఇంటర్, పదవ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం తీసుకు రావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష విజయనగరం జిల్లా ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రామారావు సూచించారు. బుధవారం ఆయన విజయనగరం జిల్లా వంగర, రాజాం, రేగిడి, సంతకవిటి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ పరిసరాలను, వంట గదిని, తరగతిగదులను, పాఠశాల వాతావరణాన్ని, మౌళిక సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంట సామాగ్రిని సురక్షిత ప్రాంతాల్లో నిలువ చేయాలని సూచించారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టడీఅవర్స్‌ను పరిశీలించి విద్యార్థినిలకు పాఠ్యాంశ సంబంధ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయినిలకు ఆదేశించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థినిలతో ముచ్చటించి రానున్న పదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించుటకు పంచతంత్ర విధానంను అనుసరించి రాష్ట్రస్థాయిలో జిల్లా కేజీబీవీలను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. వంగర కేజీబీవీ చాలా ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. వంగర కేజీబీవీలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఏపీసీ రామారావు సంతృప్తివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంగర కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి.రోహిణి, రాజాం, రేగిడి, సంతకవిటి స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళి పరిశీలించిన 'కోళ్ల'

సంతకవిటి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోళ్ల అప్పల నాయుడు సంతకవిటి మండలంలో పర్యటించి కూటమి పార్టీలు బలపర్చిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ యొక్క ఎన్నికల శిబిరంలో ఎన్నికల సరళిని పరిశీలించడం జరిగింది. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిఎల్అండ్ జెఎల్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ వివరాలు తెలుసుకున్నారు. సంతకవిటిలో 81.74 శాతం పోలింగ్ జరిగింది. సంతకవిటి మొత్తం 144 సెక్షన్ సాయంత్రం 5 గంటల వరకు అమలులో ఉంచడం జరిగింది. సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, మండల సీనియర్ నాయకులు గట్టి రఘుబాబు, మొయ్యి నారాయణప్పడు, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, చెలికాని రావురవీంద్ర, చెలికాని మహేష్‌బాబు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల సరళిని పరిశీలించిన ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ

రాజాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు రాజాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రు జగదీష్, నియోజకవర్గం ఎమ్మెల్సీ పరిశీలకులు సీర రమణయ్య, కూటమి నాయకులు కలిసి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి సంబంధించి గురువారం రాజాం, రేగిడి, వంగర, సంతకవిటిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా రాజాం ప్రభుత్వ హైస్కూల్‌లో ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మతో కలిసి ఎన్నికలను పరిశీలించి కూటమి నాయకులతో కలిసి పోలింగ్ బూత్ సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కాసేపు కూర్చున్నారు. అనంతరం కోండ్రు జగదీష్, ఎమ్మెల్సీ పరిశీలకులు కలిసి వంగర, రేగిడిలో ఎన్నికలను పరిశీలించారు. అలాగే సంతకవిటిలో మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడుతో కలిసి ఎన్నికల సరళిని పరిశీలించి పోలింగ్ బూత్ సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కూర్చున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు ఏకధాటిగా కోండ్రు జగదీష్, ఎమ్మెల్సీ పరిశీలకులు సుడిగాలి పర్యటన చేస్తూ నియోజకవర్గంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలింగ్ జరిగే బూత్‌లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు జగదీష్ మాట్లాడుతూ గత పాలనలో ఉపాధ్యాయులు హక్కులను వైసీపీ కాలరాసారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారన్నారు.

# వెంకటేశ్వరస్వామి సన్నిధిలో తమ్మినేని

ఆముదాలవలస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వారిని కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. తన తల్లి మాజీ ఎంపీపీ తమ్మినేని భారతమ్మ, సోదరి తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ప్రజలకు మంచి చేకూరాలని స్వామి వారిని కోరుకున్నట్టు చంద్రశేఖర్ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఆముదాలవలస సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కెవి పరిధిలో మెట్టెకువలస టౌన్ రెండు ఫీడర్లు మరమ్మతులు మరియు చెట్టుకొమ్మలు తొలగించడం కొరకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెట్టెక్కివలస, అమ్మానగర్, కుప్పిలివారి వీధి, ఊసవానిపేట, అల్మాజీపేట, వాటర్ పంపుహౌస్ సరఫరా నిలిపి వేయబడును. అలాగే సరుబుజ్జిలి సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో రొట్టవలస పీడర్ మరమ్మతులు మరియు చెట్టుకొమ్మలు తొలగించడం కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మర్రిపాడు, సలంత్రి, కొత్తకోట, కొంద్రగూడ, వెన్నెలవలస, చిగురువాడ, సుభద్రాపురం, రొట్టవలస, కొండవలస, రావివలస, పాలవలస, వెంటాపురం, పాలెం, పురుషోత్తపురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి వేయబడునని ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ పోలింగ్ 94.3 శాతం

జలుమూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ పోలింగ్ 94.3 శాతం నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 461కి 435 ఓట్లు పోలయ్యాయి. మండలాల వారీగా నరసన్నపేట 192/200, జలుమూరు 95/102, పోలాకి 86/93, సారవకోట 62/66 పోలింగ్ నమోదైంది. జలుమూరు మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీటీఎఫ్‌కు చెందిన రఘువర్మ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సందర్శించారు. నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి బగ్గు అచ్చన కూడా సందర్శించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు మెండ రామారావు, ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ అభ్యర్థికి టీడీపీ మద్దతు పలికింది. పీడీఎఫ్ తరపున పోటీ చేస్తున్న విజయగౌరి తరపున మండల యుటిఎఫ్ నాయకులు రాము, పురుషోత్తం, హర్షవర్ధన్, రమణ, ఉపాధ్యాయులు, పిఆర్‌టియు తరపున పోటీ చేస్తున్న జి.శ్రీనివాసనాయుడుకు మండల పిఆర్‌టియు నాయకులు డి.గణపతిరావు తదితర టీచర్లు టెంట్లు వేసి కూర్చున్నారు. ఎమ్మెల్యే నాలుగు మండలాల ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలను కూటమి నాయకులకు, ఏజెంట్లకు అడిగి తెలుసుకున్నారు. నాలుగు మండలాలను సందర్శించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్‌నాయుడు, లింగాలవలస సర్పంచ్ దుంగ స్వామిబాబు, మర్రివలస సర్పంచ్ బగ్గు గోవిందరావు తదితర నాయకులు అతనితో ఉన్నారు.

# 72వ సన్యాసమ్మ పేరంటాల వార్షికోత్సవం

జలుమూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని ముసిడి గట్టు గ్రామంలో వెలసియున్న సన్యాసనమ్మ పేరంటాలు 72వ వార్షికోత్సవం తల్లిపల్లి వారి వంశస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కోరిన కోర్కెలు తీర్చిన తల్లి అని మహిళలు ముగ్రాటలు ఇస్తున్నట్లు తెలిపారు. భక్తులు బుధవారం అమ్మవారికి అరటి గెలలతో మొక్కులు కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ప్రతి ఏటాలాగే ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ ఆలయానికి వచ్చి అరటి గెలలతో మొక్కులును చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చక్కగా ఆలయాన్ని అలంకరించి వచ్చిన భక్తులకు సౌకర్యార్థం పలు సేవలను నిర్వహించారు.

# అంతిమ సంస్కారాలకు అష్టకష్టాలు .... ఇది యల్లంకి వీధి ప్రజల దుస్థితి

వీరఘట్టం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని యల్లంకివీధిలో గురువారం ఒక వ్యక్తి మృతి చెందారు. అంతిమ సంస్కారాల కోసం మృతి చెందిన శవాన్ని స్మశానవాటికకు తరలించేందుకు ఆ వీధి ప్రజలు అష్టకష్టాలు పడవల్సిన పరిస్థితి దాపురించింది. తమ వీధికి సరైన రహదారి సౌకర్యం లేదని ఎవరికి ఎటువంటి రోగం వచ్చినా ఆసుపత్రికి తీసుకు వెళ్లాలంటే ఎన్నో ప్రయాసలు పడవల్సిన పరిస్థితి దాపురించిందని వారంతా విచారణ వ్యక్తం చేశారు. ఒకవైపు అరణ్యరోధన, మరోవైపు త్రోవ కోసం వెతుకులాట. ఇది ఆ వీధి పరిస్థితి. తమ గోడును వెల్లబుచ్చుతూ ఇదే విషయాన్ని జనవరి 27వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు వినతిపత్రాన్ని కూడా ఆ వీధి ప్రజలు అందజేశారు. ఇదే విషయంపై తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓకు ఆయన ఆదేశించారు. అయితే ఎంపీడీఓ, పంచాయతీ ఈఓ ఎల్లంకివీధికి 20 రోజుల్లో రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామని అప్పట్లో ఆ వీధి ప్రజలకు మాటిచ్చారు. అయినప్పటికీ నేటి వరకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం శవాన్ని తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి ఏర్పడిందని వారంతా గగ్గోలు పెడుతున్నారు. మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న తమ వీధికి ఇటువంటి ఘోరమైన పరిస్థితి ఏంటని వారంతా ప్రశ్నిస్తున్నారు. ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు కల్పించుకుని తక్షణమే తమ వీధికి రహదారి సౌకర్యం కల్పించాలని తమ కష్టాను గట్టెక్కించాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బూర్జలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

బూర్జ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బూర్జలో నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. బూర్జలో ఈ ఎన్నికల్లో 99 శాతం పోలింగ్ నమోదైంది. బూర్జ మండలంలో 54 మంది ఓటర్లు ఉండగా అందులో 53 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1 ఉపాధ్యాయుడు ఓటు హక్కును వినియోగించుకోలేదు. వైసీపీ పోటీ చేయకపోవడంతో టీడీపీ ప్రధానంగా పోటీలో ఉంది. ఉత్తరాంధ్ర టీచర్స్ స్థానంలో పీడీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, కూటమి మద్ధతు అభ్యర్థి ఏపీటీఎఫ్ నుంచి పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టియు నుంచి గాదె శ్రీనివాసులునాయుడు పోటీలో ఉన్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్, పలాస ఎమ్మెల్సీ పరిశీలకుడు మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు పరిశీలించారు. ఎంపీడీఓ తిరుపతిరావు, తహశీల్దార్ పద్మావతి, ఎస్సై ప్రవల్లిక, సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్దనే ఉండి ప్రశంత ఎన్నికలకు పాటుపడ్డారు. కూటమి నాయకులు లంక జగన్నాధనాయుడు, బుడుమూరు సత్యనారాయణ, కడగల కృష్ణ, బుడుమూరు మురళి, బుల్లిబాబు, గోపి మాస్టర్ పోలినాయుడు, కొల్ల జయరాం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బిజెపి, జనసేన, తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు.

# ఇచ్ఛాపురంలో 94 శాతం పోలింగ్ నమోదు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా 94 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. మొత్తం 111 ఓట్లుకు గాను 104 ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 66 మంది, స్త్రీలు 38 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహశీల్దార్ వెంకటరావు చెప్పారు.

# 47 కిలోల గంజాయితో ఆరుగురు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 47.480 కిలోల గంజాయి కలిగి ఉన్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ వి.వి.అప్పారావు చెప్పారు. ఒడిశా గజపతి జిల్లాకు చెందిన మైకేల్ సబర్, సుమంత్ సబర్, సుకాంత్ సబర్, తవుటార్ గొమాంగ, బబుల గొమాంగ, గంజాం జిల్లాకు చెందిన ప్రకాష్ గొమంగాలను రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. గోవిందపూర్ గ్రామానికి చెందిన మైకేల్ సబర్ గంజాయి వ్యాపారం చేసే కేరళకు చెందిన దుర్గాతో పరిచయం అయినట్లు చెప్పారు. సిమన్ సబర్ గంజాయి రవాణా చేస్తూ పట్టుబడి జైలులో ఉండగా బెయిల్‌పై విడుదల చేసేందుకు అవసరమైన డబ్బుల కోసం దుర్గకు గంజాయి అమ్మేందుకు కొండ ప్రాంతంలో గంజాయి తరలించే ప్రాంతాల నుంచి కిలో 2000 రూపాయలు చొప్పున గంజాయి కొని ప్యాకెట్లుగా చేసి సూట్ కేస్ మరియు బ్యాగుల్లో సర్ది తన బావమరిది, స్నేహితుల ద్వారా కిలో 8వేల రూపాయలకు అమ్మేందుకు కేరళకు తరలించేందుకు పయనమయ్యారు. బరంపురం బస్సు ద్వారా రవాణా సాగించి ఇచ్ఛాపురంలో ట్రైన్ ఎక్కేందుకు సిద్ధ పడుతుండగా అరెస్ట్ చేసినట్లు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# బాహుదా నూతన వంతెన నిర్మాణం వేగవంతం చేయండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



బాహుదానది పాత జాతీయ రహదారిపై వంతెన నిర్మాణం వేగవంతం చేయాలని బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ కోరారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. వంతెన కూలి రెండేళ్లు గడుస్తుందని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో తరుణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పర్యవేక్షిస్తున్న కూటమి నాయకులు

వీరఘట్టం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిణామాలను కూటమి నాయకులు పర్యవేక్షించారు. కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన రఘువర్మను గెలిపించాలని కోరుతూ ఇటీవల భారీ ప్రచారం నిర్వహించారు. అయితే పోలింగ్ ప్రశాంతంగా జరిపించేందుకు వీలుగా వీరంతా ఎంతో కృషి చేశారు. ఓటర్లు కూడా ప్రశాంతంగా ఓటు వేసుకుని వెళ్లడంతో ఇటు పలు సంఘాల నాయకులు అటు ప్రజా ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో 97.50 శాతం పోలింగ్

వీరఘట్టం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మండలంలో 97.50 శాతం పోలింగ్ ఓట్లు నమోదయ్యాయి. మండలంలో 85 మంది పురుషులు, 35 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోవల్సి ఉండగా, ఇందులో 82 మంది పురుషులు 35 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 120 మంది ఓటర్లకు గాను 117 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏపీటీఎఫ్, ఎస్‌టియు, పిడిఎఫ్, ఎస్సీ ఎస్టీ టిఎఫ్ టీచర్లు యూనియన్లు వేర్వేరుగా శిబిరాలను ఏర్పాటు చేసుకుని పోలింగ్ విధానాన్ని పరిశీలించారు. పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పోలింగ్ కేంద్రాన్ని డిఎస్పి ఎం.రాంబాబు పరిశీలించారు. సీఐ చంద్రమౌళి, ఎస్సై కళాధర్‌లకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు.

# కాపుగోదయవలసలో కోటివత్తుల దీపోత్సవం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కాపుగోదయవలస శివసన్నిధిలో గురువారం కోటివత్తుల దీపోత్సవం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గత రాత్రి జాగరణ చేసిన అనంతరం వేకువజామున కోటి వత్తులు ఒకటిగా చేసి దీపారాధన చేయడం ఈ శివాలయంలో ఆనవాయితీగా వస్తోంది. ఆలయ ధర్మకర్త కుత్తుం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కోటివత్తుల దీపోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఎక్కువ మంది పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు చేశారు.

# నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు కూన రవికుమార్ ఆముదాలవలస నియోజకవర్గంలో గల పోలింగ్ కేంద్రాలు (ఆముదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ) వద్ద కూటమి నాయకులతో కలిసి ఓటింగ్ స్లిప్పులు అందించే కేంద్రాన్ని పరిశీలించి, ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కూటమి పార్టీల శ్రేణులకు సూచించారు. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా శతశాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూన వెంకటసత్యనారాయణ, నాగళ్ల మురళీధర్‌యాదవ్, జీడి ప్రసాద్, పాతిన రమణమూర్తి, కిల్లి సిద్ధార్థ, అన్నెపు రాము పాల్గొన్నారు.

టి20 సిరీస్:



# విజేత జింబాబ్వే

## వర్షంతో ఐర్లాండ్ చివరి మ్యాచ్ రద్దు

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై ఐర్లాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌పే జింబాబ్వే కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన చివరి పోరు వర్షం కారణంగా రద్దు కాగా, జింబాబ్వే 1-0తో సిరీస్ చేజిక్కించుకుంది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది. రెండో టి20లో జింబాబ్వే 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక చివరి టి20లో మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 18 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. కెప్టెన్ సికందర్ రజా (27 బంతుల్లో 34; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), టోనీ (26), తషింగా (26 నాటౌట్) రాణించారు. ఐర్లాండ్ బౌలర్లలో క్రెయిగ్ యంగ్, గారెత్ డెలానీ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఐర్లాండ్ జట్టు లక్ష్యఛేదనకు దిగకముందే భారీ వర్షం కురిసింది. దీంతో మ్యాచ్ సాధ్యపడలేదు. ఫలితంగా జింబాబ్వేకు సిరీస్ దక్కింది. ఈ పర్యటనలో భాగంగా తొలుత జరిగిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ జట్టు విజయం సాధించగా, అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జింబాబ్వే 2-1తో గెలుపొందింది.



# టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీ: క్వార్టర్ ఫైనల్లోకి భారత్ జోడీ

**న్యూఢిల్లీ:** బెంగళూరు ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత్ జోడీ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. వరుస సెట్లలో గెలిచిన భారత జోడీ మైనేని సాకేత్-రామ్‌మార్ రామనాథన్ అనూహ్యంగా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాకేత్-రామ్ ద్వయం 6-3, 7-6 (7/4)తో ఇటలీకి చెందిన జాకోపో బెరెటిని-ఎన్రికో డల్లా వాలె జంటను ఓడించింది. 74 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ జోడీ తొమ్మిది ఏస్లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేసింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో టాప్ సీడ్, భారత్ స్టార్ అనిరుధ్ చంద్రశేఖర్- చైనీస్ తైపీకి చెందిన రేహో 6-4, 6-4తో భారత్ ప్లేయర్ గంటా సాయి కార్తీక్‌రెడ్డి-ఉజ్బెకిస్తాన్‌కు చెందిన సుల్తానోవ్‌లపై, భారత్‌కు చెందిన సిద్ధాంత్-పరీక్షిత్ సోమాని 6-4, 6-3తో భారత్ ప్లేయర్ నికీకలియంద పునాచా-జింబాబ్వేకు చెందిన జాన్ లాక్‌లపై, ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్) 4-6, 6-3, 10-6తో ఎంజో కుకాడో (ఫ్రాన్స్)-మైకేల్ గీర్ట్స్ (బెల్జియం)లపై, ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్) 1-6, 6-2, 10-4తో నితిన్ కుమార్ సిన్హా-మనీశ్ సురేశ్‌మార్ (భారత్)లపై గెలిచి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

# పాక్ చెత్త రికార్డు

## వర్షంతో బంగ్లాతో మ్యాచ్ రద్దు

## ఛాంపియన్స్ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా గెలవని దాయాది

**న్యూఢిల్లీ:** ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ-2025లో ఒక్క మ్యాచ్ అయినా గెలవకుండా చెత్త రికార్డు సాధించింది. కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలవాలన్న పాకిస్తాన్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. రావల్పిండిలో ఎడతెగని చినుకుల కారణంగా టాస్ పడకుండానే పాక్ బంగ్లా మ్యాచ్ ముగిసిపోయింది. దీంతో పాక్ బంగ్లాదేశ్ మధ్య గురువారం జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. ఫలితంగా ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చింది. ఈ క్రమంలో డిఫెండింగ్ చాంపియన్‌గా ఈ వన్డే టోర్నమెంట్ బరిలో దిగిన పాకిస్తాన్



పేరిట ఓ చెత్త రికార్డు నమోదైంది. కాగా 2017 తర్వాత చాంపియన్స్ ట్రోఫీ టోర్నీ జరగటం ఇదే తొలిసారి. నాడు టైటిల్ గెలిచిన పాకిస్తాన్ ఈ సారి ఈ మెగా ఈవెంట్ ఆతిథ్య హక్కులను సంపాదించింది. వన్డే వరల్డ్ కప్-2023లో చెత్త ప్రదర్శన కనబరిచినా, ఆతిథ్య జట్టు హోదాలో ఛాంపియన్స్ ట్రోఫీకి నేరుగా అర్హత సాధించింది. ఇక ఎ గ్రూప్‌లో తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ న్యూజిలాండ్ తలపడ్డాయి. ఇందులో కివీస్ జట్టు గెలిచింది. అనంతరం పాకిస్తాన్ దాయాది టీమిండియాతో పోరులోనూ ఓడిపోయింది. ఈ క్రమంలో సెమీస్ చేరే అవకాశాన్ని పోగొట్టుకున్న రిజ్వాన్ బృందం, కనీసం గురువారం జరిగే ఆఖరి మ్యాచ్‌లో నైనా గెలిచి పరువు నిలుపు కోవాలని భావించింది. లీగ్ దశలో చివరగా బంగ్లాదేశ్తో గురువారం మ్యాచ్ ఆడేందుకు సిద్ధంకాగా వర్షం రూపంలో చేదు అనుభవం ఎదురైంది. ఈ క్రమంలో నిబంధనల ప్రకా ప్రరం ఇరుజట్లకు చెరో పాయింట్ వచ్చింది. దీంతో గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున నాలుగో స్థానంతో టోర్నీని ముగించింది. ఈ నేపథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో గ్రూప్ దశ (2002 నుంచి) ప్రవే ప్రశపెట్టిన తర్వాత ఒక్క విజయం కూడా సాధించకుండా, అదేవిధంగా పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచిన తొలి జట్టుగా పాకిస్తాన్ చెత్త రికార్డు మూటగట్టుకుంది.







# సెమీస్‌కు చేరేదెవరు?

## ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బిలో ఇంకా మిస్టరీ

## మూడు జట్ల మధ్య ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో సెమీ ఫైనల్ సినారియో ఇంట్రెస్టింగ్‌గా మారింది. గ్రూప్‌ఏ నుంచి ఇండియా, న్యూజిలాండ్ జట్లు ఇప్పటికే సెమీస్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఇదే గ్రూప్‌లోని పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఇక గ్రూప్ బీ నుంచి మాత్రం ఇంకా ఒక్క టీమ్ కూడా సెమీ ఫైనల్‌కు చేరలేదు. కానీ, ఆ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ జట్టు ఇప్పటికే ఎలిమినేట్ అయింది. ఇక రెండు సెమీస్ బెర్త్‌ల కోసం ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఈ నెల 26న ఇంగ్లండ్‌ను ఓడించిన ఆఫ్ఘాన్ సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. ఒక వేళ ఆఫ్ఘాన్ సెమీస్ చేరాలంటే ఈ నెల 28న ఆస్ట్రేలియాపై గెలిచి తీరాలి. ఒక వేళ ఓడితే మాత్రం ఆఫ్ఘాన్ ఇంటికి, ఆసీస్ సెమీస్‌కు చేరుతాయి. ఆసీస్‌తో పాటు సౌతాఫ్రికా కూడా సెమీస్‌కు వెళ్తుంది. ఇక ఇప్పటి వరకు ఉన్న పాయింట్ల పట్టికను చూస్తే ఆసీస్, సౌతాఫ్రికా మూడేసి పాయింట్లతో ఒకటి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఆఫ్ఘాన్ రెండు పాయింట్లతో మూడో ప్లేస్‌లో ఉంది. ఈ నేపథ్యంలో సెమీ ఫైనల్‌లో టీమిండియాకు ఎవరు పోటీకి వస్తారనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఆఫ్ఘానిస్థాన్‌పై ఆస్ట్రేలియా గెలిస్తే 5 పాయింట్లతో సెమీస్ చేరుతుంది. ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే ఆ జట్టు కూడా ఐదు పాయింట్ల సెమీస్ చేరుతుంది. అయితే రన్‌రేట్ ఆధారంగా గ్రూప్ బీ టాపర్ ఎవరనేది తెలుతుంది. ఒక వేళ ఆస్ట్రేలియాపై ఆఫ్ఘాన్ గెలిచి, ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే. సౌతాఫ్రికా ఫస్ట్ ప్లేస్‌లో, ఆఫ్ఘాన్ సెకండ్ ప్లేస్‌లో సెమీస్‌కు చేరుతాయి. మరోవైపు గ్రూప్‌ఏలో ఇండియాన్యూజిలాండ్ మధ్య ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్‌ఏ టాపర్‌గా, ఓడిని జట్టు సెకండ్ ప్లేస్‌లో సెమీస్‌కు చేరుతాయి. గ్రూప్‌ఏ టాపర్, గ్రూప్ బీ సెకండ్ ప్లేస్‌లో ఉన్న టీమ్ మధ్య తొలి సెమీస్ ఫైనల్ జరుగుతుంది. అలాగే గ్రూప్ బీ టాపర్, గ్రూప్ ఏ సెకండ్ ప్లేస్‌లో నిలిచిన జట్ల మధ్య రెండో సెమీ ఫైనల్ జరుగుతుంది. సో టీమిండియా మార్చి 2న న్యూజిలాండ్‌పై గెలిస్తే సెమీస్‌లో ఆస్ట్రేలియా లేదా సౌతాఫ్రికాతో తలపడాల్సి ఉంటుంది. ఆఫ్ఘాన్‌తో కూడా తలపడే అవకాశం ఉంది కానీ, దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఆఫ్ఘాన్ చేతిలో ఆస్ట్రేలియా ఓడిపోయి, ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే. గ్రూప్ బీ నుంచి ఫస్ట్ ప్లేస్‌లో సౌతాఫ్రికా, రెండో ప్లేస్‌లో ఆఫ్ఘాన్ సెమీస్‌కు వస్తాయి. అప్పుడు ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్థాన్ మధ్య తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది. అలా కాకుండా న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిపోతే. గ్రూప్ ఏ నుంచి రెండో ప్లేస్‌లో ఇండియా సెమీస్‌కు చేరుతుంది. అప్పుడు కూడా ఆఫ్ఘాన్‌తో సెమీస్ ఆడాలంటే, ఆసీస్‌పై ఆఫ్ఘాన్ గెలవాలి, ఇంగ్లండ్ చేతిలో సౌతాఫ్రికా ఓడిపోవాలి. అప్పుడు ఆఫ్ఘాన్ గ్రూప్ బీ నుంచి ఫస్ట్ ప్లేస్‌లో, ఆసీస్, సౌతాఫ్రికా జట్లు మూడేసి పాయింట్లతో ఉంటాయి కాబట్టి వాటిలో మెరుగైన రన్‌రేట్ ఉన్న టీమ్ రెండో ప్లేస్‌లో సెమీస్ చేరుతుంది. అప్పుడు. గ్రూప్‌బీ టాపర్‌గా ఆఫ్ఘాన్, గ్రూప్‌ఏ సెకండ్ ప్లేస్‌లో ఉన్న టీమిండియా మధ్య రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఇలా అనేక ఈక్వేషన్ల మధ్య టీమిండియాకు సెమీస్‌లో ఆసీస్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ ఇలా ఎవరైనా రావొచ్చు.

# ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో యుపి వారియర్స్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. బెంగళూరులో జరిగిన పోరులో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబైఇండియన్స్ జట్టు 8వికెట్లతో యూపీవారియర్స్‌పై నెగ్గింది. ఈ మ్యాచ్‌లో నాట్ సివర్ బ్రంట్ (75 నాటౌట్; 3 వికెట్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ విజయంలో కీలకపాత్ర పోషించింది. గత మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)పై సూపర్ ఓవర్లో నెగ్గిన యూపీ వారియర్స్, అదే జోరు కొనసాగించలేకపోయింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 142 పరుగులకు పరిమితమైంది. గ్రేస్ హ్యారిస్ (26 బంతుల్లో 45; 6 ఫోర్లు, 2 సిక్సులు), దినేశ్ వృందా (30 బంతుల్లో 33; 5 ఫోర్లు) ధాటిగా ఆడారు. కెప్టెన్ దీప్తి శర్మ (4), కిరణ్ నవగిరె (1), తాలియా మెగ్రాత్ (1), షినెల్ హెన్రీ (7) విఫలమయ్యారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో సివర్ బ్రంట్ 3 వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. సివర్ బ్రంట్ (44 బంతుల్లో 75 నాటౌట్; 13 ఫోర్లు), హేలీ మాథ్యూస్ (50 బంతుల్లో 59; 7 ఫోర్లు, 2 సిక్సులు)



అర్ధ శతకాలతోఅదరగొట్టారు. యూపిబౌలర్లు సైమా, షినెల్ హెన్రీ, సోఫీ ఎకిల్‌స్టోన్ ఓవర్లలో సివర్ మూడు బౌండరీల చొప్పున కొట్టింది. రెండో వికెట్‌కు హేలీ, సీవర్ 133 పరుగులు జోడించి ముంబై జట్టుకు అలవోక విజయాన్ని అందించారు. సివర్ బ్రంట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# గూగుల్‌లోనూ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, ఫిబ్రవరి 27:** కష్టమర్ల అవసరాలు అండ్ కొత్త అవకాశాలను తీర్చడానికి గూగుల్ నిరంతరం మార్పులు చేస్తోందని గూగుల్ ప్రతినిధి బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. మరోవైపు ఈ నెల ప్రారంభంలో గూగుల్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం విశ్లేషకుల అంచనాల కంటే తక్కువగా ఉంది. అదే సమయంలో అయితే తొలగించిన ఉద్యోగులమొత్తం సంఖ్య వెల్లడి కాలేదు. అయితే గూగుల్ ఉద్యోగులను తొలగించడం ఇదేం మొదటి సారి కాదు. గూగుల్ ఇంతకు ముందు చిన్న తరహా తొలగింపులు చేసింది. ఫలితంగా, ఇప్పుడు మరోసారి తొలగింపు జరిగింది. క్లౌడ్ డివిజన్ తొలగింపులకు ముందు గూగుల్ జనవరి 2024లో తన "ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైసెస్" విభాగం నుండి స్వచ్ఛంద తొలగింపుల ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రకటన ప్రధానంగా ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోన్ అండ్ నెస్ట్ వంటి గూగుల్ చెందిన ప్రసిద్ధ

2025లో కంపెనీ ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా పెరిగాయి. ఈ తొలగింపులు కూడా దీని కారణంగానే జరిగి ఉండవచ్చని చెబుతున్నారు. గూగుల్ క్లౌడ్ విభాగం కంపెనీ వృద్ధికి ఎంతో దోహద పడే ముఖ్యమైన విభాగం. అందువల్ల, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక వ్యవస్థను సర్దుబాటు చేయడానికి గూగుల్ కొన్ని మార్పులు చేయాల్సి వచ్చింది. ఫలితంగా, కొంత మంది ఉద్యోగులను ఇప్పుడు తొలగించారు.




ఉత్పత్తులలో పనిచేసే ఉద్యోగుల కోసం చేసింది. ఈ ప్లాన్ కింద ఉద్యోగులు తమంతట తాముగా కంపెనీని విడిచిపెట్టాలనుకుంటే వారికి పరిహార మొత్తాన్ని చెల్లిస్తారు. ఈ స్వచ్ఛంద నిష్క్రమణ కార్యక్రమం ఉద్దేశ్యం కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించే ఉద్దేశ్యంతో తీసుకుంది. గతంలో చూస్తే సెర్చ్ ఇంజన్ దిగ్గజం గూగుల్ 2022లో ఖర్చు తగ్గింపులను ప్రారంభించింది, ఈ తరుణంలోనే సుందర్ పిచాయ్ కంపెనీని 20 శాతం మరింత సమర్థవంతంగా చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఈ పునర్నిర్మాణం భారీ తొలగింపులకు దారితీసింది, దీంతో జనవరి 2023లో 12 వేల మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు.

# 3వ త్రైమాసికంలో భారత్ వృద్ధి 6.2% : డాయిష్ బ్యాంకు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** భారత ఆర్థిక వ్యవస్థకు గడ్డుకాలం ముగిసినట్టేనని జర్మనీకి చెందిన డాయిష్ బ్యాంకు అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో జిడిపి 5.4శాతానికి పడిపోవడం తెలిసిందే. దీంతో దేశ ఆర్థిక వృద్ధిపై ఆందోళనలు నెలకొన్నాయి. ఈ తరుణంలో డిసెంబరు త్రైమాసికంలో జిడిపి 6.2శాతానికి మెరుగు పడుతుందని బ్యాంకు అంచనా వేసింది. అయినప్పటికీ, 2025-26లో జిడిపి వృద్ధి 7శాతం లోపే ఉంటుందని పేర్కొంది. మూడవ త్రైమాసికం జిడిపి గణాంకాలు విడుదల కావడానికి ముందు బ్యాంకు ఈ నివేదిక విడుదల చేయడం విశేషం. కీలక సూచికలు కూడా వృద్ధిరేటు 6.2శాతానికి పెరుగుతుందని సూచిస్తున్నట్లు తెలిపింది. వృద్ధికి మద్దతుగా ఏప్రిల్ మానిటరీ పాలసీ సమీక్షలోనూ ఆర్‌బిఐ మరో 25 బేసిస్ పాయింట్ల మేర రేట్లను తగ్గించొచ్చని అంచనా వేసింది. అనంతరం 0.50 శాతం రేటు బదిలీ దిశగా లిక్విడిటీ




చర్యలపై ఆర్‌బిఐ దృష్టిసారించొచ్చని తెలిపింది. ప్రస్తుతం సైకిల్‌లో మరిన్ని రేట్ల కోతలు ఉండకపోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేసింది. లిక్విడిటీ అవసరాల పట్ల ఆర్‌బిఐ ఇప్పటికే దృష్టిపెట్టిందంటూ, ఇటీవల 10 బిలియన్ డాలర్ల స్వాప్ ప్రకటన ప్రోత్సాహకరంగా ఉన్నట్లు పేర్కొంది. భారత్ 6.5-7 శాతం మేర జిడిపి వృద్ధిని నమోదు చేయాలంటే, పన్నుల పరిధిని 1.2-1.5 శాతం స్థాయిలో కొనసాగించాలని ఈవై సూచించింది. ఆదాయ వసూళ్లను బలోపేతం చేసుకోవాలంటూ, జిడిపిలో పన్నుల నిష్పత్తిని 2025-26లో 12శాతం అంచనా స్థాయి నుంచి 2023-31 నాటికి 14 నాటికి 14 శాతానికి పెంచుకోవాలని పేర్కొంది. ద్రవ్య నిర్వహణ, నిర్మాణాత్మకసంస్కరణలు, పన్ను చెల్లింపుదారుల పరిధిని పెంచుకోవడంపై భారత్ దృష్టి సారించాలని సూచించింది. 2025-26లో భారత జిడిపి 6.3-6.8శాతం మధ్య వృద్ధిని నమోదు చేయవచ్చని అంచనా వేసింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటనలు ఇప్పటికే ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ క్రమంలో మార్కెట్ గమనంపై అనిశ్చితి నెలకొనడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడాయి. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీల్లో మాత్రం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 10.31 పాయింట్లు లాభంతో 74,559.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 2.50 పాయింట్లు నష్టపోయి 22,545.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, జొమాటో, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్‌సిమెంట్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# పెన్నీ స్టాక్స్‌తో ఎల్ఐసికి కనకవర్షం

**ముంబై, ఫిబ్రవరి 27:** ప్రస్తుతం మార్కెట్లో దేశీయ అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసీ పెట్టుబడుల పోర్ట్ ఫోలియోపై ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతోంది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఎల్ఐసీ దాదాపు 330 కంపెనీల్లో ఒక శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో బీమా దిగ్గజం 14.72 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడుల విలువను కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుతం మార్కెట్ల కరెక్షన్ కొనసాగుతున్న వేళ ఫిబ్రవరి 2025లో దీని విలువ రూ.13.87లక్షల కోట్లకు తగ్గింది. ఈ క్రమంలో మల్టీబ్యాగర్ రాబడులను అందించిన మూడు పెన్నీ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతోంది. వాస్తవానికి పెన్నీ స్టాక్స్ అనేవి తక్కువ ధర వద్ద భవిష్యత్తులో మంచి పెరుగుదలకు అవకాశం ఉన్నవిగా చెప్పుకోవచ్చు. కంపెనీలో వ్యాపారం మంచి భవిష్యత్తును కలిగి ఉండి ప్రస్తుతం తక్కువ ధర వద్ద అందుబాటులో మార్కెట్లో చాలా మంది గుర్తించని కంపెనీలను మల్టీబ్యాగర్ స్టాక్స్ అని పిలుస్తారు. తక్కువ కాలంలో ఎక్కువ రాబడిని అందించటం వల్ల ఇవి ఎక్కువగా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. ఎల్ఐసి వంటి ప్రముఖ సంస్థాగత పెట్టుబడి దారులు కూడా తమ పోర్ట్‌ఫోలియోలో కొన్ని పెన్నీ స్టాక్లను హోల్డ్ చేస్తున్నాయి. ఇవి దీర్ఘకాలంలో లక్ష పెట్టుబడిని ఏకంగా రూ.15 లక్షలుగా మార్చేశాయి. ఎల్ఐసీ హోల్డ్ చేస్తూ మంచి రాబడిని అందించిన మల్టీబ్యాగర్ పెన్నీస్టాక్స్ కేటగిరీలో ముందు వరుసలో ఎటివి ప్రాజెక్ట్స్ ఇండియా కంపెనీ షేర్లు నిలిచారు. 5ఏళ్ల కాలంలో ఎల్ఐసీకి 778 శాతం భారీ రాబడిని ఈ స్టాక్ అందించింది. గడచిన ఏడాది కాలంలో స్టాక్ ధర 65 శాతం మేర పెరుగుదలను చూసింది. వాస్తవానికి కంపెనీ చక్కెర పరిశ్రమకు అవసరమైన పరికరాల తయారీలో ఉంది. కంపెనీ ఉత్పత్తులు ప్రధానంగా రసాయనాల తయారీ, పెట్రోకెమికల్స్, ఎరువులు, విద్యుత్ వంటి పరిశ్రమల్లో ఉపయోగిస్తుంటారు. ఇక ఎల్ఐసీకి మంచిరాబడులను తెచ్చిపెట్టిన రెండవ పెన్నీ స్టాక్‌గా ఒరియంట్ గ్రీన్ పవర్ నిలిచింది. రెన్యూ వబుల్ ఎనర్జీ రంగానికి చెందిన కంపెనీ తన పెట్టుబడిదారులకు దీర్ఘ కాలంలో మంచిరాబడులను తెచ్చిపెట్టింది. గడచిన 5 ఏళ్ల కాలంలో 645 శాతం మేర భారీ రాబడిని ఈ స్టాక్ ఎల్ఐసీకి అందించి తన సత్తా చాటుకుంది. గత ఏడాది కాలంలో 45 శాతం మేర పెరుగుదలతో ఉత్తమ పనితీరును కనబరిచింది. కంపెనీ ఇండిపెండెంట్ రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తిదారు.




# ఎఐ స్టార్టప్‌తో పేటిఎం టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 27:** ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటిఎం మాతృసంస్థ 'వన్97 కమ్యూనికేషన్స్' ఎఐ స్టార్టప్ పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తన యాప్ ఎఐ ఆధారిత సెర్చింగ్ సేవల్ని అందించేందుకు స్టార్టప్‌తో జట్టు కట్టినట్లు కంపెనీ గురువారం ప్రకటించింది. ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొంది. ఈ సౌలభ్యంతో యూజర్లు స్థానిక భాషల్లో ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకోవచ్చని పేర్కొంది. పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యంపై పేటిఎం వ్యవస్థాపకుడు, సిఇఒ విజయ్ శేఖర్‌శర్మ మాట్లాడుతూ, త్వరితగతిన సమాచారాన్ని పొందడం, నిర్ణయాలు తీసుకొనే విధానాన్ని కృత్రిమ మేధ సాంకేతికత మారుస్తోంది. పర్‌ప్లెక్సిటీతో మేము లక్షలాది యూజర్లకు ఎఐ శక్తిని అందిస్తున్నాం. దీంతో ఆర్థిక సేవల్ని మరింత సులభంగా యాక్సెస్ చేయొచ్చు అని విజయ్ అన్నారు. పేటిఎం భాగస్వామ్యంపై పర్‌ప్లెక్సిటీ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అరవింద్ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన ఆర్థిక నిర్ణయాలు తీసుకొనేందుకు ఈ ఎఐ సేవలు సాయపడతాయని తెలిపారు.




# వాణిజ్యం

## వైర్ షేర్లకు 'అల్ట్రా' ఝలక్.. 20% మేర పతనం!

**ముంబై, ఫిబ్రవరి 27:** ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్, వైర్లు, కేబుళ్ల విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించడంతో ఆ రంగంలో ఉన్న కంపెనీల షేర్లు గురువారం కుదుపునకు లోనయ్యాయి. మార్కెట్‌లో ఇప్పటికే ప్రధాన ప్లేయర్లుగా ఉన్న పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆర్ఆర్ కేబుల్ లిమిటెడ్, హావెల్స్ ఇండియా లిమిటెడ్ తదితర కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బిర్లా ఓపస్ బ్రాండు ద్వారా గతేడాది డెకరేటివ్ పెయింట్ల విభాగంలోకి ఆదిత్య బిర్లా గ్రూపు అడుగుపెట్టిన విషయం విదితమే. వాణిజ్య, స్థిరాస్తి, మౌలికం, పారిశ్రామిక రంగం సహా వివిధ రంగాల్లో వైర్లు, కేబుళ్లకు పెరుగుతున్న గిరాకీ అవకాశాలను అందిపుచ్చుకునే లక్ష్యంతోనే ఆ విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ తాజాగా ప్రకటించింది. ఇందుకోసం గుజరాత్‌లో ప్లాంటు ఏర్పాటు చేసే నిమిత్తం




రాబోయే రెండేళ్లలో రూ.1800 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఈ నేపథ్యంలో కెఇఐ ఇండస్ట్రీస్ అత్యధికంగా 20శాతానికిపైగా పతనమైంది. ఎన్ఎస్ఇలో రూ.3,010 వద్ద ట్రేడవుతోంది. పాలిక్యాబ్ 13శాతం, హావెల్స్ 9శాతం, ఆర్ఆర్ కేబుల్ 15శాతం చొప్పున నష్టపోయాయి. అల్ట్రాటెక్ ఎంట్రీ వల్ల పోటీ వాతావరణం నెలకొంటుందన్న భయాలు అమ్మకాలకు కారణమయ్యాయని అనలిస్టులు చెబుతున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ షేర్లు కూడా 6శాతం మేర పతనమై రూ.10,330 వద్ద ట్రేడయ్యాయి. అయితే కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతుండడంతో రిస్క్ ఉండొచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్లలో భయాందోళనలకు కారణమయ్యాయి. ప్రస్తుతంసిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న అల్ట్రాటెక్ ప్రధాన వ్యాపారంపై తాజా నిర్ణయం ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.